REGISTERED No. 1118.

విడిపత్రిక అ. రా

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SADASIVA PRASAD

Vol. 26 } మద్రాసు 18-1-40 గురువారము MADRAS, THURSDAY, JANUARY 18, 1940 { No. 253

నూతన సంవత్సర ప్రారంభమున
మ చి లీ ప ట్ట ణ ము

హిందుస్థాన్ మ్యూచుయల్
ఇన్సూరెన్సుకంపెనీ,లిమిటెడ్.

దేశీయులకు నమస్కరించుచు యీ అయిదవ సంవత్సరములోకూడ యథా ప్రకారం తోడ్పడ ప్రార్థించుచున్నారు.

శ్రీ దుర్గా కళామందిరము,
18-1-40 గురువారము
మొదలు

సంసారనౌక
SAMSARA NOWKA
(కన్నడ టాకీ)

21-1-40 తేది శ్రీ శంకరాచార్య
(అరవ టాకీ)

రాబోవు తెలుగు టాకీ :—
కుబేరాపిక్చర్సువారి బ్రహ్మాండమైన ఫిల్ము
మై రా వ ణ
నిడుదలకై ఎదురుచూడుడు.

నో టీ సు

కాకినాడ డి॥ ము॥ కోర్టులో

O. S. 76 of 1939. I. A. 1053 of 1939

వాది:— పలివెల మహాలక్ష్మమ్మ దావా దర్శిలా చనిపోయినందున వార్సు కు॥ భాస్కర రావు సా॥ కాకినాడ.

ప్రతివాదులు:— 1. అచంట సత్యనారాయణ వగైరాలు సా॥ కాకినాడ

ఈ నెంబరు దావాపైనయున్ను వార్సు పిటీషన్‌పైనయున్ను 5వ ప్రతివాది అయిన అమలాపురం డి॥ ము॥ కోర్టు యిలాకా యెంట్రుకోన కాపురస్తుడు తిక్కిరెడ్డి నాగన్న కు॥ సుబ్బారావుకు నోటీసులు నిమిత్తము 25-1-1940 తేదికి వాయిదా అయివున్నది. సదరు తేదీని సదరు ప్రతివాది కోర్టుకు హాజరై తన ఆక్షేపణ చెప్పుకొననియెడల ఎక్‌పార్టీ చేయడమగును.

వేము॥ కొండ రామారావు,
B. A. B. L. వాదిప్లీడరు.

కాకినాడ డి॥ ము॥ కోర్టులో

O. P. 180/39.

Between

పిటిషనరు:—పలివెల భాస్కరరావు సా॥ కాకినాడ.

కవుంటరు పిటీషనరు:—పలివెల వెంకటసుబ్బారావు.

లేటు పలివెల మహాలక్ష్మమ్మగారికి పిటిషనరు ముఖ్యవార్సు అయియున్నందున సక్సెషను సర్టిఫికెట్టు నిమిత్తము దాఖలుచేసి పిటిషను 25-1-1940 తేదికి వాయిదావేయబడినది. అందుకు ఆక్షేపణలున్నవారు సదరు తేది పగలు 11 గంటలకు హాజరై తెలియపర్చుకోవలెను.

కాశీవర్ధుల వెంకటరమణ,
అడ్వకేటు.

లివర్ రిస్టువాచ్ రు 2-8-0



10 సం॥ గ్యారంటీ. గట్టియంత్ర పరికరము. సరియైనగంటలు చూపించునది. గుండ్రని లేక చదరపు ఆకారము రు 2/8, మేలురకం రు 3/-, బొమ్మలో ఉన్నమాదిరి రు 3/4, గోల్డెన్ రు 3/8, రేడియం రు 4/0 రోల్డుగోల్డు రు 5/8, రు 6/8, మేలురకం రు 8/8, రు 10/8. పోస్టేజి ప్యాకింగు 10 అణాలు. 3 గడియారములు ఒకేసారికొనిన ఉచితము.

Imperial Trading Co.,
Post Box No. 6701 Calcutta.

పాలసుగంధి లేహ్యము

రక్తశుద్ధికి శ్రేష్ఠమయినది. సహ మేహము, మేహపొడలు, మచ్చలు, చర్మరోగములు, మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వానిని ఖండించుటలో అమోఘమయినది.
20 తు॥ డబ్బి రు 1-4-0
పోస్టేజి ప్రత్యేకము.

(కె) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం - పెరిదేపి - నెల్లూరుజిల్లా

అమృతాంజనము వారి



తామరతైలము
తామర, తీట, ఏనుగుగజ్జి, శోథ, పొడలు మొదలగు వానిని రెండే పూతలతో నిర్మూలము చేసి చర్మమును శుభ్రపరచును.

పాకెట్ డబ్బి రు 40 సం॥

దంతచూర్ణము
పండ్ల బోటును పోగొట్టి నోటి దుర్గంధమును పారదోలి పండ్లను తళతళలాడుగానుండును.
డబ్బి 1 కు 0-4-0

గొప్ప స్వదేశీవస్తు ప్రదర్శనము

మహాశివరాత్రికి 2 లక్షల జనసమ్మేళన

కోటప్పకొండదద్ద గొప్పతిరుణాల

(5-3-1940 నుండి 7-3-1940 వరకు)

శ్రీ కోటేశ్వరస్వామి సన్నిధికి వేంచేయు జనసమూహమునకు మీ సరకులను ప్రదర్శించు అవకాశమును పోగొట్టుకొనకుడు. ఆంధ్రదేశములోనెల్ల ప్రఖ్యాతిగాంచిన యీ పుణ్యక్షేత్రమును గాంచి ముక్తిబొందుడు.

వస్తుప్రదర్శనశాలలు (12' × 12') అద్దె శాల ఒకటింటికి రు 6/-లు మాత్రమే.

కావలసినవారు:—

నర్సారావుపేట లోకలుషండు అసిస్టెంటు ఇంజనీయరుగారికి—దరఖాస్తులు పంపుకొనవలెను.

గుంటూరుజిల్లాబోర్డు ఆఫీసు
16 వ తేది జనవరి 1940.

కల్లూరి చంద్రమౌళి,
ప్రెసిడెంటు, గుంటూరుజిల్లాబోర్డు.

బోదజ్వర నివారిణి (రిజిష్టర్డు)
(FILARIAL CURE)



(ఈ జ్వరరోగులకు కాళ్లుగాని, చేతులుగాని వాచుట, అండములు వృద్ధియగుట, గజ్జలలో బిళ్లలుకట్టుట మొదలయిన లక్షణములు కలిగియుండును.)

ఈ ఔషధము సేవించినచో సకలవిధములయిన బోదజ్వరములు (Filarial Fevers) అమోఘముగా నివారణమగును. అనేకమంది ఇంగ్లీషు డాక్టర్లచే కుదర్చబడని జ్వరములు మామందు సేవించుటచే పూర్తిగా కుదిరెను. ఎంతకాలమునుంచి వున్న జ్వరమైనను యీ బోదజ్వరనివారిణి (Filarial Cure) వాడినచో తప్పక నివారించి తిరిగి యీ జ్వర మెన్నడు రాదని ఘంటాపదముగ చెప్పుట కెంతయో సంతసించుచున్నాము. ఈ బోదజ్వరములచే అనేకులు పడుబాధ అమితము. దీనినుండి తప్పించుకొని సుఖపడుట కిదియే బ్రహ్మాస్త్రమని చెప్పుటకు సందియములేదు. అనేకులు దీనిని సేవించి సుఖపడిరి.

20 రోజులకు మందు రు 3-0-0
40 రోజులకు మందు రు 5-0-0

ధన్వంతరీ ఔషధాలయం, కాకినాడ.



విశ్వనాథ సత్యనారాయణగారు రచించిన
ఈ ఉత్తమోత్తమ నవలను గ్రంథరూపంగా ప్రకటించినాము. అమ్మకమునకు సిద్ధముగా నున్నది. ఆశాభంగం చెందకుండా ప్రతులకు వెంటనే ఆర్డర్లు ఇచ్చుకోవడం మంచిది. వెల 8 అణాలు మాత్రము—తపాలాఖర్చు వేరు.

ఆంధ్రగ్రంథమాల : : తపాలాపెట్టె 212 : : మద్రాసు.

అందమైన చక్కని
బ్లౌజులు



సరసమగు ధరలకు
సకాలములో తయారుచేయబడును.

వివరములకు :—మేనేజరు, ఆంధ్రపత్రిక, (ప్రాసెస్ డిపార్టుమెంటు.)
పో. బా. 212, మద్రాసు.

"501 స్పెషల్ సబ్బును ఉపయోగించినది మొదలు ఇంటియందు ఉతికిన గుడ్డలు మిక్కిలి శుభ్రముగా నున్నవి"



అని
శ్రీమతి సుసీలా సెత్నా
క్యాంబేనుండి వ్రాయుచున్నారు

"రంగు చీరలు గాని, మర్దులు గాని ఎంతమట్టుకు బాగ [illegible] కష్టము. అయితే తెల్లవస్త్రములనుండి తెలియవచ్చును.

"501 స్పెషల్ సబ్బును మా ఇంట మా భర్తతో ఉపయోగించి చూడుడు. ఈ సబ్బు మిక్కిలి తెల్లగా చేయుటయే కాక డబ్బును కూడ మిగిల్చితిని. ఎట్లన, ఇతర ప్యాకెట్టులందు కన్న 501 స్పెషల్ ప్యాకెట్టులో సబ్బు ఎక్కువగా నుండును. ఇంతకు, ఇది నిజముగా స్వదేశీ సబ్బు."

(గుజరాతి భాషనుండి తర్జుమా చేయబడినది.)

సుసీలా సెత్నా
క్యాంబే.

BATA

ఈ సబ్బును మీ ఇంట మా భర్తతో ఉపయోగించి చూడుడు. ఈ ప్రకటనతో సహ ఒక అణాబిళ్లను పంపిన మాదిరి ప్యాకెట్టు నొకటి ఉచితముగా పంపెదము.

ది బాటా షూ కంపెనీ, లిమిటెడ్.
డిపార్టుమెంటు (AN. 18) పి. ఒ. బాక్స్, 68, బొంబాయి వారికి వ్రాయుడు.

శుద్ధ స్వదేశీ—దీనియందు పశుక్రొవ్వు లేదు.

బాటావారి ఉత్పత్తి.
టాంకోసేల్స్ డిపార్టుమెంటు
19-వీ, వానియర్‌వీధి,
మద్రాసు.

501
"స్పెషల్ సబ్బు"
తెల్లవస్త్రములను తెల్లగానుంచును.

నపుంసక తైలం

బాల్యములో ముష్టి మైథునంచేతను రంకురోగములచేతను కాలపరిమితి లేకుండ భోగించుట చేతను నరములు బలహీనత చెందినవారికి యీ ఔషధము దివ్యామృతము. పృథులకు శైథిల్యము యిచ్చు లిగినప్పుడెల్ల సంభోగశక్తిని గలిగించును. సీసా 1-కి రు. 10. వి. పి. రు. 0-9-0.

డాక్టరు రత్నం అండ్ సన్సు, మెడికల్‌హాల్, 252 బి. మలకపేట, హైద్రాబాదు, డెక్కన్.

శ్రీపండితారాధ్యచరిత్ర
(శైవమత ప్రతిపాదకమగు ద్విపదకావ్యము)
పాల్కురికి సోమనారాధ్యకవి రచితము

ప్రాచీన ముద్రితా ముద్రిత పుస్తకములను సమగ్రముగ పరిశీలించి, లేఖక ప్రమాదాదిదోషరహితముగా సంస్కరించి, చక్కని పాఠములను సమకూర్చి, అనేక పాఠభేదములతో సహా ప్రకటించియున్నాము. డా॥ చిలుకూరి నారాయణరావుగారు అనేకదినములు పాటుపడి దీని నిట్లు సంస్కరించినారు. క్రొనుసైజున పెద్దయక్షరములతో గ్లేజుకాగితములపై ముద్దుగ ముద్రింపబడినది. దీక్షా, పురాతన, వాద, మహిమ, పర్వతములను పంచ ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. శ్రీ నారాయణరావుగారు రచించిన అమూల్యమైన పెద్దపీఠికకూడగలదు. ఇంత నిర్దుష్టముగ నీ గ్రంథము నిదివరకెవ్వరును ప్రకటించలేదు. చక్కనిబైండు. వెల రూ. 5-0-0

వి. పి. ఖర్చులు 1-4-0 రైల్వేస్టేషన్ సమీపములోగలవారికి ఖర్చుతగ్గును.

ఆంధ్ర గ్రంథమాల, తపాలపెట్టె నెం. 212 మదరాసు.

కావలెను.

పట్టుబట్టలు, చీరలు అమ్ముటకు రు 100 లు జీతముమీద ఏజెంట్లు కావలెను. ప్రయాణ ఖర్చులు వేరేయిచ్చుటకును కమీషనుకూడ అడ్వాన్సు కట్టవలసిన అవసరము లేదు. షరతులతో ఉచితముగా వివరములు, కాంపిలన్సు పంపబడును.

Alfred Palace, Ludhiana.

పెండరులు.

1-1-40 మొదలు 31-12-40 వరకు 12 నెలలు ఇంజను బూడిద, బొగ్గు కొనుటకు.

1-1-1940 నుండి 31-12-1940 తేది వరకు 12 నెలలు సౌత్ ఇండియన్ రైల్వే మీటరు & బ్రాడుగేజ సెక్షనులలోని ఇంజను బూడిద, బొగ్గు కొనుటకుగాను సీల్డు టెండర్లు తిరుచునాపల్లి సౌత్ ఇండియన్ రైల్వే ఏజంటు & జనరలు మేనేజరుచే 8-2-1940 తేది గురువారము మధ్యాహ్నం 12 గంటలకులోపుగా స్వీకరింపబడును.

పూర్తి వివరముల టెండరుఫారీలను ఫారములను తిరుచునాపల్లి జంక్షన్ సౌత్ ఇండియన్ రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీరు (పవర్ బ్రాంచి)కి దరఖాస్తుపంపి పొందవచ్చును.

(SOUTH INDIAN RAILWAY)

ఫాన్సీ లివర్ రిస్టువాచ్ రు. 2-6-0



చిన్నసైజు. యంత్రములు బలిష్టమైనవి. సరియైన గంటలను చూపించును. 10 సం॥లు గ్యారంటీ. గుండ్రని రకము, చదరము లేక రెక్టాంగులర్ ఖరీదు రు 2/10. మేలురకము రు 3/2. శ్రేష్ఠమైనది రు 3/8. బంగారు వర్ణముగలది రు 4/. శ్రేష్ఠమైనది రు 4/4. బొమ్మల్లోవున్నమాదిరి లేడీవాచ్ రు 5/. రాళ్లతోకూడ రోల్డ్‌గోల్డ్‌వాచ్ రు 7/4 శ్రేష్ఠమైనది 10సం॥ గ్యారంటీ రు 12/-తపాలాఖర్చు ప్రత్యేకము. జాబులు యింగ్లీషులో వ్రాయుడు. EASTERN TRADING COY.
P. B. No. 12204, Calcutta (Sec. 5A)

యోగేంద్ర (కవచము)
బహుమతి రు. 150/-

మిక్కిలి శక్తికలిగినది. "యోగేంద్ర కవచము"ను దగ్గర ఉంచుకొనినయెడల యెట్టి కష్టమయిన కార్యములను సుసాధ్యమగును. సత్ఫలితములను బడయుటకు ఎట్టి శ్రమలేకనే నిశ్చయముగా ఫలితములను బడయవచ్చును. కష్టములను పారద్రోలి, విరోధులను అడచి, పరీక్ష, వ్యాపారము, కోర్టువ్యవహారములు, లాటరీ, సఖ్యపుపందెములు, ఉద్యోగము, వ్యాధి వీనిలో జయమును గలిగించును. మిమ్ములను అదృష్టవంతులుగ జేయును. దీనిని అబద్ధమని బుజువుచేయువారికి రు 150/- బహుమాన మీయబడును. రాగిరేకు రు 2-0-0. వెండిది రు 2-8-0. బంగారము 7-8-0.

SREE MAHASAKTI ASHRAM,
P. O. Katrisarai (Gaya)

భగవద్గీత
(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితము)
ద్వితీయముద్రణము
శ్రీ కా. నాగేశ్వరరావుగారు
చిరకాలముశ్రమించి, టీకా, తాత్పర్య విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు. అందమైన గ్లేజు కాగితములమీద ముచ్చటగా ముద్రింపబడియున్నది. సరళపుటల గ్రంథము. ఖద్దరుగుడ్డబైండు గీతాధ్యయనము చేయు వారికి మహోపకరమైన పుస్తకము.
వెల ఒకరూపాయ మాత్రమే.
కాపీలు మా ఏజెంట్లవద్ద దొరకును.
వలయువారు— మేనేజరు,
ఆంధ్ర గ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు

మహాసూర్యావర్తి
పెద్దపేగులకుమంచిది
ఆర్థరసాయనశాలముత్తాలు

ఆంధ్రదేశవార్తలు

కుప్పం

గ్రామ పునరుద్ధరణ

చెట్టిపల్లి; 15-1-40 తేది సాయంకాలము 5 గంటలకు చెట్టిపల్లిగ్రామములో గ్రామ పునరుద్ధరణనను గురించి శ్రీ సి. ఆర్. పార్థసారథి అయ్యంగారు వారి అధ్యక్షతను గొప్పబహిరంగసభ సమావేశమాయెను. సదకు చిత్తూరు డిస్ట్రికలెక్టరు అహమ్మద్ హుసేన్ సాహెబుగారును, డిప్టి తహసీల్దారు, సబ్‌యిన్‌స్పెక్టరు, హెల్తు యిన్‌స్పెక్టరు తదితర వుద్యోగులును శ్రీనివాసులు పెట్టిగారు యల్. సుందరరాజయ్యంగారు శ్రీ డి. శ్రీనివాసఅయ్యంగారు మొదలగు కాంగ్రెసువాదులును గ్రామోద్ధరణ కార్యదీక్షాపరుడు డి. సీతారామయ్యగార్లు వచ్చియుండిరి.

గ్రామ సౌభాగ్యమును గురించిన్ని గ్రామ జీవితములు చేతిపరిశ్రమలను గురించిన్ని డిస్ట్రికలెక్టరువార్లును శ్రీ సి. ఆర్. పార్థసారథిఅయ్యంగార్లువార్లును శ్రీ డి. సీతారామయ్యగార్లును వుపన్యసించిరి. తిరుపతి శ్రీ యస్. సైయ్యద్ ఖరీదుసాహెబుగారు వందనములర్పించిరి. తిరుపతి నాయకులనున్ను వుద్యోగులనున్ను పురవాసులు అల్పాహారవిందు యేర్పాటుచేసియుండిరి.

మద్యనిషేధం

ఈగ్రామంలో శ్రీ అబ్బాలెగాడు అనువారి గృహమును స్థానిక పోలీసువారు సోదాచేసి అచ్చట అప్పుడే కాచి తీసుకువచ్చియుండ వేడి సారాను స్వాధీనపరచుకొని వానిని అరెస్టుచేసిరి. కేసు విచారణకు డిస్టి తహసీల్దారు వారి యెదుట హాజరుపరచి యున్నారు. (స్వ. వి)

పుత్తూరు

హరిజన సేవాసంఘసభ

(స్వకీయవిలేఖరి)

పుత్తూరు, జనవరి 15:—

మ రా. శ్రీ జనాబ్ యస్. మహమ్మదు యీసబ్‌సాహెబు యీజహన్నాథమున యీ దినము యిచ్చట వుదయము 9 గంటలకు సభ జరిగినది. శ్రీయుత పి. వి రంగంశ్రేష్ఠిగారు యిది వరకు యీ తాలూకాలో మరుదు పాఠశాలలో చదువు హరిజన విద్యార్థులకు వారు వుచితముగా పలకలు, పుస్తకములు యిచ్చుటయే గాక గడచిన నెలలో వారు నారాయణవరములో చదువు విద్యార్థులకు వుచితభోజనము ఏర్పాటు ప్రకారము యిచ్చిన పుత్తూరు హైయర్ యెలిమెంటరీ పాఠశాలలో వున్నత తరగతులలో చదువు విద్యార్థులకు వుచిత భోజనము ఏర్పాటు చేసిన విషయమును యింకా వున్నత తరగతులలో మొదటి సంవత్సరములో ప్యాసుకాగల విద్యార్థుల కొక్కరికి రూ 5 కిమ్మనుగల కద్దరు వస్త్రము లు వుచితముగా యిచ్చే ఏర్పాటును తెలియపరచిరి. పుత్తూరు డిస్టి యిన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్సు, శ్రీ రంగయ్యనాయుడుగారు హరిజనోద్ధరణ విషయము విపులముగా వుపన్యసించిరి. తదుపరి, స్కూలు వుపాధ్యాయుడు శ్రీ పి. కృష్ణస్వామిరాజుగారు హరిజనులు మాలలు అనే విషయమును గురించి పురాణము లుదహరించి అనేకవిషయముల విశదపరచిరి. జాతీయ గీతముతో సభ ముగింపబడినది.

ఆదవాని

ఆంధ్రరాష్ట్ర చేనేతపారిశ్రామికసంఘం కార్యవర్గ ఎన్నిక

ఆదవాని, జనవరి 15:—

ఆంధ్రరాష్ట్ర చేనేతపారిశ్రామికసంఘ కార్యవర్గమున గల ఖాళీస్థానములకు శ్రీయుత పెందేం కౌమేశ్వరమ్మగారిని యెన్నుకొనిరి. శ్రీమతి కౌమేశ్వరమ్మగారు ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామిక ప్రధానకార్యదర్శిగా యియిన పెందేం వెంకటరాములుగారి యర్ధాంగి అని అధ్యక్షులగు శ్రీ మాచాని సోమప్పగారు తెలుపుచున్నారు.

కన్నడ గౌరవరగూపు

అను పేర నొక చిన్న "కర్నాటక మిత్రమండలి"ని కొందరు యువకులు గలిసి మనమున స్థాపించిరి. కర్నాటకప్రచారమునకై ఈసంఘమును స్థాపించినారు. ఆదవాని పురపాలకోన్నత పాఠశాలలోనుండు కన్నడ ముఖ్యోపాధ్యాయుడు తమ తమ సంఘము తరపున నొక విజ్ఞాన పత్రిక ను నిచ్చుటకు నిశ్చయించిరి.

మోటారుప్రమాదము

నంద్యాల - కర్నూలు రోడ్డుపై పాణ్యం గ్రామము సమీపమున బాదాపు 15 సంవత్సరములప్రాయపు హరిజన బాలకుడు ప్రమాదం లాత్రి వెడుచుండగా ఒక మోటారు వారిని ప్రమాదమునకు గురిచేయవలసియు, అతడు వెంటనే మరణించెనని యు, దెబ్బతగులుచున్నది. ఆ హరిజనుడు పాణ్యంగ్రామవాస్తవ్యుడు దేనియు, దరిలిచిన మోటారుబాడె యింటివరకును వలిమనగుట లేదనియు దెబ్బతగులుచున్నది. పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు.

బరంపురం

రాష్ట్రభాషా ప్రచారసభ

బరంపురం, జనవరి 15:—

పై సభయొక్క యాజమాన్యమున గత దినము సాయంత్రము 5 గంటలకు ఆంధ్రభాషాభివర్ధనీ సమాజములో మిష్టరు ఎమ్.ఎ. అహమ్ (స్పెషల్ ఆఫీసరు గంజాంజిల్లాబోర్డు) వారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీమతి సాంత్రా (హెడ్ మిస్ట్రెస్ గవర్నమెంటు గరల్స్ స్కూలు) గారూ హిందీపరీక్షలం దుత్తీర్ణులైనవారికి బహుమానములు గ్రంథరూపముగా యొసంగిరి.

రాష్ట్రభాషా ప్రచారసభ కార్యక్షులు సశ్రీయుత ఎ. ఎల్. జగన్నాథరావు (వకీలు) గారు అస్వస్థతగా నుండుటను వారి రిపోర్టు శ్రీయుతి ఇమ్మడిశెట్టి రామమూర్తిగారూ చదివిరి. అనంతరం హిందీ ఆవశ్యకతనుగూర్చి తెలుగులో ఉపన్యసించిరి. వీరి భిమ్మట శ్రీ ఎల్లాయి పన్నయ్యగారు కూడా తెలుగులోనే హిందీ రాష్ట్రభాషగా ఉండాలని కామన్ భాషగా ఉంటే యిచ్చట ముఖ్యంగా ఆంధ్ర ఉత్కళ భాషాద్వేషం అంతరించిపోతుందని, హిందీ రాష్ట్రభాషగా ఉండుటే కాంగ్రెసువారి ఆశయమని నీన్ను, అధికసంఖ్యాకులు మాట్లాడుచున్నది హిందీయే గనుక అట్టి భాష దేశభాషగా ఉండుట సర్వోత్తమ మనియు, దేశాన్ని బలపరచాలంటే మొట్టమొదట హిందీ, తర్వాత ఇంగ్లీషు, ఆ తర్వాత మాతృభాష యీ ప్రకారము నేర్పవలెనని ఉపన్యసించిరి.

బహుమతులు పూర్తియయినపిమ్మట అధ్యక్షులు చాలాసేపు ఉరుదు-హిందీ జోడించి మంచి హాస్యరసంగా హిందీ అందరూ తప్పక నేర్పవలెనని, హిందీవస్తే ఏజిల్లావెళ్లినా నిర్వహించుకొని రావచ్చునని, కాంగ్రెసుకు నెల్లిసప్పుడు హిందీ రాకపోతే ఆ ఉపన్యాసములు ఏమీ తెలియవనియు, కాంగ్రెసు అభిమానులు, తగిలరులు అందరూకూడా హిందీ నేర్పవలెనని యు ఉద్బోధించిరి. ఉపన్యాసానంతరము ఫలహారములుకూడా సంపబడెను. (స్వ. వి.)

నంద్యాల

పురపాలక సంఘసమావేశము

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, జనవరి 16:—

నంద్యాల పురపాలక సంఘ ప్రత్యేక సమావేశము, చేర్మెన్‌గారగు శ్రీయుత దేశాయి కుప్పారావుగారి అధ్యక్షతను నిన్నటి వుదయము జరుపబడి, స్థానిక స్వపరిపాలనామాత్యులుగా నుండిన శ్రీయుత జెజవాడి గోపాలరెడ్డిగారి పురమున కరుదెంచినపుడు పురపాలక సంఘము తరపున వారికి స్వాగతపత్రము సమర్పింప దీర్మానించిరి.

తుర్కపల్లి భూకంపబాధితుల సహాయనిధికి రు 10/- లను ప్రభుత్వానుమతికి లోబడి, యివ్వ మంజూరుచేసిరి.

తమ పురపాలకసంఘసభ్యుడుగా నుండి గురువారం రోజున మరణించిన శ్రీ డి. ఎం. సామ్యుయెల్‌గారి మరణమునకు విచారమును వెల్లడించుచు, వారి కుటుంబమునకు తమ సానుభూతిని కొన్నిలువారు తెల్పుచూ తీర్మానించిరి.

శ్రీ గోపాలరెడ్డిగారి కార్యక్రమము

మధ్యాహ్నం స్థానిక స్వపరిపాలనామాత్యులుగా నుండిన శ్రీ జెజవాడ గోపాలరెడ్డిగారు సుక్రవారం రోజున యీ పురమున కరుదెంచువారనియు, శుక్రవారరోజున శ్రీ మహానందిక్షేత్రమును దర్శించి, ఆళ్లగడ్డమీదుగా కోయిలకుంట్లకు వెడలుదురనియు, ఆదివారంరోజున పాణ్యం మీదుగా కర్నూలునకు వెడలుదురనియు, సోమవారం వుదయమున నంద్యాలకు తూర్పు వెడలి, నాడి సాయంత్రమునకు అనంతపురం చేరుదున్నారనియు ప్రకటింప బడుచున్నది.

రాంఘర్ కాంగ్రెసు ఎన్నికలు

శ్రీయుత బి. కే. శ్రీగిరిరావుగారు తమ అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొని యుండుటచే డాక్టరు కైప సుబ్రహ్మణ్య శర్మగారు పత్తికొండతాలూకా నియోజక వర్గమునకు పోటి లేకుండా ఎన్నుకొన బడినట్లును, డోనుతాలూకా నియోజక వర్గమునకు శ్రీయుత ఏ. సుబ్బారెడ్డిగారు రుపసంహరించుకొని యుండుటచే శ్రీయుత దుబ్బా కేశిరెడ్డిగారు ఎన్నుకొనబడినట్లును, మార్కాపురం తాలూకా నియోజక వర్గస్థానములకు, శ్రీయుత కందుల ఓబులరెడ్డిగారు రుపసంహరించుకొని యుండుటచే శ్రీయుతులు ఎన్కపల్లి రామయ్య, సూరా రామిరెడ్డిగార్లు పోటిలేకుండా రాంఘర్ కాంగ్రెసుకు ప్రతినిధులుగా ఎన్నుకొనబడినట్లును ప్రకటింపబడుచున్నది.

ఆర్యవైశ్య యువజనసంఘము

స్థానిక ఆర్యవైశ్య యువజనసంఘము వారు శ్రీయుత రాజా పెద్దసుబ్బరాయుడు శ్రేష్ఠిగారి అధ్యక్షతను మొన్న శనివారం సాయంత్రము సమావేశమై శ్రీ బి. గోపాలరెడ్డిగారి పురమున కరుదెంచు తుతి తమ సంఘము తరపున నొక విజ్ఞాన పత్రిక ను నిచ్చుటకు నిశ్చయించిరి.

మోటారుప్రమాదము

నంద్యాల - కర్నూలు రోడ్డుపై పాణ్యం గ్రామము సమీపమున బాదాపు 15 సంవత్సరముల ప్రాయపు హరిజన బాలకుడు ప్రమాదం లాత్రి వెడుచుండగా ఒక మోటారు వారిని ప్రమాదమునకు గురిచేయవలెనియు, అతడు వెంటనే మరణించెనియు, దెబ్బతగులుచున్నది. ఆ హరిజనుడు పాణ్యంగ్రామవాస్తవ్యుడు దేనియు, దరిలిచిన మోటారుబాడె యింటివరకును వలిమనగుట లేదనియు దెబ్బతగులుచున్నది. పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు.

రాజమహేంద్రవరము

డెలెన్‌పన్‌డే

జనవరి 16:—

స్థానిక విద్యార్థిసంఘ పక్షమున 14 వ తేదీ డెలెన్‌పన్‌డే రాజమహేంద్రవరములో జరుపబడెను. సాయంకాలము మూడు గంటలకు కాంగ్రెసు మందిరమునుండి ఉత్సవము బయలుదేరి, బజారువీధులగా బోయి, శ్రద్ధానందఘట్టమువద్ద ఆగిపోయెను. అచ్చట కాకినాడ పి. ఆర్. కాలేజి విద్యార్థియగు శ్రీ అనల్లూరి సాహేబుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. శ్రీయుతులగు కె. సత్యనారాయణశాస్త్రి, యం వెంకటశాస్త్రి, వై. రామచంద్రరావు, వి పేరాజు, పి. వి. రమణారావు, బి. గోవిందరావు, మద్దూరి అన్నపూర్ణయ్యగార్లు సభలో నుపన్యసించిరి.

జూనియరు క్లాసులలోను, కెలక్షను పరీక్షల ఫలితములగను విద్యార్థులను యుంచివేయరాదనియు జనవరి 26 వ తేదీని స్వాతంత్ర్యదినోత్సవములను జయప్రదముగా జరుపవలెననియు సభవారు తీర్మానించిరి. (స్వ. వి)

శ్రీకాళహస్తి

కాంగ్రెస్ ప్రాథమికసభ్యుల సభ

(స్వకీయవిలేఖరి)

జనవరి 15:—

నిన్నటిదినం సాయంత్రం 5 గంటలకు యీ పురి పెండ్లిమండపమువద్ద శ్రీ యం. శ్రీహరి నాయుడుగారి అధిపత్యమున, కాంగ్రెసు ప్రాథమికసభ్యులసభ జరుపబడెను. సభకు సుమారు 200 మందికి పైగా సభ్యులు హాజరయిరి.

పట్టణ కాంగ్రెసు సంఘమున యిదివరలో 115 మంది ప్రాథమికసభ్యులకు బి. ఫారములు రానందున తగు విచారణ జరుపనందుకున్ను ఈసంవత్సరం 150 సభ్యులు చేర్పబడియుండియు యింతవరకు బి. ఫారములు పంపించకయున్ను ఎన్నికలందు మా కధికారము లేకుండచేసినందునకున్ను యీసభవారు చింతించుచూ జిల్లాకాంగ్రెసుసంఘమువారియందు గల స్వార్థత్వము నకు చింతిల్లుచూ అవిశ్వాసమును వెలిబుచ్చవలసివచ్చినందునకు విత్రిక్రించుచూ తీర్మానించిరి.

టవున్‌కాంగ్రెసువారు తగు చర్య పుచ్చుకొనకుండినందులకై దురుపిల్లిరి. కాంగ్రెసువంగు నిరుత్సాహులై, తీర్మానములనుచేసి సభనుచాలించిరిగాని, మహాత్మునియందు విశ్వాసమును గనబరచుచూ ముచ్చటించి జై జై శబ్దములు జేసిరి.

బందరు

విద్యార్థిసాహితీ సమితి వార్షికోత్సవము

(స్వకీయవిలేఖరి)

బందరు, జనవరి 16:—

బందరులోని భాస్కరముయొక్క విద్యార్థి సాహితీసమితివారి ప్రథమ వార్షికోత్సవము నెన్నటిదినము శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి యం. ఏగారి అధ్యక్షతను జరిగెను. సెక్రటరీ శ్రీ. ఓగిరాల రాధాకృష్ణమూర్తిగారు గతసంవత్సరపు రిపోర్టు చదివిన తరువాత శ్రీయుతులు మునిమాణిక్యం నరసింహారావుగారు "సంయుక్త వాస్క"మీదను ఉన్నవ గోపాలకృష్ణగోఖలే యం ఏ.యల్.యల్.బి.గారు "నాటకరంగము దీవికి"మీద ఉపన్యసించిరి. తెలుగు, ఆంగ్లప్రహసనములు జరిగెను.

అధ్యక్షులు సమితివారు గతసంవత్సరముచేసిన కృషికి అభినందించిరి. ది 10-1-40 తేదీన సైక్రాయిగారు బొంబయిలోచేసిన డిక్లరేషను గురించి మాట్లాడుచూ, ప్రభుత్వము వారు, కాంగ్రెసువారు కోరినటుల యిండియాపట్ల బ్రిటిషువారి ప్రస్తుత యుద్ధాశయములను తెలియజేయుచూ, యుద్ధానంతరము కనీసము 5 సంవత్సరములలో పూర్తిడొమినియన్ స్టేటస్సు మనదేశమున కవ్వబడునని తెలియజేయుట మంచిదనిరి. ఈ యయిదు సంవత్సరముల గడువులోను హిందూదేశముయొక్క డిఫెన్సు, విదేశములతో సంబంధములను సరిదిద్దుకొనవచ్చు. అప్పుడు ప్రభుత్వమువారు, బ్రిటిషురాష్ట్రములలోని లెజిస్లేటివుసభలచే ఎన్నుకొనబడుసభ్యులు, స్వదేశంస్థానములచే ఎన్నుకొనబడు సభ్యులుగల నేషనల్ కన్‌వెన్షనును ఏర్పాటుచేసి, కమ్యూనల్ ప్రాబ్లమునుతీర్చుటలేకుండ పరిష్కరించుటకు జాయింటు ఎలక్షనులు జరుపుచూ, జనాభా ననుసరించి స్థానముల నిర్ణయించ వలెననియు, కాంగ్రెసుకు ప్రభుత్వమువారు నెడల ఎట్టి అనుమానము లేకుండచేయుటకు సైక్రాయిగారి కొన్నిలోపాలు ఎట్టి స్థానములను కాంగ్రెసుకు నివ్వవలెననియు చెప్పిరి.

ఆంధ్రరాష్ట్రము

రాంఘర్ కాంగ్రెసు అధ్యక్షత

శ్రీ శాస్త్రిగారు అనారోగ్యకారణములలోనే సీడెడు డిస్ట్రిక్టులతోకూడి మద్రాసు నగరము ముస్తాబట్టణముగాగల ఆంధ్రరాష్ట్రము ఏర్పడునని చెప్పుచు ఆంధ్ర తమిళ జిల్లాలకు ఈసంవత్సరమే చేర్చేరు బడ్జెటులను తయారు చేయుచుటకు వలెనని కోరుచూ, ఆమోఘమయిన సత్సేవ చేసినట్టిదీయే, కాంగ్రెస్ వర్కింగుకమిటీ సభ్యులగానున్న ఆంధ్రుడు శ్రీ సట్టంపల్లి సీతారామయ్య పంతులుగారిని రానున్న రాంఘర్ కాంగ్రెసు మహాసభకు అధ్యక్షులుగా యన్నుకొనవలసిని కోరుచూ తీర్మానించిరి.

ఈ సూత్రము తెలుగు కొన్ని హరిజనులకు నివేదనము, వేణుగోపాలమునుండి కొన్ని నీటులను ప్రదర్శించిరి. కార్యదర్శి కృష్ణజెట్టి వందనములతో సభముగిసెను.

మద్దికెర

హరిజన సేవాసంఘము

(స్వకీయవిలేఖరి)

మడికాం మద్దికెర, జనవరి 15:—

పై హరిజన సేవాసంఘమును స్థాపించి మూడు వారములైనది. ప్రతివారము హరిజనవాడలో బహిరంగసభలుజరిపి వారి జనులకు హితవు లానర్చుచూ 1. మద్యపాననిషేధమునుగూర్చియు 2. ఖద్దరుప్రాశస్త్యమునుగూర్చియు, 3. అహింసా నిత్యమునుగూర్చియు 4. అస్పృశ్యతానివారణ గూర్చియు హరిజన సేవాసంఘాధ్యక్షులగు శ్రీయుత టి సుదర్శనరావుగారు, ఉపన్యాసములు చెప్పించుచున్నారు. సభలకు రమారమి 5 వందమంది హరిజనులు హాజరుఅగుచున్నారు. నిన్న నొక బహిరంగసభ గావింపబడెను.

బహిరంగసభ

14-1-40 వ తేది, సాయంకాలం హరిజనవాడలో బహిరంగసభ యేర్పాటు గావింపబడెను. ఆసభకు ఆదవాని పట్టణకాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శి గారగు శ్రీయుత తొగర్చేటి సోమసుందరశాస్త్రిగారు అగ్రాసనాధిపత్యమువహించియుండిరి. శ్రీయుత పి. సుదర్శనరావుగారు సభికులగు హరిజనులకు అధ్యక్షులవారిని వుపన్యాసకులను యెఱుకపరచిరి. తర్వాత శ్రీయుత చీరాల పెందేం వెంకట్రాములుగారు ఆంధ్రరాష్ట్ర చేనేతపారిశ్రామిక ప్రధానకార్యదర్శి) మద్యపాననిషేధమునుగూర్చియు, 2. అస్పృశ్యతా నివారణ గూర్చియు, 3. ఖద్దరుప్రాశస్త్యమును గూర్చియు 4. ఇంతివరకు మంత్రికర్గమువారొనర్చిన కార్యక్రమాన్నిగూర్చియు రెండుగంటలసేపు గంభీరముగ వుపన్యసించిరి.

తర్వాత కట్టెప్పయను హరిజనసోదరుడు ఈ క్రిందివిధముగ ఉపన్యసించెను. సంకట్రాములుగారు ఉపన్యసించినదంతయు సరే. మేము హీనస్థితిలో నుండుటకు కారణ మేమనగా మమ్ములను యెడిస్ట్రిక్టు బోర్డు మెంబరుగాని ప్రెసిడెంటుగాని కడకు కాంగ్రెసువారలుగాని ఇక్కడికివచ్చి మనకష్టసుఖములు విచారించుకొనువారేలేరు. సమయము వచ్చినప్పుడు (ఓట్లకు) రూపాయలిచ్చి కళ్లుపోయించి మమ్ములనంతవలలో పేసుకొని వారిపని అయిపోయింతర్వాత గాలికివదలుతారు. ఇప్పుడు మనవాడలో ఒక దీపంలేదు. బావి సరిగాలేదు. గత మూడుమాసములు త్రితము విషజ్వరములతో అనేక కుటుంబములు పాడయినవి. అసందర్భములో మమ్ములను విచారించిన నాథుడే లేడు. కనక మనం ఇప్పుడు మేల్కొని తగిన కట్టుదిట్టం యేర్పాటు జేసికొనవలెనని చెప్పెను.

ఇక అగ్రాసనాధిపతిగారు తమ అంత్యోపన్యాసమున హరిజనుల దుస్థితిని తొలగించుటకై నొక చిన్న సంఘము సమకూర్చుకొనుమనియు సంఘముద్వారా జిల్లా. కాం. అధ్యక్షులకు కష్టసుఖములు తెల్పుకొనిన, వారు తొడ్పడుదురనియు, అవిద్యానిర్మూలమును గూర్చియు ఉపన్యసించిరి. సభానంతరము హరిజనులలో ఒక అధ్యక్షుని, కార్యదర్శిని 5 గురి సభ్యులను కాస్త్రిగారు యేర్పాటుజేసిరి. సంఘమునకు హరిజనసేవాసంఘమని పేరుపెట్టిరి. పై సంఘమునకు టి. సుదర్శనరావు అధ్యక్షులు అని తెల్పిరి.

తదనంతరము సుదర్శనరావుగారి వందన సమర్పణములతో సభ రాత్రి 9 గంటలకు ముగిసెను. సభానంతరం వందేమాతరం, గాంధీకు జై అను ధ్వానములు మిన్నుముట్టెను.

పెనుకొండ

కొట్లాట కేసు

(స్వకీయవిలేఖరి)

పెనుకొండ, జనవరి 15:—

కదిరితాలూకా కొమ్మలగ్రామములో 1938వ సంవత్సరమునుండి, ఆగ్రామపురెడ్డి వెంకటరెడ్డి యొక్క పార్టికిని, ఆదేగ్రామం కాపురస్థుడైన పాయదుర్తి వెంకటరెడ్డియొక్క పార్టీకిని అప్పుడప్పుడు కొట్లాటలు జరుగుచుండెను. కదిరి సర్కిల్ యిన్సుపెక్టరు ఆయాభయపార్టీలపై 107 సెక్షన్క్రింద జామీనుకేసు పెట్టెను. పై కేసు యీదినం సబ్‌కలెక్టరుగారి కోర్టులో విచారణ జరుగవలసియుండెను. సదరు పాయదుర్తి వెంకటరెడ్డి తాను యికమీదట కొమ్మలలో కాపురం వుండుటలేదని సబ్ కలెక్టరుగారికి వ్రాసికొన్నందువల్ల సబ్‌కలెక్టరు జె.సి.గ్రిఫిత్స్ ఐ. సి. యస్. గారు, యికమీదట ఆ గ్రామములో రైటింగులు జరుగుటకు కారణముండదని భావించి జామీనుకేసు కొట్టివేసిరి.

గజదొంగ

పావగడ కాపురస్థుడైన అరేటి సుబ్బయ్య అను వర్తకుడు హిందూపురమునకు 16-10-39 తేదీ శుక్రవారమునాడు సంతకు వచ్చియుండగా హిందూపురం వాస్తవ్యుడును, దొంగతనముల యందు ఆరితేరిన శిక్షలు అనుభవించినవాడును అగు కమాల్‌సాహెబు అనువాడు సదరుసుబ్బయ్య జేబులోనుండిన 161-10 9 మొత్తమును దొంగిలించినందున యీదినం సబ్‌కలెక్టరుగారు విచారణపట్టి ముద్దాయికి 1 సంవత్సరము కఠిన శిక్ష విధించిరి.

ఆధ్యాత్మిక యువన్యాసము

బ్రహ్మర్షి పరిపూర్ణానందస్వాములవారు పెనుగొండలో ఈ నెల 11-1-40 తేదీనుండి పదిదినములు ధర్మశాస్త్రిక విషయమును గురించి యువన్యాసము లొసంగిరి

గ్రేగ్ మెమోరియల్ స్పోర్ట్స

ఈయూరి హైస్కూలు క్రికెట్టుజట్టు మండలములోని యితర క్రికెట్టుటీములను ఓడించినందున క్రికెటుపందెమునకు ఏర్పాటుపబడిన రజత పాత్రి మరల యీయవలసి పాఠశాలకే వచ్చినందున పేరుగాంచిన పాఠశాలకు సెలవొసంగబడినది

సబ్‌కలెక్టరుగారి మార్పు

ఈ డివిజన్ సబ్‌కలెక్టరు శ్రీ జె. సి. గ్రిఫిత్స్ ఐ. సి. యస్. గారిని కే జిల్లా హోమ్‌సెక్రటరీగా మార్చినారు

దేశోద్ధారక మెమోరియల్ టౌనుహాలు

బెజవాడలో నిర్మాణ సంకల్పము

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, జనవరి 16:—

నిన్న సాయంత్రం 7 గంటలకు ఆంధ్ర జింఖానాక్లబ్బువందు శ్రీ మద్దాలి వెంకట శివశర్మ బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షతను దేశోద్ధారక నాగేశ్వరరావు మెమోరియల్ టౌనుహాలు కమిటి నిర్మాణమును గురించి సభ జరిగి ఈ క్రింతీర్మానములు చేయబడెను. ఈ కమిటీవారు బెజవాడ గవర్నమెంటుపేటలోని బందరు కాల్వ లాకువద్ద గవర్నమెంటువారి నుండి యకరంన్నరస్థలమును పొందియుండిరి అందు భవనము కట్టుటకు నిర్ణయించబడెను. యిందుకుగాను ఒక కమిటీనికూడా నిర్ణయించబడెను.

శ్రీవుయ్యూరు రాజాగారు(అధ్యక్షులు)చల్లపల్లి రాజాగారు (వుపాధ్యక్షులు)శివలెంక శంభుప్రసాద్ పంతులుగారు, డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యపంతులుగారు, అయ్యదేవర కాళేశ్వరరావుపంతులుగార్లు వుపాధ్యక్షులగను,

శ్రీ దోర్బల శేషాద్రిశాస్త్రి. బి. ఎ. బి. యల్. గారు. కార్యదర్శిగను, ముద్దా నారాయణశర్మగారు. బి. ఎ. బి. యల్. సహాయ కార్యదర్శిగను, కుంచేరు సత్యనారాయణగారు బి. ఎ. బి. యల్, ముద్దాలి వెంకటశివశర్మగారు బి. ఎ. బి. యల్, చూడూరు వెంకటరెడ్డిగారు బి. ఎ., కానకాల్లు రాజశేఖరంగారు. యం.ఎ. బి. ఇ. డి. వి. బి. సుబ్బయ్యగారు, డాక్టరు. గాదిరాజు వేంకటేశ్వరావుగారు, పర్వతనేని. భూమయ్య చౌదరిగారు, పోతిని గణపతిరావు పాత్రుడుగారు (యునిసిపల్ వైస్ చైర్‌మెన్) కమిటీ సభ్యులగను ఎన్నుకొనబడిరి. ఈసంఘము జాయింటు స్టాకు కంపెనీల ఆక్టు క్రింద రిజిష్టరు చేయవలెనని తీర్మానించిరి. ఈ కమిటి దేశోద్ధారక నాగేశ్వరరావు మెమోరియల్ టౌనుహాలు కమిటి అని పిలువబడును. 30-3-40 తేదీలో పలహాలు కట్టుటకు పనిప్రారంభించవలెననియు, అచ్చటనే దేశోద్ధారకుని శిలావిగ్రహముస్థాపించవలెననియు తీర్మానించిరి.

చెన్నపురి రాజధానిలో ప్రతివారు ప్రతియింటింటికి తిరిగి చందాలు వసూలు చేయవలసిన దనియు, దాతలు విరివిగా ధనసహాయము చేయవలెననియు, మదరాసు రాజధానిలోని జిల్లాబోర్డులు, మునిసిపాల్టీలు, పంచాయతీబోర్డులు విరివిగా ధనసహాయము చేయవలెననియు తీర్మానించిరి. మరియు 1938 వ సంవత్సరము నుండి దేశోద్ధారకుని మెమోరియలు నిమిత్తము సంఘములుగాను, వ్యక్తులుగాను వసూలు చేసిన నిలువయున్న డబ్బును ఈ సంఘమువారికి పంపవలసినదిగా కోరుచున్నారు.

ఈ రాజధానియందు గల దిన పత్రికలు అన్నియు ఈ సంఘమునకు చందాల నిచ్చినవారి పేర్లు ప్రకటించు మండవలెనని ఆ యా పత్రికలవారిని కోరుచూ తీర్మానించిరి.

ఆలమూరులో అమ్మవారి జాతర

జంతుబలి నివారింపబడెను

ఆలమూరు, జనవరి 16:—

సంక్రాంతికి యేటేటను ఆలమూరు గ్రామమున గ్రామదేవత జాతర వైభవముతో జరుపుట నూమూలై యున్నది జాతర సమయమున మేక పోతులను, కోళ్లను, పందులను అమ్మవారి పేరట అసంఖ్యాకములుగా బలివేయుచు రివాజు. ఈ ఆచారము అనాదిగా వచ్చుచున్నది ఈ జీవులు చూచుట పాటకపుజనమునకు పరిపాటియైనది. ఈ దురాచారము పోవుటకు యీ జీవహింస మానుటకు యీ ఘాతుకకృత్యము పోగొట్టుటకు బలిక్రింతులలో జీవకారుణ్య సంఘములవారు దేశములో చాలా ప్రచారము ప్రబోధము గావించుచున్నారు. ఆలమూరు గ్రామములో యీ సాలున యీ జీవులు మాన్పించుటకు మాల, మాదిగ, కుమ్మరి, మంగలి, చాకలి, సంఘములలో ప్రబోధముకలిగించిరి. గ్రామములో పెద్ద కుటుంబములవారు కమ్మవారు, కొప్పులు పోతుల వేటమానుటకు అంగీకరించిరి. పాటకపుజనము కోళ్లు కోయుట మానివేసిరి. ఈ సాలున పండ్లు కొట్టుకోయుటలో జాతర చాలా వైభవముగా జరిగెను. 14-1-1940 తేదీ రాత్రి అమ్మవారి జాగరము జరిగెను. బ్యాండు వాద్యములతో ఊరేగింపుపుష్పాలు జరిపించిరి. అన్ని సంఘములవారు ఉత్సవించి జీవహింస యీ సాలున అమ్మవారిపేరట జరిగింపకుండుట యెంతయు ప్రసంశనీయము. సంవత్సరాదికి ఆలమూరు పరిసర గ్రామమైన చింటలూరు గ్రామములో అమ్మవారి జాతరజరుగును. అక్కడనూడ జీవహింస మాన్పుటకు కృషిసల్పుచున్నారు.

(స్వ. వి.)

దుష్ట క్రికెటుపందెమునకు ఏర్పాటుపబడిన రజత పాత్రి మరల యీయవలసి పాఠశాలకే వచ్చినందున పేరుగాంచిన పాఠశాలకు సెలవొసంగబడినది

సబ్‌కలెక్టరుగారి మార్పు

ఈ డివిజన్ సబ్‌కలెక్టరు శ్రీ జె. సి. గ్రిఫిత్స్ ఐ. సి. యస్. గారిని కే జిల్లా హోమ్‌సెక్రటరీగా మార్చినారు

కృష్ణా జిల్లా బోర్డు ఎన్నికలు

కాంగ్రెసు నాయకుల ఉపేక్ష

ఈ నెల 30-వ తేదీ కృష్ణాజిల్లా బోర్డు ఎన్నికలు జరుగనున్నవి. కాంగ్రెస్ తరపున అభ్యర్థుల నిలువబెట్టిరి. ప్రజామిత్ర తరపున చల్లపల్లి రాజాగారు అభ్యర్థుల నిలువబెట్టిరి.

తూర్పు, పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెస్ నాయకుల మధ్య అభిప్రాయభేదములువచ్చి సూరయ్య, బ్రహ్మయ్య, జగన్నాథము, చిట్టిగార్లు అభ్యర్థులుగా నిలువరైరి. నిలువకున్నమానె, నిలిచిన యభ్యర్థులకైనను సాయముచేయక మిన్నకుండిరి. ఇట్లు మిన్నకుండుటచే ఎదిరిపక్షమువారు పైనాయకుల కాంగ్రెస్‌నుండి చీలిపోయిరనియు, కంకిపాడు ఫిర్కాయందు తోవెలమూడి శ్రీరాములు బొల్లిన మునిస్వామి నాయుడు మొదలైన కొందరి యభ్యర్థులకు ఓటులు యివ్వమని చెప్పుచున్నారనియు తప్పు ప్రచారము చేయుచుండిరి. ఓటరులు యీ ప్రచారమును నమ్మకపోయినను ప్రచారము చేయక మిన్నకుండిరేమాయని విచారించుచుండిరి. అప్పుడే నామినేషనులు దాఖలుచేసి 15 దినములైనది. ఇక యెన్నిక తేది 12 దినములుమాత్రమే యుండెను. కాంగ్రెస్ ప్రచారము ఏమీ లేదు. ఏలూరి సభలు కొగానే ప్రకాశపంతులుగారు గోపాలరెడ్డిగారు కాళేశ్వరరావుగారువచ్చి తీవ్రప్రచారము చేయుదురనుకొంటిమి గాని అట్లుకూడ జరిగియుండలేదు. ఇకనైనను వెంటనే ప్రకాశం, గోపాలరెడ్డి, కూర్మయ్య, బి. యస్. మూర్తి, కాళేశ్వరరావు, బ్రహ్మయ్య, సూరయ్య మొదలైన నాయకులు జైలుజేరి ప్రచార మొనరించిన, తప్పక కాంగ్రెసుకు గెలుపుకలిగితీరును. ఇకనైనను అశ్రద్ధచేయవద్దని మాప్రార్థన. ముఖ్యముగా కూర్మయ్య, బి. యస్. మూర్తిగార్లు కంకిపాడు ఫిర్కాలో ప్రచారము చేయవలయును. లక్ష్మయ్యగారుకూడ ఒకసారి రావలయును.

— ఒక ఓటరు)

శ్రీ త్యాగరాయ మహోత్సవములు

భీమవరం

నేట

బెజవాడ మ్యునిసిపల్ ఉద్యోగుల సభ

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, జనవరి 16:—

బెజవాడ మునిసిపల్ ఉద్యోగులసభ డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తిగారి అధ్యక్షతను సమావేశమై ఈ దిగువ తీర్మానములు చేయబడెను.

1. చెన్నపురి రాజధానిలోని మున్సిపల్ ఉద్యోగీయుల పెడరేషన్ యొక్క పైదాపేట అవసరమహాసభలో మున్సిపల్ ఆఫీసు సిబ్బంది గురించి కావింపబడిన తీర్మానములను యీ సంఘమువారు ఏకగ్రీవముగా ఆమోదించుచున్నారు.

2. స్థానిక మున్సిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుని నియమించు సందర్భములో ఇచ్చటి మున్సిపల్ హైస్కూలులో పనిచేయుచున్నవారి హక్కులను గమనించి కాపాడవలెనని యీ సంఘమువారు గవర్నమెంటువారిని కోరుచున్నారు.

3. మున్సిపల్ ఎలిమెంటరీ స్కూళ్లు శనివారము రోజున పనిచేయుహామవను ప్రభుత్వమువారి ఉత్తరవులను మున్సిపల్ సంఘములు విధిగా అనుసరించునట్లు చేయవలెనని యీ సంఘమువారు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

4 1940 సం॥నకు యీ దిగువవారు సంఘపు ఉద్యోగీయులుగా ఎన్నుకొనబడిరి

అధ్యక్షులు:—శ్రీ డాక్టరు జంధ్యాల దక్షిణామూర్తిగారు.

ఉపాధ్యక్షులు:—శ్రీ బోడపాటి సుబ్బారావు పంతులుగారు, మున్సిపల్ ఆఫీసు మేనేజరుగారు.

కార్యదర్శులు:—1. జి. సీతాపతిరావు, 2. ఆర్. గోవిందరాజులుగారు.

కోశాధిపతి:—శ్రీ యమ్. వి. నాగభూషణరావుగారు.

మరియు వివిధ శాఖలనుండి కార్యనిర్వాహక వర్గమునకు సభ్యులు ఎన్నుకొనబడిరి. యీ సంవత్సరము జరుపబడు రాష్ట్ర మున్సిపల్ ఉద్యోగీయుల ఫెడరేషన్ యొక్క కాన్ఫరెన్సు వచ్చే డిసెంబరులో యిచ్చట జరుపుటకు యీ సంఘమువారు సంతోషించుచున్నారు.

మునిసిపల్ మీటింగు

మేజరు సి. కె. నాయుడుగారికి సన్మానము

(స్వకీయవిలేఖరి)

బందరు, జనవరి 16:—

నిన్న సాయంకాలము బందరు మునిసిపల్ కౌన్సిలుసభ చైరుమన్ గారైన జనాబ్ యం. యం. తక్కీ సాహెబుగారి అధ్యక్షతను జరిగెను.

యీ పట్టణమునకు 19 వ తేదీని మేజరు సి. కె. నాయుడుగారు వచ్చునపుడు హారులకరపున శ్రీ నాయుడుగారికి సన్మానమిచ్చుటకు తీర్మానించబడెను.

గుంటూరు శారదా నికేతనమువారికి రూ 50 ల విరాళమును శాంక్షన్ చేసిరి.

ఆస్తి, వృత్తుపన్నుల అప్పీళ్లు విచారణకొఱకు పన్నులు కొన్ని వాపసు నిచ్చుటకు మునిసిపాలిటీవారు తీర్మానించి యున్నప్పటికి చాలా సంవత్సరములనుండి అదనముగా వసూలుచేసిన పన్నులను వాపసుచేయలేదనుచూ, ఆ పన్నులను వెంటనే రిఫండు చేయవలెనని కోరుచూ, శ్రీ టి. కె. శేషగిరిరావుగారు తీర్మానము తెచ్చిరి. యీ సందర్భమున లోగడ మునిసిపాలిటీ వర్కులకు మేస్త్రీలు పిలువగా, కొంతమంది కంట్రాక్టరులు మేస్త్రీలతో ధరావతులు కట్టిరనియు, కొన్ని మేస్త్రీలు అంగీకరించకపోవడమును, అంగీకరింపబడని మేస్త్రీల బాపతు ధరావతు సొమ్మును కూడ వాపసుచేయబడలేదనియు, యిట్టి పరిస్థితులవల్ల మునిసిపాలిటీ ఆర్థికస్థితికి నష్టము గాన, కమీషనరుగారు వెంటనే మేస్త్రీలు పెట్టిన కంట్రాక్టు ధరావతుల సొమ్ము వాపసు చేయవలయుననియు, కోరబడిరి.

శ్రీ పి. లక్ష్మీపతిశాస్త్రిగారు యీ దిగువ తీర్మానమును ఉపాదించగా కౌన్సిలువారు తీర్మానమును ప్రభుత్వమునకు, వైస్రాయిగారికి సిఫార్సుచేయుటకు తీర్మానించిరి.

"ఈ సభవారు నాజీదురాగతములను ఖండించుచున్నారు. వైస్రాయిగారిని, బ్రిటిషు ప్రభుత్వమును కాంగ్రెసు వారితో రాజీ చేసుకొని, ఇండియా స్వతంత్ర దేశముక్రింద పరిగణింపవలెననియు, ప్రస్తుత యుద్ధము అంతరము ఎడబ్లు సభరేజి పద్ధతులతో కాన్‌స్టిట్యూయంటు అసెంబ్లీని పిలువవలెననియు కోరుచున్నారు."

యిబ్బిడివరము

జనవరి 14:—

సుమారు 15 గ్రామములనుంచి యీగ్రామమున సుప్రసిద్ధ భక్తప్రచారకులను నిరంతర శ్రీ సీతారామపాద సేవా నిరతులను బ్రహ్మశ్రీ వెంకటపాటి వెంకటసుబ్బయ్య భాగవతారుగారి ప్రియ శిష్యులను తణుకు తాలూకా రాపాక కొప్పురస్థులను ఆన శ్రీపదుర్గప్రసన్న సుబ్రహ్మణ్య శాస్త్రి భాగవతారుగారిచే ప్రవారాయణరావుగారిచేరచింపబడిన సంపూర్ణ రామాయణ వారి కథా కాలక్షేపము చేయబడుచున్నది. భక్తులు నిత్యము కడు శ్రద్ధాభక్తులతో వచ్చి శ్రవణానందకరముగ నున్న యీపుణ్యగాథను వినియానందించుచున్నారు. (ఒ. వి.)

ఇండియా ప్రభుత్వ ట్రెజరీ బిల్లులు

బొంబాయి, జనవరి 13:—

ఇండియా ప్రభుత్వ ట్రెజరీ బిల్లులు 1 కోటిరూపాయలకు గాను టెండర్లు జనవరి 16 వ తేదీని తెరువబడినవి. రు 1,22,75,000 లకు మొత్తం టెండర్లు వచ్చినవి.

రూ 99-8-3, అంతకుపైన టెండర్లు పూర్తిగా అంగీకరింపబడినవి.

99.8 0 టెండర్లు నూటికి 79 అంగీకరింపబడినవి. తిక్కినవి నిరాకరింపబడినవి. మొత్తం ఒప్పుకొన్నది ఒక కోటిరూపాయలు సరాసరి రేటునూటికి సాలుకు రు 1-15-9 అనుచున్నది.

మరల ఒకకోటి రూపాయలకు టెండర్లు జనవరి 23 న అంగీకరింపబడును.

జనవరి 12 తేదీతో అంతమునవారములో రిజర్వుబాంకు ఇష్యూ డిపార్టుమెంటు వారికొరకు 2,68,25,000 ల ఇండియా ప్రభుత్వ ట్రెజరీ బిల్లులు అమ్మబడినవి.

మూడునెలల ఇంటర్మీడియేట్లు రు 99-8-3 చొప్పున జనవరి 17 మొదలు 22 వరకు అమ్మబడును. జనవరి 10 మొదలు 15 వరకు అమ్మబడిన ఇంటర్మీడియేట్ల మొత్తము రు 2,08,00,000 (అ. ప్రె.)

సింహళ దేశీయులు

గాంధిమహాత్ముని సిద్ధాంతాలనే అనుసరించవలెను

డా॥ బలేంద్రగారి ఉపన్యాసం

కొలంబో, జనవరి 15:—

కొలంబోలో హిందూ విద్యార్థి సంఘం వార్షికసభలో డా॥ బలేంద్రాగారు మాట్లాడారు. గాంధిమహాత్ముని సిద్ధాంతాలలో ముఖ్యతమమైనది నిరాడంబర జీవనం అనగా మిక్కిలితక్కువ వ్యయంతో జీవించగలగడం. సర్వశక్తులను దేశసేవకు వినియోగించడం, ఆయుధాలు అక్కరలేకుండా నిర్భయంగా ప్రపంచమును యెదుర్కొనడం, నీతిని సద్వర్తనమును వినయవిధేయతలను కలిగివుండడం యివికూడా గాంధిమహాత్ముని సిద్ధాంతాలలో ముఖ్యమైనవే. మీరందరూ అంతరంగంగాను, బహిరంగంగాను మహాత్ముని ఆశయాలను అనుసరిస్తూవుంటే సింహళంలో ప్రజలందరూకూడా వీటినే అనుసరిస్తారు. మనస్సులను పరిశుద్ధంచేసుకొని పూర్తిగా స్వాధీనపరుచుకోవాలి ఫలాపేక్ష లేకుండా సేవ చెయ్యాలి అని బలేంద్రగారు చెప్పారు. (అ. ప్రె.)

కి॥ శే॥ పానుగంటి లక్ష్మీనృసింహ కవి

బొంబాయి ఆంధ్ర మహాసభవారి సానుభూతి

బొంబాయి, జనవరి 16:—

జనవరి 14 తేది మా బొంబాయి ఆంధ్రమహాసభా సామాన్య సమావేశమునందు, స్వర్గీయ పానుగంటి లక్ష్మీనృసింహం పంతులుగారి మరణమునకు దుఃఖము వెలిబుచ్చుచు ఈ క్రింది తీర్మానము యేకగ్రీవముగా ఆమోదింపబడినది సభకు శ్రీ చాపలి నాగేశ్వరరావుగారు అధ్యక్షత వహించిరి. "సరసహాస్య ప్రశస్త కవనకవి శిఖామణియను బిరుదుపొందు, ఆంధ్రదేశమునకును, మాతృభాషకును వన్నె తెచ్చినటువంటి కీర్తిశేషులైన పానుగంటి లక్ష్మీనృసింహము పంతులుగారి యొక్క మరణమునకు బొంబాయి ఆంధ్రమహాసభవారు చింతిల్లుచు వారి ఆత్మకు భగవంతుడు శాంతి కలుగజేయునని ప్రార్థించుచున్నారు." (ఒ. వి.)

విశాఖపట్నంజిల్లా కాంగ్రెసు ఫార్వర్డ్ బ్లాకు

విజయనగరం, జనవరి 15:—

జిల్లా కాంగ్రెసు ఫార్వర్డ్బ్లాకు సాధారణ సమావేశము కారణాంతరములచే 22 తేదీ మధ్యాహ్నం (22-1-40) 3 గం॥ లకు మార్చబడినది. గాన, సభ్యులెల్లరు తప్పక ఆనాటికే జయచేయ ప్రార్థన. భారతకాంగ్రెసు ఫార్వర్డ్ కార్యవర్గ సభ్యులు శ్రీయుత మద్దూరి అన్నపూర్ణయ్యగారు యీ సమావేశమునకు విచ్చేయుదున్నారు.

యన్. నరసింహమూర్తి, ఆర్గనైజరు.

కందుకూరుతాలూకా ప్రాథమిక విద్యా మహాసభ

ఈ మహాసభ 20-1-40 తేదిన కందుకూరు బోర్డు హైస్కూలులో శ్రీయుత బత్తిని పెరుమాళ్లనాయుడుగారి ఆధిపత్యమున సమావేశమగును. ప్రాథమిక విద్యనుగురించి శ్రీ ఘంట్రజటి సంకట సుబ్బరావుగారున్ను, శ్రీ మోటమర్రి నంగుల పురుషోత్తమ శాస్త్రిగారున్ను, ఉపన్యసింతురు. ఉపాధ్యాయులు, మేనేజరులు, విద్యాభిమానులు దయచేయవలయునని కార్యదర్శులు ప్రార్థించుచున్నారు.

చెరుకుపల్లి

ఆంధ్రరాష్ట్రములో గల చేనేత పారిశ్రామికులంతా, జనవరి 26 న శుక్రవారం స్వాతంత్ర్య తీర్మానములో పాల్గొనవలయుననియు, అంతా కాంగ్రెసులో చేరి దేశస్వాతంత్ర్యమునకు పాటుపడవలయునని శిల్పాచార్య అందె సుబ్బారాయుడుగారు విజ్ఞప్తి చేయుచున్నారు. (స్వ. వి.)

పంజాబులో కిరసనాయిలు

ఇంకా ఎక్కువగా దొరకవచ్చును

లాహోరు, జనవరి 16:—

మెకానికలు ఇంజనీర్లసంఘము (ఇండియా) యొక్క 20 వ వార్షిక మహాసభ ఇవాళ ఇక్కడ జరిగినది. పంజాబు ప్రభుత్వ పబ్లిను హెల్తు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు డి ఎ. హనెలుగారు అధ్యక్షత వహించిరి.

ముందు కాలమున పంజాబులో కిరసనాయిలు ఇంకా ఎక్కువగా దొరకవచ్చునని తమ నమ్మకమును వారు, తమ ఉపన్యాసమున వెలిబుచ్చిరి. పంజాబు రాష్ట్రంలోని ఉత్తరమూలలో నూనె దొరకుతున్నదిగాని ఇప్పటి వివరములకు అది చాలదనిరి. ఇప్పుడు గరిష్ఠ పరిశ్రమల అభివృద్ధికి వీలులేదు. కాని, వ్యవసాయం, నీటిపారుదలతో సంబంధించిన శాస్త్రీయ పరిశ్రమలు సాగింపవచ్చు ననిరి. పంజాబులో నీటి సరఫరా ప్రశ్నను వారు చర్చించిరి.

సభను ప్రారంభిస్తూ, రాజా నరేంద్రనాథుగారు ఇంజనీరింగుయొక్క ప్రాముఖ్యమును చర్చించిరి.

వార్షికవిధానము పనిముంతులను తయారు చేసే పద్ధతిని పునాదివేయునని నేను ఆశిస్తున్నాను. ఇంతకుపూర్వంకన్న ఎక్కువ ఇంజనీరింగు నిపుణతతో తయారుకాగలరని మనము అనుకొనవచ్చును- అని వారనిరి.

'మొగలు స్టీమరు లైనులు

ముస్లిములకు సీట్లు బదలీచేయుట

బొంబాయి, జనవరి 16:—

మొగలు స్టీమరులైనుల కంపెనీ క్రొత్త డైరెక్టరు అయిన సర్ అబ్దుల్లా హారూనుగారు కంపెనీ షేరులలో చాలా భాగము యూరోపియనులనుండి ముస్లిములకు బదలీ చేయబడినదని ప్రకటించుచున్నారు.

మొగలులైనుల ముఖ్యపని హజీయాత్రికులను తీసికొనిపోవుట. అందువల్ల ముస్లిములు విధించిన ఈ క్రింది షరతులను కంపెనీవారంగీకరించారు. (1) స్టీమర్లు నడిపేసిబ్బందిలో సాధ్యమైనంత ఎక్కువగా ముస్లిములను ఏర్పరుచుట, (2) కొన్ని ముస్లింశ్వేతవిద్యాలయములలోను, డఫరిను నావలోను విద్యార్థి వేతనములను పూర్వం రీతినే ఇచ్చుచుండుట ఏజెంట్ల నియామకములో ముస్లిం కంపెనీలను ముందు గమనించుట.

(అ. ప్రె.)

మార్వాడులో నిరుద్యోగము

విచారణసంఘమును మహారాజుగారు నియమించుట

జోధపూరు, జనవరి 15:—

మార్వాడులో నిరుద్యోగసమస్య గురించి తెలుసుకొని, దానిని రగ్గించడానికి మార్గములు తెలుపుటకుగాను, ముగ్గురు అధికార, సభ్యులు నలుగురు అధికారేతర సభ్యులుగల ఒకకమిటీని మహారాజుగారు నియమించారు.

ప్రభుత్వపు చౌకధాన్యపు దుకాణములలో ఇవాళటంచి గోధుమ 6½ సేర్లకు బదులు 7 సేర్లు అమ్మబడునని జోధపూరు ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

కల్లు దాచడానికి గుడిసె కాల్చుట

ఒక స్త్రీ అరెస్టుచేయబడుట

(అ. ప్రె.)

అహమ్మదాబాదు, జనవరి 16:—

ఈ జిల్లాలోని సబాసుపూరు అనే గ్రామం మధ్యనిషేధప్రదేశంలో చేరినది. అందులో ఒక గుడిసెలో కల్లుకుండ దాచబడియున్నదని సోదాచేయుటకు ఎక్సయిజు పోలీసు వచ్చారు. ఆ గుడిసెలో నున్న స్త్రీ వారిని చూడగానే కల్లుకుండను కనబడకుండ చేయడానికి గాను, అక్కస్మాత్తుగా గుడిసెకు నిప్పుపెట్టినది. పోలీసులు మంటలార్పి, కల్లు పట్టుకొని, ఆస్త్రీని అరెస్టుచేసిరి

బియ్యమన్నము ఒకపూటనే తినండి

సింహళప్రజలకు ప్రభుత్వ విజ్ఞప్తి

కొలంబో, జనవరి 13:—

నిన్న ఆహార ఉత్పత్తిశాఖవారు ఒక పత్రికా ప్రకటన చేశారు. అందులో సింహళమును ఆహార పదార్థములవిషయములో స్వయంపూర్ణమైనట్లు విశేషము, దేశభక్తి అని తెలుపబడినది. దినపతియను బియ్యము వాడుట తగ్గించవలెనిరి, అందుకుగాను, ఒకపూట మాత్రము బియ్యమన్నమితిని, రెండవపూటల చేరంలో పండే కురక్కాను, జొన్నగింబల అన్నము తినవచ్చునిరి, ఇది ఆరోగ్యకరీత్యాకూడ మంచిదనిరి. ఈ పంటలు పండించేవారికి వ్యవసాయశాఖవారు సహాయము చేయబడును.

డాక్టరు మూంజీగారు

పాట్నా, జనవరి 17:—

హిందూమహాసభానాయకుడగు శ్రీ డా॥ మూంజీగారు ఉదయము యిచ్చటికివచ్చెను. ఆయన జనవరి 18-19 తారీఖులలో జరుగనున్న శరణుజిల్లా హిందూ మహాసభలో అధ్యక్షత వహించుటకు పాటా అనుచోటికి వెళ్లుచున్నారు. (అ. ప్రె)

స్వాతంత్ర్య దినోత్సవము

విద్యార్థులు హరటాలు చేయదలచుట

లక్నో, జనవరి 17:—

ఈ నెల 26-వ తేదీని అనగా స్వాతంత్ర్య దినం నాడు హరటాలు జరపడానికి సంయుక్తరాష్ట్రాలలో చాలామండలాలలో విద్యార్థిసంఘాలవారు నిశ్చయించారు. రేపు లక్నోలో విద్యార్థుల ఫెడరేషను కార్యసంఘసభ్యుల అవసరసభ జరుగుతుంది. యూరపులోవున్న భారత విద్యార్థిసంఘాలవారందరూ స్వాతంత్ర్యదినం నాడు సభలలో జరువవలసిన సందేశమును సంయుక్తరాష్ట్రాల విద్యార్థిసంఘం వారు ఆమోదించి కేంబ్రిడ్జివిశ్వవిద్యాలయాలలోని భారతవిద్యార్థులకు పంపారు. (అ. ప్రె.)

ఏలూరు కార్మికుల నిశ్చయము

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, జనవరి 16:—

నిన్న సాయంకాలము ఏలూరు కార్మిక సంఘసభ్యులు మ్యునిసిపల్ కౌన్సిలరులూ యగు శ్రీ కేలం అప్పలస్వామిగారి అధ్యక్షతను సమావేశమై ఈ నెల 26 వ తేదీని జరుపబడనున్న సంపూర్ణస్వాతంత్ర్య దినోత్సవమందు కార్మికసంఘసభ్యులందరూ, యితర వివిధ తరగతులకు చెందిన కార్మికులున్ను ప్రజలు యావన్మందినీ తప్పక పాల్గొని దిగ్విజయముగా జరుపునట్లు చేయవలసినదనినీ ఈ విషయములో ప్రజలలో ప్రచారము జేయుటకు ఈ నెల 20 వ తేదీ నుండినీ సాయంకాలము బహిరంగసభల ద్వారాయున్ను, ఉదయం ప్రభాతఫేరీల ద్వారాయున్ను జరుపవలసినదనియూ, సంఘవార్షికోత్సవము మేనెల 1 వ తేదీని జరుపుటకున్ను తీర్మానించిరి.

ఏలూరు మ్యునిసిపలు మేనేజరు

ఇదివరలో ఏలూరు మ్యునిసిపలు ఆఫీసు రిజిస్ట్రేషన్ ఆఫీసరుగా పనిచేయుచుండిన శ్రీ కొళ్ళూరి శేషయ్యగారిని మ్యునిసిపలు మేనేజరుగా నియమించుచూ ప్రభుత్వమువారు తీర్పులు పంపిరి. ఇదివరలో మ్యునిసిపలు అప్పాయింటుమెంట్సు కమిటీవారు శేషయ్యగారి అప్లికేషను స్వీకరించి శ్రీ ఏ. బాపయ్యగారిని మేనేజరుగా నియమించిరి. కాని ప్రభుత్వమువారు తరువాత వారిని పనినుండి తొలగించుచూ ఉత్తర్వులు పంపియుండిరి. ప్రస్తుతము శేషయ్యగారిని మేనేజరుగా నియమించుచూ పంపిన యుత్తర్వులలో పెనుక అప్పాయింటుమెంట్సు కమిటీవారు శ్రీ బాపయ్యగారిని మేనేజరుగా నియమించుట మిసల అక్రమమనికూడ దెల్పియుండిరి.

యుద్ధప్రచార జట్టులు

విద్యార్థులతో పంజాబుప్రభుత్వం ఏర్పాటుచేయుట

లాహోరు, జనవరి 16 —

యుద్ధప్రచారము సాగించుటకు ఫిబ్రవరి ప్రారంభమున మూడు విద్యార్థుల జట్టులను పంజాబు ప్రభుత్వము పంపించగలదు. ఒక్కొక జట్టులో 8 మంది విద్యార్థులు, ఒక ప్రొఫెసరు ఉండును. వీరు లాహోరు, జలంధరు, రావల్పిండి డివిజనులలో తలా ఆరువారాలు ప్రచారమొనర్తురు.

విద్యార్థులను ఏరుకొనుట కూడ జరిగినది. ఆలురు నిర్ణయమును ప్రధాని చేయగలరు.

15 అడుగుల చేప

బొంబాయి జాలరివాండ్ర సాహసము

(అ. ప్రె. స్వ)

బొంబాయి, జనవరి 17:—

వాపతీసముద్ర ప్రాంతమున 20 మంది జాలరివాండ్రు 15 అడుగుల పొడుగుగల జేలు-పొడుగు అనే పెద్ద చేపను దించిరి. సముద్రంలో అనేకమైన మూరమున చిన్న చేపలను పట్టుకొనుటకు సముద్రమట్టమునకు అది తేలగా, వారు దానిని నుగ్గుపట్టి, వలువేసిరి. అది తీవ్రంగా పోరాడిందిగాని ఆఖరుకు చిక్కినది.

ముస్లింలీగు కార్యసంఘసభ

ఢిల్లీ, జనవరి 17:—

1940 ఫిబ్రవరినెల 8 వ తేదీని ఢిల్లీలో భారత ముస్లింలీగు కార్యసంఘసభ జరుగుతుంది. జిన్నాగారు జనవరి 31 వ తేదీలోగానే ఢిల్లీవస్తారు. 1939 నవంబరులో కార్యసంఘసభ జరిగిన తరువాత జిన్నాగారికీ, రాజప్రతినిధికీ వుత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి.

గతవారంలో బొంబాయిలో జిన్నాగారు రాజప్రతినిధితో మాట్లాడారు. ఈ సంభాషణను గురించి జిన్నాగారు కార్యసంఘం వారికి తెలియజేస్తారు. దీన్నిగురించి కార్యసంఘంవారి సభలోనే కడపటి నిర్ణయం చేస్తారు. (అ. ప్రె.)

"జాతీయ ప్రజాపాలన సంఘము"

సర్ కె. వి. రెడ్డినాయుడిగారి ప్రచారం

తాడేపల్లిగూడెము, జనవరి 16: —

నిన్న సాయంకాల మీయూర వర్తకులు, అనేకవృత్తులవారు పంచాయితీబోర్డు అధ్యక్షులు వీరంతటో అనసూయాహాలులో జాతీయప్రజాపాలకసంఘశాఖ నేర్పరుచుటకు సభ జరిగెను.

సర్ కూర్మా వేంకటరెడ్డి నాయుడుగారు రావుబహదూరు తేలారి గోపాలరావునాయుడు, బాలదారి వీరనారాయణదేవు, భాస్కరరావు ప్రభృతులతో వచ్చినారు. స్థానికపంచాయతీబోర్డు అధ్యక్షులు కోడే నారయ్యనాయుడుగారు స్వాగతమిచ్చి రెడ్డినాయుడుగారి పుష్పమాలాలంకృతులు జేసిరి.

సభలో రావుబహదూరు కళ్లి చిట్టిబాబాయి నాయుడు, రావుబహదూరు వద్దినేని చలమయ్య, పలిచెల శేషయ్య ప్రభృతులుండిరి. స్థానిక వకీలు కూనపరాజు కృష్ణంరాజుగారు అధ్యక్షతి వహిస్తూ రెడ్డినాయుడుగారు రాంప్రదేశ్ పనిమయమున జేయు కృషిని ప్రశంసించిరి.

పిరిగినీడి సుబ్బారాయుడుగారు రెడ్డినాయుడుగారిని ప్రేక్షకుల కెరిగిస్తూ సమావేశావసరమును చెల్లడించిరి.

రెడ్డినాయుడుగారు కాంగ్రెసు - కాంగ్రెసు ప్రభుత్వము - వారొనర్చినచట్టములను తీవ్రముగ విమర్శించిరి. ఒకరిసలహా లేకుండ - ఆర్థికశాస్త్ర పరిజ్ఞానము లేకుండ చట్టము లొనర్చిరనిరి. ఈ పన్నులు మన కర్షక కార్మికులకు పెద్దదెబ్బ యనిరి. అందులో పొగాకుపన్ను ఆంధ్రులపట్ల దురన్యాయపు పన్నుఅని, అరవపక్షపాతిమనుచు- అరవలు నమిలే పొగాకుకు పన్నులేదు కాని ఆంధ్రులు కాల్చు పొగాకుకు పన్నుండుటలోనే తెలియుచున్న దనిరి. ఈపన్నులవలన మాంసాహారులు పుష్టికరాహారము (జనసామాన్యము) కొనుక్కోలేక పుష్టిక్షయించుచున్నారనిరి. నిర్బంధోపాధిత ప్రాథమికవిద్య యంటూ కాంగ్రెసువారు 2500 పాఠశాలలెత్తించిరనిరి. ప్రభుత్వానుసరణులను 158 కరణము మున సుములను యితరోద్యోగస్థులను బర్తరపుచేయించిరి.

క్రిమినల్ లా అమెండుమెంటుచట్టము ధర్మదైవమూరమని కాంగ్రెసు వ్యతిరేకుల కష్టపెట్టుటకే సృష్టించిరని జాంజిబారు లవంగాల బహిష్కారము, హిందీప్రతీకూలోద్యమము, మద్రాసు పత్రికాకార్యాలయాల కార్మికుల సమ్మెలు నుదాహరించి కాంగ్రెసేతరులకు కతిపయశిక్షలు, కాంగ్రెసువారికి చిన్నజరిమానాలు, లేదా కేసు రద్దు చేయుట జరిపినారు.

కాంగ్రెసుప్రభుత్వములో బ్రాహ్మణేతరులకు ఆంధ్రులకు అత్యంతాపకారము జరిగెననిరి. అరవ బ్రాహ్మణుడు రామన్ గారికి పనికల్పించుటకు శానిటరీ ఇంజనీరు జి. వి. రావుగారి నిబర్తరపుచేయుట ఆంధ్రబ్రాహ్మణేతరుడు డాక్టరు బండి యతిరాజులు నాయుడుఉదంతం నుదాహరించిరి. దీనంతటికి కీలకం కాంగ్రెసు హైకమాండులో నున్నది. మధ్యరాష్ట్ర మంత్రి ఖరేగారిపై తెచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానము నుదాహరించుచూ ఆంధ్రరాష్ట్ర సాధనావసరమున బులుసు సాంబమూర్తిగారు, ఇంగ్లండు ప్రయాణించనుండిన కాంగ్రెసు ఇష్టము రాలే యేమిటన్నట్లు విరమింపజేసినిరనిరి. క్రమశిక్షణ బెదరింపుతో అరవ పాస్తుకు మారిసి మనవారందరు గంగిరెద్దులైనారనిరి. మంత్రి అవున్నది కొదమటుకు నీలులేని సభ్యులు. అందులో వ్యతిరేక పక్షము లేకుండుటవలననే నిన్న అవస్థలు కల్గినవని ప్రజాపాలక ప్రభుత్వమునకు వ్యతిరేకపక్షముండుట ఎంతో అవసరమనిరి.

ఏలూరు గెజ్జం గౌరయ్యగారు కొసరాజు రాఘవయ్య చౌదరిగారి ఆంధ్రరాష్ట్ర గీతాలను చదివారు. నారాయణదేవుగారు ఆంధ్రరాష్ట్ర విషయమును ప్రసంగించుచు సత్యాగ్రహమొనర్చి పుణ్యకాలమాసన్నమైన దనిరి. బందెల బాపిరాజుగారు పెట్రోలుపన్నువలన మోటారు బస్సు యజమానులకు కల్గిన నష్టాల వివరించిరి. పిరిగినీడి సుబ్బారాయుడుగారు అన్యాయపు పన్నులు విధించు ప్రభుత్వాలు నెదిరించే వ్యతిరేకపక్షమును స్థాపించుటకు సహాయపడుడని సభ్యుల హెచ్చరించి, కాంగ్రెసు నన్నివిధముల నెదిరించవలెననిరి.

సభాధ్యక్షులు కాంగ్రెసు విధించిన పన్నుల విషయము, ఆంధ్రరాష్ట్రవిషయమై కాంగ్రెసు ఉదాసీనతను తాను కాంగ్రెసు సభ్యుడయినను నూతనపక్షముతో నేకీభవించునన్నామనిరి.

ఆంధ్రరాష్ట్రసిద్ధికి శక్తివంచనచేయక ప్రయత్నించవలెనని, మద్రాసు గవర్నరు పొగాకు అమ్మకాలపన్నుల తీసివేయవలెనను తీర్మానము ప్రతిపాదింపబడెను.

రెడ్డినాయుడుగారికి పరివారాదులకు నారయ్యనాయుడుగారు రాత్రి విందొనర్చిరి. రెడ్డినాయుడుగారు గతరాత్రి మద్రాసుకు బయలుదేరిరి.

కూనపరాజు కృష్ణంరాజు (స్థానిక వకీలు) ఆహ్వానకులుగాను, పట్టూరి భావనారాయణస్వామినాయుడు, అస్టులు షుకూరు సాహెబుగార్లు ఉపాధ్యక్షులుగాను, కోకా లక్ష్మీపతిరావుగారు కోశాధిపతిగాను, పిరిగినీడి సుబ్బారాయుడు, యర్రగొండ వెంకన్న, గంజి కర్నేలియస్, కోస్యుల పంకటేశ్వర్లు (వరలు-గ్రామాధికారులు), బొందపల్లి అనాయ్యరామయ్య, కర్రి సీతారామయ్యగార్లు సభ్యులుగాను, కోడి నారయ్యనాయుడుగారు కార్యదర్శిగాను ఏలూరు జాతీయప్రజాపాలన శాఖాసంఘము ఏర్పడినది

గురుగోవిందసింగు జన్మదినోత్సవము

పాట్నాలో అత్యంతవైభవముగా జరుగుట

పాట్నా, జనవరి 16:—

సిక్కుమతగురువగు శ్రీ గురుగోవిందసింగు పాట్నాలో జన్మించియుండెను. ఆయన జన్మదినోత్సవము నేడు అత్యంతవైభవముగ జరుపబడెను. అనేకవేలమందు అన్నప్రదానము జరిగెను. సభలో గురుగోవిందసింగుగారి గొప్పతనము కీర్తింపబడెను. (అ. ప్రె.)

క్షయరోగ ఆసుపత్రి

లక్షరూపాయలు విరాళము

లాహోరు, జనవరి 17:—

పంజాబులో ప్రసిద్ధిగాంచియుండిన పారిశ్రామికుడు కి॥ శే॥ రాయబహదూర్ డింగాసింగుగారు ధర్మకార్యములకై 3 లక్షల రూపాయలు యిచ్చివోయెను. దీనిలో లాహోరులో గాని, లాహోరు సమీపములో గాని క్షయరోగ నివారణ నుద్దేశించి ఆసుపత్రి కట్టుటకు ఒక లక్ష రూపాయలిచ్చినట్లు నేడు గవర్నరు సర్ హెన్రీ క్రెయిగుగారు ప్రకటించిరి. (అ. ప్రె.)

పంటల ఎగుమతిమీద సెస్సు

(ప్రత్యేకవిలేఖరి)

న్యూ ఢిల్లీ, జనవరి 17:—

పంటలమీదను, మరికొన్ని వస్తువులమీదను ఎగుమతి సెస్సును, విలువనుబట్టి నూరు రూపాయల కొకరూపాయచొప్పున విధించుటకు ఒక చట్టమును దెచ్చుటకు - భారతప్రభుత్వమువారు యోచించుచున్నారు. జనము, తేయాకు, కాఫీ వీటిమీద సెస్సు ఇప్పుడున్నది. గనకనూరల సెస్సు విధించరు. తోళ్లమీద సెస్సు పడదు. వ్యవసాయ పరిశోధన కౌన్సిలు వ్యయమునకుగాను ఈ సెస్సు విధించుచున్నారు. ఈ బిల్లును భారత శాసనసభలో ప్రవేశపెట్టెదరు. సెస్సుమూలంగా 10 లక్షలు లభించును.

(స్వ. వి. తంతి)

ఈయూరు వచ్చిదారిలో రెడ్డినాయుడు గారు పరివారమునకు అలంపురము గ్రామమున గ్రామమునకు గోరింట్ల వెంకట సోమరాజుగారు సాగతమిచ్చి అల్పాహారమందొనర్చిరి. పైవారి స్థితిగోష్ఠి సమావేశమును జరిపిరి.

రక్తపు పోటు

ఇదివరకుకంటె తగ్గినది

క్రూచెన్ సేవించినపిదప అనేక పాతరోగము లన్నీ పోయినవి

హెచ్చుగ నుండు రక్తపుపోటు కొంతవరకు తగ్గవలెనని వైద్యులందరు నుడువుచున్నారు— ముసలప్పుడు కాదు — యిప్పుడే! రక్తపుపోటు వలనే తలనొప్పి, తలతిమ్ము గలుగుచున్నవి. రక్తపుపోటువలన బాధపడినవారి సమాచారమును చదువుడు.

"నేను అనేక సంవత్సరములనుండి హెచ్చుగనున్న రక్తపుపోటుచే బాధపడితిని. అనేకమందులను సేవించితిని. తాత్కాలికముగ కొంతవరకు అది ఉపశాంతి కలుగతీసియుండెను. 2 పెనాదులతోనే, క్రూచెన్ సాల్టువలన గుణము కలిగినది. భారము తగ్గినది. ప్రతిరోజు ఉదయం అరచెంచాడు క్రూచెన్ నీళ్ళ నిచచో యిదివరలో నాకు ఉన్నట్టి తలనొప్పి గాని, తలతిమ్ము గాని, భారముగాని ఉండదు."

యఫ్. టి.

కడుపులో నుట్టు ఉండుటచేతను పరిశుద్ధ రక్తము ప్రవహింపకుండుటచేతను మానవులకు అనేక విధములైన జబ్బులు కలుగుచున్నవి. అందుచే ప్రతి అవయవమునకు అవస్థ కలుగుచున్నది. రక్తము బాగుగ ప్రవహించుటకు హృదయము బాగుగ పనిచేయవలసియున్నది. రక్తపుపోటు హెచ్చుగ నుండుటచే అపాయకరమగు స్థితి యేర్పడుచున్నది.

క్రూచెన్ సాల్టునందు ప్రకృతిసంబంధమైన ఆరు ఖనిజలవణములు చేరియున్నవి. అవి శరీరమునకు ఉత్సాహమును కలిగించును. కడుపులోని నుట్టును అవి బైటకు వెళలగొట్టును. రక్తమును శుద్ధపరచును.

క్రూచెన్ సాల్టును ప్రతి మందుల దుకాణములలోను స్టోరులలోను బజారులలోను దొరకును.

ఆంధ్రపత్రిక
1940 వ సం॥ జనవరి నెల 18-వ తేది
గురువారము

సాంఘిక సమస్య

భారతస్వాతంత్ర్యమునకు ప్రతిబంధకములుగ పేర్కొనబడుచున్న సాంఘిక విభేదములు కేవలము కల్పితమైనవనియు నిజమైనవి గాదనియు ఇదివరకనేకసారులు సూచించియుంటిమి. అవి నిజముగ సాంఘికమైనవిగాని, మతసంబంధమైనవిగానిఅయియున్నచో, వానిని నివారించుటకుసాంఘికనాయకులుగోరు రక్షణలు, మతవ్యవహారములకు సంబంధించినవై యుండవలెను. కాని ప్రస్తుతము మహమ్మదీయసంఘమునకు ఏకైక నాయకుడనని చెప్పకొనుచున్న జిన్నాగారుగాని, ఇతర సాంఘిక నాయకులుగాని, తమతమ సాంఘికులకు, వారివారి మతనియమములను, సాంఘికాచారములను నిరాటంకముగ ననుసరించుట కెట్టి రక్షణలను గోరుచుండుట లేదు. తమ మతసాంఘికాది ఆచారవ్యవహారములను, ధర్మములను అనుసరించుట, కేవిధమగు ప్రతిబంధకము గాని కల్పింపబడినటు లారోపించుటయైన లేదు. వానికికమీాద భంగము గల్గునను భయమున్నటులగూడ దెల్పుటలేదు. ఇట్టిచో, నీవివాదములు సాంఘికము లనుట యందేమాత్రము నర్థము గన్పింపదు.

ఈ సందర్భమున, పంజాబురాష్ట్ర ప్రధానియు, ముస్లింలీగు నాయకప్రముఖుడును అగు సర్ సికందర్ హయతుఖాన్‌గారు "సాంఘిక విషయం" అను విషయమును గురించి, స్త్రీల సభయందు వ్యవహరించుచు సాంఘిక సమస్యల గురించి నుడివిన ఈ క్రింది వాక్యములు గమనింపదగియున్నవి. "ఇదికేవలము అధికారదేవులు పంపకమునకు సంబంధించినసమస్య. కేవలము రాజకీయమైనది. శాసనసభలలోను, స్థానికసంస్థలలోను, పరిపాలకశాఖలలోను స్థానముల పంపకముల కొరకు కల్పించుకొనబడినది ఈ దేశమునందలి సాంఘిక సమస్య, మతమునకుఏమాత్రమును సంబంధించినదిగాదు. కేవలముప్రాపంచికమగు స్వలాభ సాధనలకు సంబంధించినది." మాయమర్మముల వదలిపెట్టి, జనము నీవిధముగ బయల్పరచినందులకు సర్ ఉమార్ హయతుఖాన్‌గారెంతయు అభినందనీయులు.

కాని, కేవల ప్రాపంచికాధికారపదవుల సందర్భమునగూడ, నీ సాంఘిక వివాదము లెంత నిరాధారమైనవో, మదరాసు కాంగ్రెసు శాసనసభా పక్షమువారి టీవల ప్రకటించిన కరపత్రములందలి వివరములవలన స్పష్టపడగలదు. ఉదాహరణకు చెన్నరాష్ట్రమును దీసుకొనుడు. ఈ రాష్ట్రమున జనాభాలో మహమ్మదీయులు నూటికి 7 వంతులు. కాని, వీరికి రాష్ట్రీయ అసెంబ్లీయందు గల ప్రాతినిధ్యము నూటికి 14 వంతులు. కౌన్సిలునందు 15 వంతులు. లోకలుబోర్డులయందు వీరికిగల ప్రాతినిధ్య మింతకంటెను చాల అధికమైనది. ప్రభుత్వోద్యోగ శాఖలో నూటికి 14½ వంతులు మహమ్మదీయులుగలరు. ఈ రాష్ట్రమున భారత క్రైస్తవులు జనాభాలో నూటికి 3.7 వంతులు. కాని గజెటెడు ఉద్యోగపదవులలో నూటికి 9.6, నెలకు నూరు రూపాయిల పైబడిన వేతనములు గల పదవులలో 8.6 వంతులు, నెలకు 30-100 రూపాయిల వేతనములుగల పదవులలో 7.5 వంతులు భారత క్రైస్తవులను భవించుచున్నారు. ఇక ఆంగ్లో హైందవులీ రాష్ట్రమున జనాభాలో పదివేలకు ఆర్గురుమాత్రమే అయినను పెద్ద యుద్యోగందవులలో, జనసంఖ్యనుబట్టి రావలసినదానికంటె 30నుండి 100 రెట్లవరకు వీరనుభవించుచున్నారు. ఇవిగాక మహమ్మదీయులకు విద్యాలయములయందును, ప్రభుత్వోద్యోగములలో ప్రవేశములందును ప్రత్యేక సౌకర్యము లొసగబడుచున్నవి. హిందువు లత్యధిక సంఖ్యాకులుగ గల చెన్నరాష్ట్రమునందే అల్పసంఖ్యాకులని పేర్కొనబడు ఈ సంఘముల వారికి, వారికి న్యాయముగ రావలసిన దానికంటె ఎన్నియో రెట్లధికముగ నొసంగబడుచుండ, నిజముగ నీ సంఘములవారసంతృప్తి నందుటకు అవకాశము కలదనియెవరు చెప్పగలరు?

ప్రస్తుత మీ దేశమునగల రాష్ట్రవిభజన పద్ధతివలన, హిందువులనుండి మహమ్మదీయులుగాని ఏ యితర అల్పసంఖ్యాకవర్గములుగాని భయపడ నవసరము గన్పింపదు. ఈ దేశమున నాల్గు రాష్ట్రములలో, శాసనసభలందు, ప్రత్యేక సాంఘిక నియోజకవర్గములచే నెన్నుకొనబడిన మహమ్మదీయులకు శాసనపూర్వకమగు అధిక సంఖ్యాక ప్రాబల్యమొసగబడెను. ఆ రాష్ట్రములలో ప్రభుత్వాధికారమంతయు ఎప్పటికిని మహమ్మదీయులకే యుండును. ఇతరులచట అధికారము నందుట అసంభవము. ఆ రాష్ట్రములలో 290 లక్షల హిందువులు నివసించుచున్నారు. శాసనసభలలో హిందువులధికసంఖ్యాకులుగనుండుట కవకాశముగల ఇతర రాష్ట్రములన్నిటియందును కలిపి, నివసించుచున్న మహమ్మదీయుల సంఖ్య 420 లక్షలు. హిందూరాజులచే పరిపాలింపబడు సంస్థానములలోగల మహమ్మదీయులు 70 లక్షలు. మహమ్మదీయ రాజులచే పరిపాలింపబడు సంస్థానములలో నివసించుచున్న హిందువులసంఖ్య 140 లక్షలు. ఈ విధముగ సంస్థానములయందుగాని, రాష్ట్రములయందుగాని హిందూ పరిపాలిత ప్రాంతములయందలి మహమ్మదీయుల కంటె మహమ్మదీయ పరిపాలితప్రాంతములయందలి హిందువులసంఖ్యయే అధికము. కనుక తమ పరిపాలనయందున్న ప్రాంతములలో హిందువులు మహమ్మదీయుల గట్టపెట్టెదరని అనుమానించుటకు అవకాశముగూడ లేదు. ప్రస్తుత మీ దేశమున వ్యాపింపజేయబడుచున్న సాంఘిక విభేదములు, వ్యక్తిగతములగు స్వార్థభావములతోడను, తమకు నాయకత్వమును కల్పించుకొని దానిని బలపరచుకొనుటకును కొందరు వ్యక్తులచే కల్పింపబడినవిగాని నిజమైనవి గాని నిజమైనవి గాదని వీనివలన స్పష్టపడగలదు.

అమాయకులగు ప్రజలయందు స్వార్థపరులగు నీకులతత్వనాయకులు రెచ్చగొట్టుచున్న కులమత ద్వేషముల వలన, ఎట్టిఘోరకృత్యములు జరుగుచున్నవో సింధురాష్ట్రమున సుక్కూరునం దిటీవల జరిగిన సాంఘిక కలహముల గురించి ప్రభుత్వమువారు ప్రకటించిన వివరముల గాంచిన దెలియగలదు. ఆ కలహములయందు నిరపరాధులగు 152 మంది హిందువులు హత్యగావింపబడిరి. 13 మహమ్మదీయులుమరణించిరి. 10 మంది హిందువులుసజీవముగ మంటలలో కాల్చబడిరి. ఇంకను చాలమంది గాయములచే ప్రమాదావస్థయందున్నారు. ఇట్టి భయంకర ఘాతుకకృత్యములకు ఆకరమైనది ఒక్క సుక్కూరుయుదంతము మాత్రమే కాదు. ఇది వరకిట్టి వనేకములు జరిగెను. ఇట్టి ఘాతుకచర్యలకు బాధ్యతచాల భాగ మీసాంఘిక నాయకులపైననే యున్నదని చెప్పకతప్పదు. జాతీయ స్వాతంత్ర్య సాధనకొరకు మాత్రమే గాక, ప్రజాశాంతిరక్షణకొరకు గూడ బాధ్యతగల ప్రతిభారతీయుడును ఇట్టి కుల మత విభేద విద్వేషముల రెచ్చగొట్టుచుండు నాయకులచర్యలను తీవ్రముగ గర్హించి నిరసించుట కర్తవ్యము.

జర్మనీ ఆర్థిక దౌర్బల్యము

బ్రిటిషు చర్యలు, వాటి ఫలితము

ఆర్థికయుద్ధమంత్రి క్రాసుగారివివరణము

(రూటరు స్పెషలు)

లండను, జనవరి 17:—

ఆర్థికయుద్ధమంత్రి క్రాసుగారు కామన్స సభలో జర్మనీపై బ్రిటను తీసుకొన్న ఆర్థిక చర్యలు, వాటి ఫలితములు తెలుపుచూ ఊపన్యసించిరి.

విదేశములలో వర్తక ఒడంబడిక

14 విదేశ ప్రభుత్వములతో వర్తక ఒడంబడికలు ఏర్పరచుకొనుటకుగాను సంభాషణలు సాగుచున్నవని క్రాసుగా రనిరి. స్వీడెను, బెల్జియం, విస్లందులతో ఒడంబడికలు కుదిరినవి. నార్వే, డెన్మార్కు, హాలెండులతో జోరుగా చర్చలు సాగుచున్నవి.

జర్మను ఎగుమతులను ఆపుట

బ్రిటనుయొక్క ఆర్థికయుద్ధ ఫలితములనురించి ప్రస్తావిస్తు, అమెరికా ఖండంలో ఐచ్ఛికంగానే పీసర్టుపద్ధతి నడుచుచున్నది. అది యింకా ఎక్కువగనట్లు తాము ఆశించుచున్నామనిరి. జర్మను ఎసమతులు ఆపబడినవి. అన్ని తటస్థదేశముల లోని ముఖ్యకేంద్రములలో కాన్సులరు సిబ్బంది హెచ్చింపబడెను. వారు సర్టిఫికేట్లు ఇచ్చుచున్నారు. ఆ యంత్రాంగము ఇప్పటికే దిట్టంగా పనిచేసినది. ఇంకా ఎక్కువదని చేయగలరు. యుద్ధకాలపు ఏర్పాట్లు 14 దేశములతో కుదుర్చుకొనబడుచున్నవి. క్రమేణ ఎక్కువై, అభివృద్ధి చెందు నిషిద్ధపదార్థ కంట్రోలు పద్ధతి ఉండనే ఉన్నది. యూరపునకుఇతరప్రపంచమునుండే ఎసమతులను యూరపు ఇతర ప్రపంచదేశములకు పంపే ఎసమతులను వివరంగా పరిశీలించి కొంతవరకు కంట్రోలుచేయుట చేయవలసినది. అయినా ఇంకా చాలా చేయవలసియున్నది.

జర్మనీకి దెబ్బ

జర్మన ఆర్థికదెబ్బలు వేగంగా ఆకస్మికంగా తగిలినవి. అనితరగలవని జర్మనీ అనుకొనినట్లు కొంతరుజువున్నది. అందువల్ల ఆజర్మను ఆర్థికవ్యవస్థకు మంచిదెబ్బ నిచ్చినవి. లోపాలను భర్తీచేయడానికి యుద్ధప్రారంభవారాలలో వారికి అవకాశం లేకపోయినది. నాలుగన్నర మాసములతిర్వాత, జర్మనీ ఆర్థికబాధ గత యుద్ధంలో రెండు సంవత్సరాల తర్వాత నున్న స్థితికి సమానంగా నున్నట్లు మనకు తెలుస్తున్నది.

జర్మను బలాబలాలు

ఆ ప్రజలంతా ఒక పెద్ద మిలిటరీ యంత్రంగా సాగగొట్టబడి, ఎప్పుడో జరగబోయే యుద్ధానికి చాలకాలం ముందుగా ఆర్థికనిర్మాణము సిద్ధపరచుకొన్న దేశంతో బ్రిటను పోరాడుచుండుటవలను ఒక క్రొత్త మానవవ్యవహారము గమనించవలసియున్నదని క్రాసుగారనిరి. ఈసంసిద్ధత జర్మనీని 1914-18 కంటె ఎక్కువ బలముకలదిగా చేసినది. అయనను మునుపటికన్న పెక్కుగా నొసర్చినది. ఈ అభిప్రాయము సరియైనదైనట్లయితే జర్మనీలో ఆర్థికవ్యవహారములు గత మహాయుద్ధమునందుకంటె వేరువిధముగా నడవగలవని తేలుచున్నది. గతయుద్ధపు పాఠములు గమనించి, ఈ సారి యుద్ధం ప్రారంభమయిననాడే ఆర్థిక యుద్ధమంత్రిపదవి ఏర్పాటు చేయబడినది. అది ఫ్రెంచివారితో అతిసన్నిహితసహకారం కలిగి, స్థిరమై ఫ్రెంచి ఆర్థిక యుద్ధ కమిటీతో పుంజుకుంటచే బలముపొంది, పనిచేయు ప్రారంభించినది. ఆర్థికయుద్ధరంగంలో ఆంగ్లో-ఫ్రెంచి సంబంధము అతిసౌఖ్యంగా నుండినది. డొమినియనులు, ఇండియా వలసరాజ్యములతో కూడ మంత్రివర్గము అతిసన్నిహితసహకారము కలిగియుండినది. డొమినియనులు, ఇండియా, వలసరాజ్యములందంతటా ఎసమతి లైసెన్సింగు విధానము ఉన్నది. దీనికంట్రోలు సాధ్యమైనంత విస్తృతంగా నుండునట్లు ప్రయత్నము చేయబడినది. ఆర్థికయుద్ధంలో సామ్రాజ్యయావత్తూ సహకారమొనర్చుచున్నది. తనశాఖ డొమినియనులు, ఇండియా, వలసరాజ్యముల ప్రభుత్వముల సహకారమునకు కృతజ్ఞత తెలుపుచున్నదని క్రాసుగారనిరి.

జర్మనీ స్థితిగతులు

బ్రిటను చక్కగానే ప్రారంభించినది గాని, కష్టకార్యము ముందున్నది. జర్మనీకి ఇప్పుడు 25 సంవత్సరములనాడున్న సంపత్తి లేదు. బంగారు, విదేశనాణెముల సంపత్తి జర్మనీకి తక్కువ. పారిశ్రామిక, ముడి సామగ్రినిలువ తక్కువ. జర్మనీలో జీవిత స్థితిగతులు బాధాకరంగా నున్నవి. బట్టలు, సబ్బువిషయములో అప్పుడే రేషనింగు పద్ధతి అమలులోనున్నది. బెల్జియంప్రజలు బొగ్గులేక చలికి వణకిపోవుచున్నారు. ఉండేబొగ్గు కృత్రిమరబ్బరు తయారుచేయడానికి వినియోగపడుచున్నది. భవిష్యత్కాలపు బూరటింపును తప్పించుకొనడానికి గాను కరెన్సీని వస్తువులుగా మార్చుకొనవలెనని, విపరీతంగా ప్రజలుకోరుచున్నట్లు సూచనలున్నవి. ఆహారవిషయంలో అనేకకేంద్రములలో కష్టస్థితులు కలుగుచున్నవి. ఈవిధంగా జర్మనీ ప్రజాజీవితము బాధాకరంగానున్నదని రుజువున్నా, పారిశ్రామికరంగంలో జర్మనీకి కొన్నివస్తువులసరఫరాలేనందున నిజమైన ఆర్థికచిక్కులుకల్గినవని తమకు తెలిసినదని క్రాసుగారనిరి. పెట్రోలియం ఇనుము, ప్రత్తి, రాగి, వుల్లు, నూనెలు, క్రొవ్వులు ఇంకా అనేక వస్తువులు తక్కువగానున్నవి. దేశమార్కెటుకంటె ఎసమతి మార్కెటు అవసరములకు ప్రాధాన్యము ఇవ్వబడినది. ఏలనగా, ఎసమతివ్యాపారం లేనిచో జర్మనీ తన్ను తానే ముట్టడించుకొనినదగును. ఈ ఎసమతిరంగంలోనే జర్మనీయొక్క పారిశ్రామిక ఆసౌకర్యము నిజంగా ప్రత్యక్షంగా కనబడగలదు. లోటుకు అనేకదృష్టాంతము లున్నవి. పైరులులేకుండా, కారులు, బైసికిళ్లను జర్మనీ ఎసమతిచేయ ప్రయత్నించుచున్నది. చాలాకాలమునుండి తగరం, రాగి, మొదలగు ఇనుముకాని వస్తువులన్నిటయూ రయినవస్తువులను, కొనేవారు ముడివస్తువులు సరఫరాచేస్తేనే తప్ప ఎసమతి చేయడానికి నిరాకరించుచున్నది. ముడి వస్తువులు లేక అనేక ఉక్కు పరిశ్రమాగారములు తాత్కాలికంగా పని ఆపవలసివచ్చును. ముడివస్తువులు లేనందున రబ్బరుచేసే అనేక ఫ్యాక్టరీలు మూసివేయబడుచున్నవి. ఇకరములు శక్తికంటె తక్కువపని చేస్తున్నవి. తిదితరములు తక్కువగా నున్నవి. ఉదాహరణకు, మరలు, అప్ హోల్స్టరీలేకు, హాలండుకు పంపవలసిన కొన్ని ఎసమతులు ఆలసింపబడినవి. బట్టల పరిశ్రమస్థితి క్లిష్టంగా నున్నది.

నిషిద్ధ కంట్రోలు

బ్రిటిషు కాంట్రాబాండు కంట్రోలు సరిగా పనిచేస్తున్నదా అనేప్రశ్నకు జవాబిస్తూ, జర్మనులు తప్పించుకొనుటలో పిల్లులాంటివారు, అయినను బ్రిటిషువల గట్టిగా లాగివేయబడియున్నదని క్రాసుగారనిరి. నాలుగున్నరమాసముల యుద్ధంతర్వాత, కంట్రోలునుండి తప్పించుకొన్నవి ఎమంత ముఖ్యమైనవి కావు. ఆ యుద్ధంద్వారా దెబ్బతీయగల జర్మను దిసమాతులు యావత్తూ నిలుపబడినవి. జర్మనీ తనయుద్ధప్రయత్నము ఇకమీాద సాగింపవీలులేనట్లుగా జర్మనీ ఆర్థిక జీవితమునకు ఊపిరిలేకుండ మనము చేయగలదినము మనము ఎదురుచూడవచ్చును. ఆ విధంగా అంత్యనిర్ణయదినమును మనము మరింత దగ్గర చేసి, మన ప్రజల జీవితములను కాపాడగలమని మనము నమ్ముచున్నాము.

నౌకా విఘాతములు

—(*)—

బెల్జియం స్టీమరు మునిగెను

స్వీడెను నావను జర్మనులు పట్టుకొనిరి

బ్రస్సెల్సు, జనవరి 17:—

"డోనెఫైను చార్లట్టీ" అను 8 వేల టన్నుల బెల్జియం నావ సుందుగనికి తగిలెను. ఆనావలోని నావికులున్ను కప్తానున్ను రక్షింపబడిరి. లండనుకు చేర్చబడుచున్నారు.

లండను, జనవరి 17:—

నావికులలో 4 గురు కన్పించుటలేదు. 40 మంది నావికులు ఇంగ్లాండులోని ఒకరేవుకు చేరిరి. వారిలో కొందరు గాయపడిరి.

"బిర్గరు జారల్"

స్టాకుహోం, జనవరి 17:—

"బిర్గరు జారల్" అను స్వీడెనుదేశపు నావ లట్వియాదేశంనుండి 50 మంది ప్రయాణికులను ఎక్కించుకొని స్వీడెనులోని స్టాకుహోం రేవుకు పోవుచుండగా జర్మనులు ఆ నావను పట్టుకొని స్వినిమూ యెండీ రేవుకు తీసికొనిపోయిరి.

గ్రేసియా

లండను, జనవరి 17:—

డోనాల్డుసన్ కంపెనీవారి సరకులనావ యగు "గ్రేసియా" అను 5642 టన్నులనావ గత మంగళవారము నాడు ఇంగ్లాండులోని వాయవ్య తీరమందుగల ఒకరేవుండి బయలుదేరి ప్రయాణమైన వక గంటలో ఐరిష్‌సముద్రంలో ప్రేలెను. నావకు నష్టముకలిగెను. ఎవరికిని అపాయము కలుగలేదు. నావికులు రక్షింపబడిరి. ఆనావ ఒడ్డుకు తీసుకొనిరాబడెను.

ఇటలీస్టీమరు మరొకనావతో డీకొనెను

లండను, జనవరి 17:—

ఒక ఇటాలియను స్టీమరు "పెర్గుడా" అను మరొక చిన్ననావతో డీకొనెను. ఈచిన్న నావ ఇటలీలోని జనీవాలో రిజిస్టరు చేయబడినది. ఈ నావలో 30 మంది నావికులు కలరు. వీరందరును రక్షింపబడిరి. వాల్మరు, రాస్సు గేటు, మార్గెటు లైఫ్‌బోట్లు వల్ల వారిని రక్షించెను. పెర్గుడా బాగా చెడిపోయి ఒడ్డుకు చేరినది. ఇటాలియనుస్టీమరుకొరకు వెతకితే అది ఏమైనదో కన్పించలేదు.

"ఆ రెండున్ కెర్కు" హాలండునావ

లిస్బను, జనవరి 17:—

కొలదిదినములక్రిందట హాలండులోని ఆంట్వర్పు రేవునుండి దక్షిణాఫ్రికాకు పోవుచున్న హాలండుదేశపు రహదారి నావ జర్మను జలాంతర్గామిచే ముంచబడెను. దానిలోని నావికులు 'పోలాబ్రాస్' అనుహాలండునావచేరక్షింపబడిరి పోర్చుగల్లులోని లిస్బనురేవులో దింపబడిరి. ఆనావలోని సరకు యుద్ధనిషిద్ధవ్యాపారపుసరకు అని ఆ జర్మను శ్రామికరంగం వారు తెలిపినదని క్రాసుగారనిరి. పెట్రోలియం ఇనుము, ప్రత్తి, రాగి, వుల్లు, నూనెలు, క్రొవ్వులు ఇంకా అనేక వస్తువులు తక్కువగానున్నవి. దేశమార్కెటుకంటె ఎసమతి మార్కెటు అవసరములకు ప్రాధాన్యము ఇవ్వబడినది. ఏలనగా, ఎసమతివ్యాపారం లేనిచో జర్మనీ తన్ను తానే ముట్టడించుకొనినదగును. ఈ ఎసమతిరంగంలోనే జర్మనీయొక్క పారిశ్రామిక ఆసౌకర్యము నిజంగా ప్రత్యక్షంగా కనబడగలదు. లోటుకు అనేకదృష్టాంతము లున్నవి. పైరులులేకుండా, కారులు, బైసికిళ్లను జర్మనీ ఎసమతిచేయ ప్రయత్నించుచున్నది. చాలాకాలమునుండి తగరం, రాగి, మొదలగు ఇనుముకాని వస్తువులన్నిటయూ రయినవస్తువులను, కొనేవారు ముడివస్తువులు సరఫరాచేస్తేనే తప్ప ఎసమతి చేయడానికి నిరాకరించుచున్నది. ముడి వస్తువులు లేక అనేక ఉక్కు పరిశ్రమాగారములు తాత్కాలికంగా పని ఆపవలసివచ్చును. ముడివస్తువులు లేనందున రబ్బరుచేసే అనేక ఫ్యాక్టరీలు మూసివేయబడుచున్నవి. ఇకరములు శక్తికంటె తక్కువపని చేస్తున్నవి. తిదితరములు తక్కువగా నున్నవి. ఉదాహరణకు, మరలు, అప్ హోల్స్టరీలేకు, హాలండుకు పంపవలసిన కొన్ని ఎసమతులు ఆలసింపబడినవి. బట్టల పరిశ్రమస్థితి క్లిష్టంగా నున్నది.

నిషిద్ధ కంట్రోలు

బ్రిటిషు కాంట్రాబాండు కంట్రోలు సరిగా పనిచేస్తున్నదా అనేప్రశ్నకు జవాబిస్తూ, జర్మనులు తప్పించుకొనుటలో పిల్లులాంటివారు, అయినను బ్రిటిషువల గట్టిగా లాగివేయబడియున్నదని క్రాసుగారనిరి. నాలుగున్నరమాసముల యుద్ధంతర్వాత, కంట్రోలునుండి తప్పించుకొన్నవి ఎమంత ముఖ్యమైనవి కావు. ఆ యుద్ధంద్వారా దెబ్బతీయగల జర్మను దిసమాతులు యావత్తూ నిలుపబడినవి. జర్మనీ తనయుద్ధప్రయత్నము ఇకమీాద సాగింపవీలులేనట్లుగా జర్మనీ ఆర్థిక జీవితమునకు ఊపిరిలేకుండ మనము చేయగలదినము మనము ఎదురుచూడవచ్చును. ఆ విధంగా అంత్యనిర్ణయదినమును మనము మరింత దగ్గర చేసి, మన ప్రజల జీవితములను కాపాడగలమని మనము నమ్ముచున్నాము.

అమెరికానుండి ఫ్రాన్సు, ఇంగ్లాండుకు విమానాల దిగుమతి

8 వేల విమానాలు త్వరగా కావలెను

వాషింగుటను, జనవరి 18:—

8 వేల విమానాలు అంతకంటే ఎక్కువగా విమానాలు ఇంజనులు త్వరగా ఫ్రాన్సు ఇంగ్లాండుకు త్వరగా దిగుమతి కావలెనని అమెరికాకు ఫ్రాన్సు ఇంగ్లాండులు తెలియజేసెను.

ప్రస్తుతం కొన్ని విమానములకే ఫ్రాన్సు ఇంగ్లాండులు అమెరికాకు ఆర్డరు యిచ్చియున్నవి. కాని ఇంతకు 3 రెట్లుగా క్రొత్తి ఆర్డరులను యిచ్చుటకు ఫ్రాన్సుఇంగ్లాండులు ఆలోచించుచున్నవి. కనుక వీనిని తయారుచేసి సప్లయిచేయుటవిషయమై అమెరికా ప్రెసిడెంటగు రూజువెల్టుగారు తమ సైనికమంత్రులతోను ఖజానామంత్రితోను కలిసి చర్చించిరి.

(రూటరు)

బెంగాల్ హిందూసభ

కౌన్సిల్ ఎన్నికలలో పాల్గొనుటకు నిర్ణయము

కలకత్తా, జనవరి 17:—

బెంగాల్ హిందూసభ కార్యవర్గము డా. ఎస్. పి. ముఖర్జీగారి అధ్యక్షతన జరిగెను. రాబోవు బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికలకు సభ పక్షమున అభ్యర్థులను నిలుపుటకు సభవారు తీర్మానించిరి. అభ్యర్థులను నియోగించుటకు సభవారు స్పెషల్ సబ్‌కమిటీని నియమించిరి. (అ. ప్రె.)

ఖద్దరు ముఖ్యావసరము

జవహరలాలుగారి హెచ్చరిక

లక్నో, జనవరి 17:—

"ఇప్పుడు యూరపులో యుద్ధం జరుగుతూ వున్నందున బ్రిటను మొదలైన దేశాలనుంచి మన దేశానికి సీమగుడ్డలు రావడానికి వీలుండదు. అందువల్ల ఇండియాలో దేశీయమిల్లుబట్టల ధర చాలా అధికమవుతుంది. కాబట్టి దేశంలో ఖద్దరు బట్టలను మిక్కిలి హెచ్చుగా తయారుచెయ్యాలి. ప్రజలందరూ ఖద్దరు బట్టలనే నడుతూ వుండాలి ఈ లాగు చెయ్యకపోతే సామాన్యప్రజలకు అత్యధికమైన కష్టమున్నూ భారత మిల్లుల యజమానులకు అత్యధికమైన లాభమున్నూ కలుగుతాయి. కాంగ్రెసు వర్కరులు యీ సంగతిని ప్రజలకందరికీ స్పష్టంగా తెలియజేయాలి. దేశంలో ఖద్దరు బట్టలను మిక్కిలి హెచ్చుగా తయారుచేస్తే సామాన్యప్రజలకు ఆదాయం అధికమవుతుంది. మిల్లుబట్టల ధరలను హెచ్చించడానికి వీలుండదు. సామాన్యప్రజలలో వినయవిధేయతలు కూడా చాలా అధికమవుతాయి." అని సంయుక్త రాష్ట్రాల రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు రాష్ట్రంలో అన్ని కాంగ్రెసు సంఘాలకు సర్కులరులను పంపారు ఖద్దరు కార్యక్రమమును సిద్ధపరచి రాష్ట్రీయ కాంగ్రెసు సంఘంవారికి పంపడానికి ఒక వుపసంఘమును కూడా యేర్పరిచారు.

(అ. ప్రె.)

స్వాతంత్ర్య దినం

ఖద్దరు పరతును గురించి బెంగాలు నాయకుల ప్రకటన

కలకత్తా, జనవరి 17:—

రాష్ట్రానికి ఖద్దరుకు సంబంధించిన పరతు స్వాతంత్ర్యదినప్రమాణంలో వుండడానికి దేశంలో కాంగ్రెసు వారిలో చాలా మంది ముఖ్యంగా వామపక్షంవారు అంగీకరించడంలేదు. ఈ పరతువల్ల సామ్రాజ్య వాదానికి ప్రతికూలురుగా వున్న భారతీయులలో ఐకమత్యం కలగడానికి అత్యంతరం ఏర్పడుతుంది. ఈపరిమతు వుండకూడదని నిర్ణయించిన కాంగ్రెసు సంఘాలవారు సభలలో దీనిని చదవకం మానెయ్యవలెను. ఇది వుండితీరాలని కొందరు పట్టుబట్టితే దాని కిష్టంలేనివారు సభలలో అల్లరి చెయ్యగూడదు. దేశీయులందరూ ఆనాడు సభలలో ఏకగ్రీవంగా పూర్ణ స్వరాజ్యమును కోరాలి.-అని బంకిం ముఖర్జీ, ముజఫరు అహరు (బెంగాలు రైతు సంఘం అధ్యక్షులు) సోమనాథలాహిరీగార్లు ప్రకటించారు. (అ. ప్రె.)

450 మంది విద్యార్థులు నమ్మెకట్టుట

రాయపూరు, జనవరి 18:—

రాయపూరులో లారీ మ్యునిసిపలు హైస్కూలులో 450 మంది విద్యార్థులు నమ్మెకట్టారు. వీరిలో చాలామంది నిరాహారదీక్షను పూనుతున్నారు. ఈవాళ 26 మంది పాఠశాలకు యెదురుసుండా తిండితినకుండా పడుకునివున్నారు. మండల కాంగ్రెసు సంఘాధ్యక్షులు నేటినేవాదాను డాగాగారు మొదలైనవారు డిప్యూటీ కమీషనరుతో మాట్లాడారు. సమాధానమేమీ కుదరలేదు. మీరు పాఠశాలవద్ద వుండగూడదు. మీరు వెంటనే స్కూలులు రాకపోతే మీపేరులు తొలగించబడును. మీరు వెళ్లిపోకపోతే పోలీసువారిని కావలివుంచుతాము. అని మ్యునిసిపలు కమిటీ అధికారి అచ్యుతోటీసులను విద్యార్థులకు పంపాడు. శుక్రవారం నాడు వుదయం మేము పాఠశాలకు తప్పకుండా వెళతామని ముస్లిం విద్యార్థులు హిందూ విద్యార్థులతో చెప్పారు. (అ. ప్రె.)

సరిహద్దుజాతులపై చర్య

సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వంవారి ఏర్పాట్లు

బన్నూ, జనవరి 17:—

అవసరమనుచో, అహ్మద్‌జాయి అను సరిహద్దుజాతివారిని బ్రిటిషిండియాలోని సరిహద్దు రాష్ట్రములో అడుగుపెట్టకుండ ఉత్తర్వు చేయుటకును, రాష్ట్రములోనున్న సరిహద్దు జాతులు, రాష్ట్రమున కవతలనున్న సరిహద్దు జాతులతో సంబంధము పెట్టుకొనకుండ శాసించుటకును సరిహద్దు రాష్ట్ర గవర్నరుగారు బన్నూ డెప్యూటీ కమీషనరుగారి కధికార మిచ్చిరి. బన్నూటోచీ బన్నూకోహాట్ రోడ్లమీాద రాత్రి ఆయుధములు ధరించి నడువగూడదని నిషేధించుటకుకూడ అధికార మిచ్చిరి. ఫ్రాంటియర్ క్రైమ్యు రెగ్యులేషను శాసనంప్రకారం గవర్నరుగారిట్టి చర్యకై కోరిరి. సురాని ప్రవేశములోనుండు వారిని సత్వర వర్తనకు గాను బ్రూచీకోరు అధికారము సూపరింటెండెంటు డెప్యూటీకమీషనరుగారి కోసగబడెను.

పెషావరు కోహాటురోడ్డులో ముసుగువేసుకొన్న కొందరు దోపిడిగాండ్రు గ్రామస్థులు ప్రయాణము చేయుచున్న బండిని ఆపి వారివద్దనుండి రివాల్వరును దోచుకొనిరి. (అ. ప్రె.)

450 మంది విద్యార్థులు నమ్మెకట్టుట

రాయపూరు, జనవరి 18:—

రాయపూరులో లారీ మ్యునిసిపలు హైస్కూలులో 450 మంది విద్యార్థులు నమ్మెకట్టారు. వీరిలో చాలామంది నిరాహారదీక్షను పూనుతున్నారు. ఈవాళ 26 మంది పాఠశాలకు యెదురుసుండా తిండితినకుండా పడుకునివున్నారు. మండల కాంగ్రెసు సంఘాధ్యక్షులు నేటినేవాదాను డాగాగారు మొదలైనవారు డిప్యూటీ కమీషనరుతో మాట్లాడారు. సమాధానమేమీ కుదరలేదు. మీరు పాఠశాలవద్ద వుండగూడదు. మీరు వెంటనే స్కూలులు రాకపోతే మీపేరులు తొలగించబడును. మీరు వెళ్లిపోకపోతే పోలీసువారిని కావలివుంచుతాము. అని మ్యునిసిపలు కమిటీ అధికారి అచ్యుతోటీసులను విద్యార్థులకు పంపాడు. శుక్రవారం నాడు వుదయం మేము పాఠశాలకు తప్పకుండా వెళతామని ముస్లిం విద్యార్థులు హిందూ విద్యార్థులతో చెప్పారు. (అ. ప్రె.)



నీటిపైనను ఆకాశముపైనను గూడ ప్రయాణంచేయగల బ్రిటీషు విమాన దళమునందలి జలవిమానములు. రాత్రింబవళ్లు బ్రిటీషు సముద్రతీరములనంతటను గస్తీ తిరుగుచు కాపలాకాయుచుండును. వానిలో ఈ విమానం ఇపుడే గస్తీకి ప్రయాణమై పోవుచున్నది.



బ్రిటిషుతీరమున రాత్రి గస్తీకి ప్రయాణమై పోవుచున్న బ్రిటిషుబాంబరు విమానములు.



ఒక్కొక్కటిగా ప్రయాణంచేస్తే శత్రుభయం. అందుచే ఉత్తరసముద్రములో బ్రిటిషువారు తమ వర్తకనౌకలను జట్టుజట్లుగా, యుద్ధనౌకల సహాయంతో ప్రయాణం చేస్తున్నారు.

ఫిన్లాండుయుద్ధం

తూర్పురంగమున ఫిన్లాండు విజయము

రషియావిమానము పట్టువడుట

చలివల్ల యుద్ధకార్యమునకు అభ్యంతరము

హెలిసింకి, జనవరి 17:—

తూర్పురంగమున లడోగసరస్సునకు ఉత్తరమున నున్న కిటీలనగారప్రాంత్యమున మూడుదినములు యుద్ధము జరిగినపిమ్మట ఫిన్‌లండు సేనలకు గొప్పవిజయము కలిగినదని వార్త వచ్చినది. రషియాసేనలు ఆయుధసామగ్రిని ఆహారపదార్థములను వదలివైచి చెదరి పారిపోయినవి. 29 టాంకీలు పెక్కుతుపాకులు ఫిన్‌లండుసేనల వశమైనవి.

సల్లారంగమున మూడుప్రదేశములందు రషియాసేనలు ఫిన్‌లండుసేనల నెదిరించిపోరాడుచున్నవి. కాని ఈ మూడుప్రదేశములలోను రషియాసేనల కేట్టివిజయము కలుగలేదు. కొన్నిదినములక్రితము రషియావారు స్వాధీనపరచుకొనిన కుర్సునగరము మరల ఫిన్‌లండుసేనలస్వాధీనమైనది. దక్షిణమున నరవిటావరప్రాంతమునమాత్రము రషియాసేనలు విజయముగాంచినవనియు ఫిన్‌లండుసేనలు వెనుకకుపెట్టబడినవనియు వార్త వచ్చినది.

ఫిన్లాండుసైనికుల యుద్ధతంత్రము

హెలిసింకి, జనవరి 17:—

ఆకస్మాత్తుగ రషియాసేనలను వెనుకవైపు నుండి ప్రక్కలనుండి ఎదిరించుచు వారిస్థయిర్యమును ఫిన్‌లాండుసైనికులు చెదరగొట్టుచున్నారు. ఈ సందర్భములందు ఫిన్లాండు సైనికులు నిరుపమానమగు ధైర్యసాహసములను ప్రకటించుచున్నారు. ఒక ఫిన్లాండు సైనికుడు హఠాత్తుగ రషియాటాంకిపైకి దుముకి ఒక పెద్దగదతో తుపాకితోటాను కొట్టి దానిని వంచివైచెను. దానితో టాంకి నిరుపయోగమయ్యెను.

రషియావిమానము పట్టువడుట

హెలిసింకి, జనవరి 17: —

మూడురషియావిమానములు ఫిన్లాండు దాటి స్వీడను రాజ్యభాగము ప్రవేశించి ఫిన్లాండు సరిహద్దులకు 60 మైళ్ల దూరమునున్న లవియా అను స్వీడనుగ్రామముపై బాంబులు వేసిరి. ఈ విమానములు తిరిగి వచ్చునప్పుడు ఫిన్లండు సైనికులు బీటిపై తుపాకి సుండ్లు ప్రేల్చిరి. రెండు విమానములు తప్పించుకొనిపోయెను గాని మూడవ విమానము ఫిన్లండు సైనికుల స్వాధీన మయ్యెను. ఈ విమానము ఏమాత్రము చెడలేదు. యుద్ధకార్యమున కుపయోగించుకొనుటకు వీలుగ నున్నది. విమానమునందలి వారు ఖైదు చేయబడిరి.

చలిబాధ

మాస్కో, జనవరి 17:—

ఫిన్లండులో చలిబాధ అధికమగుటచే యుద్ధకార్యమునకు అవరోధ మేర్పడుచున్నది. రషియా సైనికులు పెక్కుమంది చలివల్ల మరణించుచున్నారు. కొన్ని యుద్ధరంగములందు ఆహార పదార్థములు లేనందున రషియాసేనలు ఇబ్బందిపాలగుచున్నవనియు తమశత్రులను చంపి ఆమాంసమును సైనికులు తినుచున్నారనియు వార్తలు వచ్చినవి.

డెన్మార్కు రాకుమారుని ప్రకటన

పారిస్, జనవరి 17:—

డెన్మార్కు రాజవంశమునకు చేరిన ఆది రాకుమారుడు ఫిన్లండుసేనలో చేర సంసిద్ధతి ప్రకటించెనని ఇటీవల ప్రకటించబడినవార్త నిరాధారమైనదని రాకుమారుడు తెలుపుచున్నాడు. ఫిన్‌లాండు ప్రజలపట్ల తనకు సంపూర్ణ సానుభూతి యున్నను, ప్రస్తుతము ఫ్రాన్సుసేనలో చేరియున్నందున తనఉద్యోగమును వదలుటకు వీలులేదని వీరు చెప్పిరి.

వార్సాలో అంటువ్యాధులు

బర్లిను, జనవరి 17:—

వార్సాలో అంటువ్యాధులు ప్రబలుచున్నవనియు ఇప్పటికి 7 లక్షలమందికి టీకాలువేయబడినవనియు వార్త వచ్చినది.

ఫిన్లాండుకు సహాయ మొసగుట

స్వీడను ప్రభుత్వపు విధానము

స్వీడను ప్రధాని ప్రకటన

స్టాకుహోం, జనవరి 17:—

నేటిశనివారము స్వీడను పార్లమెంటుసభలో విదేశాంగ వ్యవహారములపై జరిగిన చర్చ సందర్భమున స్వీడను ప్రధాని హాన్సనుగారు మాట్లాడుచు ఇట్లు చెప్పిరి:—

తమతాటస్థ్యమును స్వాతంత్ర్యమును సంరక్షించుకొన స్వీడను ప్రభుత్వమువారు దృఢసంకల్పము గావించుకొనియున్నారు. స్వీడనుతాటస్థ్యమును భంగపరచుటకై గావింపబడు ప్రయత్నములనుండి స్వీడను ప్రజలు అన్ని విధముల ప్రతిఘటింతురు. యుద్ధమునందు పాల్గొనుచున్న రాజ్యముల సేనలు స్వీడను రాజ్యభాగములోనికి ప్రవేశించుట స్వీడను రాజ్యములో కొన్నిప్రదేశములందు సైనిక కేంద్రముల శేర్పరచుకొనుట స్వీడను తాటస్థ్యమును భంగపరచుట యగును. ఇందులకు స్వీడనుప్రభుత్వమువా రెన్నటికి సమ్మతింపరు.

ఫిన్‌లాండుకు సహాయము

ఫిన్‌లాండు విషయమయి స్వీడను ప్రజలకు సంపూర్ణమగు సానుభూతి యున్నను, యుద్ధమున ప్రత్యక్షసంబంధ మేర్పడనివిధమున స్వీడనుప్రభుత్వమువారు ప్రవర్తింపవలసియున్నది. ఫిన్లాండు విషయమున అనుసరింపవలసిన విధానము గురించి ఇతరుల ఉత్తరులు ఎంతమాత్రము పాటింపబడవు. అన్నివిషయములగురించి ఆలోచించి ఉత్తరరాజ్యముల క్షేమమునకు అనుసరణమగు విధానమును స్వీడను అనుసరించును ఉత్తరరాజ్యముల స్వాతంత్ర్యమును తాటస్థ్యమును సంరక్షించు విషయమై స్వీడను ప్రభుత్వమువారు యితరచిన్న రాజ్యములతో సంప్రదింపులు జరుపుచున్నారు. ఫిన్లండుయుద్ధమున తోడ్పడవలసిన బాధ్యత స్వీడనుకు లేదుగాని ఉత్తరరాజ్యములలో ఒకటగు ఫిన్లండు పట్ల జరుపబడిన దౌర్జన్యమువల్ల ఫిన్లండుకు తోడ్పడుట అవసరమగుచున్నది. దీనివల్లరష్యాను ఫిన్లండు ద్వేషించుచున్నదని చెప్పుటకు వీలులేదు.

విదేశాంగమంత్రి ప్రకటన

స్వీడను విదేశాంగమంత్రి గంతరుగారు మాట్లాడుచు ఫిన్లండుకు అన్నివిధముల సహాయపడుటయే స్వీడనుప్రభుత్వమువారి విధాన మైనను, తటస్థవిధానమును భంగపరచునట్టి కార్యములను స్వీడను ప్రభుత్వమువారు జరుపజాలరనియు అందుచే తలచినంత సహాయము ఫిన్లండుకు అందజేయ వీలుచేయ లేకున్నదనియు చెప్పిరి.

రుమేనియా సంరక్షణపు టేర్పాటులు

సరిహద్దులవద్ద దుర్భేద్యములగు కోటల శ్రేణి

లండను, జనవరి 17:—

ఫ్రాన్సువారు తమ సరిహద్దులవద్ద నిర్మించుకొనిన మాగినాటులైను వలెనే రుమేనియావారు కూడ తమ సరిహద్దులవద్ద దుర్భేద్యమగు కోటల శ్రేణిని నిర్మించుకొనుచున్నారు. రుటెస్‌నదినుండి టెస్ అనే డేనియూబీగున నల్లసముద్రమువరకు ఒక శ్రేణి నిర్మింపబడుచున్నది. అవసరమైనచో నదులగట్టులు తెగకొట్టి శత్రుసేనలు ప్రవేశించుటకు వీలులేనివిధమున ప్రదేశమునంతయు జలమయ మొనర్చుటకు తగు ఏర్పాటులు గావింపబడుచున్నవి. కెరాలు రాజుగారి ఉత్తరువుల ననుసరించి 1938 సంవత్సరము సెప్టంబరునెలలో ఈపని ప్రారంభింపబడినది.

సింగపూరులో కలాసీల్ఖ సమ్మెలు

సింగపూరు, జనవరి 17:—

సింగపూరులో కలాసీలు ఎక్కువ జీతములను కోరుచు సమ్మెలు జరుపుచున్నారు. ఈసమ్మెలవల్ల నావల రాకపోకలకు అభ్యంతర మేర్పడుచున్నదనియు డిఫెన్సు లేనులేమన్నుల ననుసరించి సమ్మె జరుపువారిపై చర్యతీసికోబడునని హెచ్చరిక తెలుపుచు గవర్నరుగారొక ప్రకటన గావించిరి.

పశ్చిమరంగం

జర్మను సరిహద్దుల బందోబస్తులు

శీతల వాయువులవలన నదులన్నియు గడ్డకట్టుట

అమెరికానుండి ఇంగ్లాండుకు విమానములు

ఆంస్టర్డం, జనవరి 17:—

జర్మనీ సరిహద్దులవద్ద నీరంతయు గడ్డకట్టియున్నది. నదులన్నియు ఘనీభవించియున్నవి. ఈలోగా జర్మనులు తమ సరిహద్దుల నన్నింటిని ముండ్లతీగెల కంచెలతో బందోబస్తు చేయుచున్నారు. జర్మనీకిన్ని హాలండుకున్ను మధ్యభాగాన స్మోగెర్‌బ్లాక్ అను నొక చిన్నపల్లెలేదు. ఆపల్లెలోని ఒకవీధిలో సగంభాగం జర్మనీలో చేరియున్నది. మిగిలిన సగంభాగం హాలండుదేశములో చేరియున్నది. ఈ వీధికి మధ్యగా జర్మనులు ముండ్లతీగెలను బిగించుచున్నారు. ఒక చోట ఒక హోటలుతాలూకు పెరటితోటలో గూడా జర్మను సరిహద్దును సరిగా కొత్త కొలిచి ఇనుప ముండ్లతీగెలను బిగించిరి. ఈ ముండ్లతీగెలు చాలా ఎత్తుగా దట్టంగా బిగింపబడుచున్నవి. కొన్నిచోట్ల యీ ముండ్లతీగెలను ఎవరును దాటిపోకుండా ఆ తీగెలలోనుండి విద్యుచ్ఛక్తి ప్రవహింపజేయబడుచున్నది. జర్మనీసరిహద్దులను దాటి ఎవరైనను బయటకు పోవలెనన్నను, బయటినుండి జర్మనీలోనికి ఎవరైనను ప్రవేశింపవలెనన్నను కొన్నిచోట్లమాత్రమే ప్రవేశమార్గములు ఏర్పాటుచేయబడినవి. ఆప్రవేశమార్గములసుంకా వచ్చుటకు పోవుటకు అనుమతి లభించడం కష్టము. జర్మనీలో జరుగుచున్న ఏర్పాటులను ఇతరు లెవరును చూడకుండునట్లుగా గూఢచారులకును, ప్రచ్ఛన్నులకును ప్రవేశావకాశములు లేకుండా యీ బందోబస్తులు చేయబడుచున్నవి.

చలి అమితం: విమానసంచలనం లేదు

ప్యారిసు, జనవరి 17:—

పశ్చిమరంగంలో చలి అమితంగా ఉంది. మంచు అమితంగా కురియుచుండుటవల్ల విమాన సంచలనం చాలా తగ్గినది.

బ్రిటిషు సోల్జరులకు సెలవు

లండను, జనవరి 17:—

పశ్చిమరంగంలోని బ్రిటిష్ సోల్జరు లెవరైనను ఇంగ్లాండుకు పోయిరావలెనంటే కొలది దినముల సెలవు యివ్వబడుచున్నది. దీనినిబట్టి చూడగా పశ్చిమరంగంలో జర్మనుల దండయాత్రభయము కొంచెంతగ్గినది. బ్రిటిష్ వైమానికులకుకూడా ఇంగ్లాండు పోయివచ్చుటకు సెలవు యిచ్చుట తిరిగి సాగింపబడినది.

అమెరికను విమానముల దిగుమతి

న్యూయార్కు, జనవరి 17:—

అమెరికనువిమానములు ఇంగ్లాండుకు అధిక సంఖ్యాకముగా దిగుమతియగుచున్నవి. జర్మనీయొక్క విమానదళమునకన్న ఎక్కువ బలమైన, ఎక్కువ సమర్థమైన విమానదళము మిత్రమండలికి ఏర్పడగలదు. జర్మనీని ఓడించుటకు తగిన విమానములు అమెరికాలో తయారగుచున్నవి. ఈసంగతని హిట్లరు గమనించుటలేదు.

చైనా సైనికులలో అంతఃకలహములు సర్దుటకు

చియాంగు సేనాని ప్రయత్నం

హాంగుహే, జనవరి 17:—

ఉత్తరచైనాలో జనరలు యెనుషిహానుగారి క్రిందయున్న 260 వేల సైనికులలో అంతఃకలహము లుదయించినవని వార్తవచ్చినది. కమ్యూనిస్టు పక్షమునకుచెందిన సైనికులకును, పాత సైనికులకును విభేదము లేర్పడినవి. మార్షలు చియాంగుకైషేకుగారు ఈ వివాదమును సర్దు ప్రయత్నించుచున్నారు. త్వరలో ఈ విభేదములు సమసిపోకున్న ఇతర ప్రాంతములందలి కమ్యూనిస్టుసేనలు కూడ ఈ వివాదమున తోడ్పడు కలుగజేసికొనవచ్చునని యు అందుచే నిలిచియుద్ధము ఏర్పడవచ్చునని యు ఇచ్చటి ప్రముఖులు అభిప్రాయపడుచున్నారు.

బ్రిటిషు ప్రభుత్వంవారి క్రొత్తఋణము

లండను, జనవరి 17:—

1840-44 సం॥లలో తీర్మానింపబడిన నూటికి 4½ వడ్డీరేటుగల ఇంగ్లండుప్రభుత్వపు ఋణపత్రముల బాపతు రొక్కము 1-7-40 తేదినాటికి యిచ్చివేయబడునని నేటిరాత్రి లండనుగెజెటులో ప్రకటింపబడెను. ఈ సర్కారుపత్రములకు వడ్డీరేటు హెచ్చుగా నున్నందున ఈ పత్రములకు రొక్కమును ఇంగ్లండుప్రభుత్వమువారు యిచ్చివేయుటకును లేదా, యీ బాండులకు బదులుగా నూటికి 2 చొ॥ వడ్డీరేటుగల 1-7-45 తేదీకి తీర్మానం చేయబడగల కొత్త ఋణపత్రములను యిచ్చుటకును గవర్నమెంటువారు నిశ్చయించిరి. ఈ క్రొత్త ఋణపత్రముల తాలూకు రొక్కమును 1-7-43 నాటికి కూడా గవర్నమెంటువారు యిచ్చివేయుటకు అధికారావకాశములను కలిగియుందురు. ప్రస్తుతం అమలులోనున్న 4½ వడ్డీరేటు ఋణపత్రములను వదలుకొనే వారికి నూటికి నూరు విలువగల (అనగా సమాన విలువగల) క్రొత్త ఋణపత్రము లివ్వబడును. లేదా, యీ 4½ వడ్డీగల పత్రములకు రొక్కం కావలెనంటే రొక్కంకూడా యివ్వబడును. కాని యీ రొక్కమును తిరిగి గవర్నమెంటువారికే అప్పు యిచ్చుటకు జనులు తీసికొనవలెనని నేడు సర్ జాన్ సైమను గారు కామన్సుసభలో ప్రకటించిరి. పైజెప్పిన 4½ వడ్డీపత్రములను నిర్ణీతమైన తేదీనాటికి రొక్కము కావలసిన వారు రొక్కమును తీసికొననియెడల ఆ తేదికి పిమ్మట సదరు బాండులకు రొక్కం యివ్వబడదనియు, వాటికి బదులుగా తక్కువ వడ్డీరేటు గల క్రొత్త పత్రములు మాత్రమే యివ్వబడుననియు నిబంధించును ఒక చట్టము శాసింపబడును. (రూటరు)

బ్రిటిషు ఎగుమతి దిగుమతులు

ఇంగ్లండులో ఎగుమతులు దిగుమతులు తగ్గెను

లండను, జనవరి 17:—

ఇంగ్లండులో 1938 సం॥లోనికన్న 1939 దినుసులు 236లక్షల పౌనుల కిమ్మతువరకు తగ్గెను. అనగా నూటికి 4 చొ॥ తగ్గెను.

ఎగుమతులు 319 పౌనులు కిమ్మతువరకు తగ్గెను. అనగా నూటికి 7 చొ॥ తగ్గెను.

1939 సం॥ ముగిసినతోడనే, ఎగుమతులకంటె దిగుమతులు హెచ్చి 2010 లక్షల పౌనులవరకు ఇంగ్లండుకు ప్రతికూలంగా వ్యాపారం జరిగినది. 1938 సం॥లో 3870 లక్షల పౌనులవరకు ప్రతికూలవ్యాపారం జరిగెను. (రూటరు)

"నాజీ దౌర్జన్యం పోతే చాలదు"

కాంటర్బరీ ఆర్చిబిషప్పుగారి ప్రసంగం

లండను, జనవరి 17:—

కాంటర్బరీ ఆర్చి బిషప్పుగారు ఒక కాన్వొకేషను సభలో ఉపన్యసించుచు ఇట్లుచెప్పిరి:—

నాజీ ప్రభుత్వపద్ధతి స్వతంత్రసిద్ధముగా దుర్మార్గమైనదని మనము నిందించినందుకు కొందరు ఆక్షేపించుచున్నారు. నిర్బంధ ప్రవాసములను జర్మనీలో ఏర్పాటుచేసి జనాన్ని హింసిస్తున్నారు. యూదులను క్రూరంగా బహిష్కరించారు. సముద్రమార్గములమీద తిరిగే నావలను క్రూరంగా ముంచివేయుచున్నారు. బలహీనమైన చిన్నరాజ్యాలను తమకు బానిసలుగాచేయుచున్నారు. ఇటువంటి నాజీదౌర్జన్యములను తొలగించినంతమాత్రము చేత అది చాలదు. నాజీ ప్రభుత్వపద్ధతియే తొలగిపోవలెను.

ఇప్పుడీయుద్ధం మూలంగా ఏనాగరికతను ధ్వంసం చేయుచున్నామో అంతకంటె మంచి నాగరికత యుద్ధానంతరం ఏర్పడవలెను.

(రూటరు)

రషియాలో చలిబాధ

మాస్కో, జనవరి 17:—

మాస్కో ప్రాంతమున చలిబాధ విపరీతముగ నున్నది. ఈ ప్రాంతమునందలి పాఠశాలలన్నియు మూయబడినవి. ఎస్టోనియాలో కూడ చలి అధికముగ నున్నదనియు కడచిన 70 సంవత్సరములలో ఇంత చలిబాధ లేకుండెననియు తెలియుచున్నది.

బెల్జియం హాలండులలో భయము

కొంతవరకు తగ్గెను

24 గంటల గడువు

లండను, జనవరి 17:—

హాలండు బెల్జియం సరిహద్దులవద్ద క్రొత్తగా జరుగుచున్న సైనికసంచలనం ఏమియునులేదు. బెల్జియంమీదకు జర్మనుసేనలు దండెత్తివచ్చిన యెడల, బెల్జియమును రక్షించెదమని ఫ్రాన్సు ఇంగ్లాండులు ఇదివరలో గ్యారంటీ యిచ్చియుండెను. ఆ గ్యారంటీప్రకారంగా శరవేగంగా ఫ్రాన్సు ఇంగ్లాండులనుండి సైనిక సహాయం రాగలదు. 1914 సం॥లోవలె కౌలహరణము జరుగదు.

బ్రస్సెల్సు, జనవరి 17: —

ఇరొక 24 గంటలలో క్రొత్తవై పరీక్షయు లేవియు సంభవింపనియెడల ఇటీవల బెల్జియంలో సమావేశపరచబడిన సేనలు తిరిగి విడుదలచేయబడును.

హాలండువిమానము జర్మనీపై ఎగిరెను

13 1-40 తేదీని జర్మనీలోని నార్డ్లహారనువద్ద ఒక హాలండుదేశపు విమానం ఎగిరెనని జర్మని అధిక్షేపించెను. కాని యీ వార్త అసత్యమని హాలండుప్రభుత్వము ఖండించినప్పటికిని, తిరిగి నేడు జర్మనుప్రభుత్వం ఆ విషయము నే మరొకమారు నొక్కివక్కాణించి తిరిగి ప్రకటించెను. హాలండు ప్రభుత్వం జర్మను సరిహద్దులను స్పష్టముగా దాటి హద్దుమీరి ప్రవర్తించెననియు, ఆ విమానముయొక్క రంగును బట్టియు, గుర్తులనుబట్టియు అది హాలండు విమానమే యని స్పష్టముగా కన్పించెననియు జర్మను ప్రభుత్వం ఖండితముగా ప్రకటించెను.

(రూటరు)

అమెరికా ఆయుధసామగ్రి

775 లక్షల పౌనులు మంజూరు చేయబడెను

వాషింగటను, జనవరి 16:—

అమెరికా సం॥ రా॥ ప్రభుత్వం రాబోవు సంవత్సరంలో ఆయుధసామగ్రి నిర్మింపుటకు 775 లక్షల పౌనులను ఖర్చుచేయుటకు ఆమొత్తం మంజూరు చేయబడవలెనని ప్రెసిడెంటు రూజువెల్టుగారు అమెరికాపార్లమెంటువారిని కోరిరి.

(రూటరు)

జెకోస్లోవేకియాకు ఇంగ్లండు మంజూరుచేసిన ఋణము

35 లక్షల పౌనులు ఇంకను జెకోస్లోవేకియాకు చెల్లింపబడలేదు

లండను, జనవరి 17.—

గత సంవత్సరము బ్రిటిష్‌వారు జెకోస్లోవేకియాకు 60 లక్షల పౌనులు అప్పు యిచ్చుటకు ఆ మొత్తమును ప్రత్యేకించి యుంచిరి. ఆ మొత్తములో 35 లక్షల పౌనులు ఇంకను జెకోస్లోవేకియాకు చెల్లింపబడక మిగిలియున్నవి. జెకోస్లోవేకియానుండి పారిపోయి శరణాగతులయి వచ్చినవారికి క్రొత్త నివాసములను ఏర్పాటుచేయుటకు సహాయార్థముగా 40 లక్షల పౌనులను బ్రిటిషువారు దానము చేసిరి. కాని యీ మొత్తములో కూడ కొంత భాగము తలవనితలంపుగా మిగిలినది. పైజెప్పిన ఋణమొత్తంలో చెల్లింపబడక మిగిలిన 35 లక్ష పౌనులన్ను యీ 40 లక్షలలో మిలిగిన మొత్తమును కలిపి ఒక్కమొత్తముగా చేయబడి, జెకోస్లోవేకియాలోని బ్రిటిషు వర్తకులకు ఆసాములకు రావలసిన బాకీ మొత్తములు వసూలు కానందున అట్టి బ్రిటిషు ఆసాములకు చేరవలసిన బాకీ మొత్తములక్రింద వారికి యిచ్చివేయుటపై పై జెప్పిన 35 లక్షల పౌనులపై చిల్లర మొత్తము వినియోగింపబడును. ఈ విధంగా వినియోగింపబడవలెనని నిబంధించుచు ఒక చట్టము తయారు చేయబడెను. ఆ చట్టముయొక్క ప్రథమ ప్రతి పాదన నేడు కామన్సుసభలో జరిగెను.

(రూటరు)

ఇటలీ హెచ్చరిక

ఏ క్షణమున నైనా యుద్ధమునకు దిగవచ్చును

ఫాసిస్టు నాయకుని ప్రకటన

దీని భావమేమి

రోము, జనవరి 17:—

సీనరు ఫ్లారసిగారి స్థానమున ఫాసిస్టుపక్షపు కార్యదర్శిగ నియమింపబడిన సీనరు మూటిగారు రాష్ట్రీయుల ఫాసిస్టునాయకులసభలో ఉపన్యసించుచు ఇట్లుచెప్పిరి:—

ఫాసిస్టుపక్షపు కార్యదర్శి మారుటచే పక్షపు విధానముకూడ మారునని సీనరు తలవకూడదు. ప్రజాయుత్త పరిపాలనము, బోల్షివిక్కు విధానం ధనికుల ఆధిక్యతలను ప్రతిఘటించుని విషయమున ఫాసిస్టుప్రభుత్వమువారు విధానమునందెట్టిమార్పు కలుగదు.

ఇటలీ తాటస్థ్యము

ఇటలీ తాటస్థ్యము గురించి సీనరు మూటిగారిట్లు చెప్పిరి:—

ఐరోపాఖండమున జరుగుచున్న యుద్ధము సందర్భమున ఇటలీప్రభుత్వమువారు ఎల్లకాలము తటస్థముగనే యుండెదరని తలచుటకు వీలులేదు. ఏక్షణమునందైనను యుద్ధమునదిగి పోరాడవలసిన అవసర మేర్పడవచ్చును. ఇందులకు అంచుకు సిద్ధముగ నుండవలయునని హెచ్చరించుచున్నాను.

దీని భావ మేమి ?

రోము, జనవరి 17:—

విదేశాంగవ్యవహారముల విషయమున ఇటలీప్రభుత్వమువారు తమకుతోచిన విధానమునుసరించుటకు సంపూర్ణస్వాతంత్ర్యము గలవారై యున్నారని సీనరు మూటిగారి ప్రకటన వల్ల స్పష్టమగుచున్నదని ఇచ్చటి ప్రముఖులు అభిప్రాయము తెలుపుచున్నారు. ఇటీవల ఇటలీ మంత్రివర్గమున గావింపబడిన మార్పులవల్ల మిత్రమండలి విషయమున ఇటలీ ప్రభుత్వపు వైఖరి మారినట్లు తోచుచున్నదని బ్రిటను ఫ్రాన్సు పత్రికలు ప్రకటించిన సమర్థుల గురించి సీనరు మూటిగారు మాట్లాడుచు ప్రభుత్వవర్గమున గావింపబడిన మార్పులవల్ల ఫాసిస్టు విధానము మారినదని తలచుట కెతమాత్రము వీలులేదనిరి.

కెనడాలో వైమానిక శిక్షణము

వైమానికులు బ్రిటిషుసామ్రాజ్యావసరములకు సప్లయి చేయబడుదురు

12 కోట్ల పౌనులు ఖర్చు

లండను, జనవరి 17:—

బ్రిటిషు సామ్రాజ్యావసరములకై వైమానికులను తర్ఫీదుయతుచేసి సప్లయిచేయుటకు కెనడాలో 70 శిక్షణాలయములు ఏర్పాటు చేయబడెను. ఈ శిక్షణాలయములలో పని చేయుటకు 30 వేల మంది వైమానికులు పనిచేయవలెను. 2680 మంది విమానదళ సైనికోద్యోగు లుండవలెను. 5 వేల మంది సివిలు ఆఫీసర్లు కావలెను. ఇతర సిబ్బందీ వేయి మంది కావలెను. దీని కంతకును 12 కోట్ల పౌనులు ఖర్చు అగును. అని కెనడా ప్రభుత్వం అంచనా వేసెను. (రూటరు)

ఆస్ట్రేలియాలో విమానదళములు తయారగుచున్నవి

19 దళములు

జూనునెలకు తయారగును

మెల్బోర్ను, జనవరి 17:—

ఆస్ట్రేలియా దేశరక్షణార్థమై 19 వైమానిక దళములు జూనునెలాఖరుకు ఆస్ట్రేలియాలో తయారుకావలవు.

బ్రిటిషుసామ్రాజ్యావసరములకై ఆస్ట్రేలియాలో కొందరు వైమానికులు తర్ఫీయతుచేయబడుచున్నారు. ఈ సామ్రాజ్యవైమానికశిక్షణ విధానము యథావిధిగానే జరుగుచుండును. దీనితో సంబంధంలేకుండానే ప్రత్యేకంగా ఆస్ట్రేలియా రక్షణకొరకు 19 వైమానికదళములు తయారగును.

(రూటరు)

మదరాసు లెజిస్లేటివు కౌన్సిలు ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థులు

ఆంధ్రరాష్ట్ర కార్యసంఘ సూచన

బెజవాడ, జనవరి 18: —

పసుమర్తి వీరభద్రస్వామి (విశాఖపట్టణం), బిక్కని వీరాస్వామి (పూర్వగోదావరి), ఆత్మకూరి గోవిందాచారి (కృష్ణ). గొట్టిపాటి బ్రహ్మయ్య (కర్నూలు,) నలుగంటి శంకరరెడ్డి (కడప) డి. రామసుబ్బారెడ్డిగార్లను ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘంవారు మదరాసు లెజిస్లేటివు కౌన్సిలు ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులనుగా నిలిపారు. వీరిలో వీరభద్రస్వామిగారు ఇపుడు సభ్యులుగనున్నవారే. తూర్పుగోదావరిలో లక్కరాజు సుబ్బారావుగారి స్థానమునకు వీరాస్వామిగారును, పశ్చిమగోదావరిలో వి. గంగరాజుగారి స్థానమునకు గోవిందాచారిగారును, కృష్ణాజిల్లాలో కాశీనాథుని పూర్ణమల్లిఖార్జునుడుగారి స్థానమునకు గొట్టిపాటి బ్రహ్మయ్యగారును కడపలో వసంతరావుగారి స్థానమునకు డి. రామసుబ్బారెడ్డిగారును నిర్ణయింపబడిరి. కర్నూలుకు శంకరరెడ్డిగారిపు డున్న సభ్యుడే. (స్వ. వి.)

* *

కాంగ్రెసు సంఘాల ఎన్నికలలో పసుపురంగుపెట్టెలు పనికిరావు

తెనాలి, జనవరి 18:—

కాంగ్రెసు సంఘాల ఎన్నికలలో పసుపు రంగు పెట్టెలుపెట్టెలను వాడగూడదని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘంవారు ప్రకటించారు గనక తక్కిన రంగులు గలపెట్టెల నిమిత్తం వెంటనే వ్రాయవలెను. గుంటూరు మండల కాంగ్రెసు సంఘం ఎలెక్షను ఆఫీసరు వెలివోలు సీతారామయ్యగారు తెంతినిచ్చారు.

బెజవాడకు వ్యభిచార నిర్మూలన చట్టం

మదరాసు, జనవరి 17:—

బెజవాడ మునిసిపాలిటీ ప్రదేశమునకు ఫిబ్రవరి 1 వ తేదీనుండి వ్యభిచార నిర్మూలనచట్టం వర్తింపచేయబడునని ప్రభుత్వము ప్రకటించినది.

కరాచి మేయరు చెన్నపురికి వచ్చుట

మదరాసు, జనవరి 18:—

కరాచి మేయరు శ్రీ ఆస్. కే. సిద్ధ్వాగారు నిన్న సాయంత్రం బొంబాయి ఎక్స్ప్రెసులో చెన్నపురికి విచ్చేసిరి. మదరాసు కార్పొరేషను కమిషనరు, ఉద్యోగసులు సభ్యులువారికి స్వేషనులు స్వాగతమొసగిరి. జిల్లా కాంగ్రెసు సంఘ కార్యదర్శులు సభ్యులుహజారైనేషనుపు హాజరైరి మదరాసు మేయరు శ్రీ సత్యమూర్తిగారి ఆహ్వానముపై శ్రీ సిద్ధ్వాగారు చెన్నపురికి వచ్చిరి. వారు శ్రీ సత్యమూర్తిగారి అతిథులుగా రెండురోజులు చెన్నపురిలో నుందురు. వారు కార్పొరేషను సంస్థలను, మేయరు, కమిషనరులతో కలిసి మాటాడరు. రేపు శుక్రవారము సాయంకాలము గోఖలే హాలులో వారు ఉపన్యసించునట్లు ఏర్పడుచున్నది.

తమిళనాడు సమావేశం

శ్రీ అవినాశలింగం చెట్టియార్ అధ్యక్షత వహింతురు

మదరాసు, జనవరి 17:—

ఫిబ్రవరి 2, 3 తేదీలందు చెంగల్పట్టుజిల్లా అత్తూరు తమిళనాడు సమావేశమునకు శ్రీ టి. యస్. అవినాశలింగంచెట్టియార్ అధ్యక్షుడుగా తమిళనాడు వర్కింగుకమిటీచే ఎన్నుకోబడిరి.

తృతీయ చెన్నరాష్ట్రీయ హోమోపతి వైద్యుల సమావేశం

మదరాసు, జనవరి 18:—

తృతీయ చెన్నరాష్ట్రీయ హోమోపతి వైద్యులయు, అభిమానులయొక్కయు సమావేశము మదరాసులో జన 27, 28, తేదీలందు జరుగును. డాక్టరు యస్. యం. చౌకీగారు అధ్యక్షత వహింతురు.

సంఘసర్వసభ్య సమావేశం

చెన్నరాష్ట్రీయ హోమోపతి వైద్యసంఘము యొక్క వార్షికసర్వసభ్యసమావేశం ఈనెల 25 వ తేదీ సాయం 5-30 గం సెం 15వ లాయిడ్సురోడు నందు జరుగును.

రెండుపంచాయితీలు రద్దుచేయబడుట

మదరాసు, జనవరి 17:—

బళ్లారి జిల్లాలో కోటలం పంచాయితీబోర్డు, కల్లుడైకుర్చి పంచాయితీబోర్డులు తమ బాధ్యతలను సరిగా నిర్వహించకపోవుట వల్ల ఒకసంవత్సరకాలమువరకు వాటిని రద్దు చేయుచూ గవర్నరుగారు ఉత్తరువు జేసిరి.

రసికరంజనీసభ

మైలాపూరు రసికరంజనీసభ యందు 21 తేదీ ఆదివారం సాయంత్రం 4-15 గం॥కెమ్మంగుడి శ్రీనివాసయ్యరుగారి గాత్రపాఠయున్నూ చౌడయ్యగారిఫిడేలు, మణిఅయ్యరు మృదంగం వాటుకచ్చేరి జరుగును.

వీథిదీపముల విద్యుచ్ఛక్తి సప్లయిరేటు

తగ్గించుటకు యం. ఇ. యస్. సి. నిరాకరించుట

మదరాసు, జనవరి 1:—

చెన్నపురము వీధుల దీపములకు వలయు విద్యుచ్ఛక్తిని కార్పొరేషనుకు సప్లయి చేయుటయందు ఛార్జి చేయబడు రేటును తగ్గించుటకు వీలులేదని మదరాసు ఎలెక్ట్రికు సప్లయి కార్పొరేషను ప్రభుత్వమునకు లేఖలో దెలిపినది. వీధి దీపములకును పంపింగ్ ఆపరేషన్లకును ఒకే కరెంటు సప్లయిచేయుచుండుట బట్టి రేటు తగ్గించుటకు సాధ్యముకాదని కారణము దెలుపబడెను. వీధుల దీపాలకు మాత్రమే సప్లయి చేసే వీలుండేయెడల రేటు తగ్గించుటకు సాధ్యము కావచ్చెడిది. మదరాసు ప్రభుత్వమువారు కార్పొరేషనుకు విద్యుచ్ఛక్తి కంపెనీ లేఖలో అభిప్రాయము. తెలియపరుస్తూ విద్యుచ్ఛక్తి చట్టం ప్రాకారం వీధి దీపాల విద్యుచ్ఛక్తిరేటు మార్చుకొనుటకు మాత్రమే వీలున్నదనియు యీ రేటులో ఏదేని మార్పుకావలసినయెడల వీధి దీపాలకు పంపింగు కార్యాలకు కలిపి ఛార్జిచేయబడుచున్న రేట్లవల్ల ప్రస్తుత లాభము కార్పొరేషను గోల్పోవలసి యుండునని యు తెలుపబడెను. వీధి దీపాలను నీటి సప్లయిని తక్కువ చేయబడియుండే యీసమయమున రేట్ల మార్చుటవల్ల కార్పొరేషనుకు లాభము చేకూరుననుట సందేహాస్పదము

ఈ విషయమును మన్యవర్తిత్వ పరిష్కారమునకు యింకా పెట్టవలెనాయని ప్రభుత్వము కార్పొరేషనును కోరుచున్నది.

బహిరంగసభ

రేపు 19 వ తేదీ సాయం 5-30 గం తిరువత్తియూరు హైరోడు నెం 474 బహిరంగసభ జరుపబడును. ఆర్యసమాజపు పండితుడు గూర్చి పండిత ధర్మదేవ, పండిత జి. కన్నయ్య, పండిత ఏ. సోమనాథరావు శర్మగార్లు ఉపన్యసింతురు.

చెన్నరాష్ట్రీయ ముస్లిములీగు టర్కీ బాధితుల సహాయ నిధి

మదరాసు, జనవరి 18:—

పైనిధి అధ్యక్షుడిట్లు విన్నవించుచున్నాడు.- చెన్నరాష్ట్రీయ ముస్లిములీగు టర్కీ బాధితుల సహాయ నిధికి ధనము ప్రోగుచేయుటకు వ్యవధి బక్రీద్ పండుగయగు జనవరి 21 తేదీవరకు పొడిగింపబడెనని యు, వాలంటీర్లు వసూళ్లకు వెళ్లగలరని యు, స్రుబొదార్యముగా సహాయపడవలెనని యు పైనిధి అధ్యక్షులు మౌల్వి సయ్యద్ మూర్తుజా సాహెబు యం. యల్. ఏ. (కేంద్ర) గారు కోరుచున్నారు.

సాంకేతిక తంతివార్తలు

మదరాసు, జనవరి 17:—

జెన్మార్కుకు పంపబడు సాంకేతిక తంతి వార్తలందు "బెన్మెక్" "బెన్మాక్" అను పదములు తంతిలో ముందుగా తప్ప వెనుక ఉండరాదు. పైవిధమున సాంకేతిక తంతివార్తలిపుడు స్విట్జర్లాండుకు కూడా అందుకోబడును.

మదరాసు కార్పొరేషను కౌన్సిలుసభ

మదరాసు కార్పొరేషను కౌన్సిలు సాధారణ సభ రాబోవు మంగళవారము 23 వ తేదీ సాయంకాలం 5-15 గంటలకు రిప్పనుభవనమందు జరుగును.

శ్రీ రామకృష్ణా పాఠశాల

మదరాసు, జనవరి 18:—

"శ్రీ శారదామణీ దేవిగారి జన్మదినమహోత్సవము పై పాఠశాలయందు (జార్జిటౌను 10వ డివిజను) 19 వ తేదీ శుక్రవారము సాయంత్రము 3-30 గంటలకు జరుపబడును. ఆ సమయమున శ్రీమతి వెంకట లక్ష్మమ్మగారు ప్రసంగింతురు."

పత్రికలకు కావలసిన కాగితముల దిగుమతి

ప్రభుత్వసహాయం

న్యూఢిల్లీ, జనవరి 17:—

పత్రికలకు కావలసిన కాగితముల దిగుమతులకు ప్రోత్సాహమిచ్చుటకు ఇండియాప్రభుత్వం నాణంగీకరించి అట్టిసహాయం చేయుచున్నారు. ఆర్డరులు పెట్టుకొన్నచో సానుభూతితో విచారింతురు. ఈస్టర్న్ న్యూస్ పేపరు సొసైటీలో సభ్యత్వగల పత్రికల ఆర్డరులవిషయమై ఆసొసైటీ శ్రద్ధ వహించుచున్నది. ఇతరపత్రికలు ప్రభుత్వం వారి సప్లయిశాఖను సరాసరి ఆర్డరు పంపుకొనవచ్చును. ప్రభుత్వంవారు పత్రికాపరిశ్రమను ముఖ్యపరిశ్రమగా పరిగణించుట కొప్పుకొనిరి. (అ. ప్రె)

బొంబాయిలో అకాల వర్షము

బొంబాయి, జనవరి 18:—

సంవత్సరమున యీ మాసమున ఎప్పుడు లేనట్టి అకాలవర్షము నేడుదయమున 6 గంటలపుడు బొంబాయిలో పడెను. సుమారు ½ గంట సేపు వర్షము బాగా కురిసెను. నగరమున చాలా ప్రాంతములందు మోకాలువరకు నీరు ప్రవహించుచుండెను. (అ. ప్రె.)



శ్రీ బి. ఎస్. ఆర్. సత్యనాథరావుగారు

ఇన్టర్ నేషనల్ బిలియర్డు బాక్సింగు ఛాంపియన్‌కు పౌరుల సన్మానము

బందరు, జనవరి 14:—

గతనెల 23 తేదీన ఢిల్లీలో జర్గిన ఇన్టర్ నేషనల్ బిలియర్డు బాక్సింగు ఛాంపియన్ షిప్ టోర్నమెంటులో పాల్గొని, ఇన్టర్నేషనల్ బిలియర్డు మిడిల్‌వైటు బాక్సింగు ఛాంపియన్ షిప్పు పైటిటిలును సంపాదించినట్టి బందరువాస్తవ్యులైన శ్రీ బి. యస్. ఆర్. సత్యనాథరావు నాయుడుగారిని సన్మానించుటకై నిన్నటిరోజున పౌరులసభ బందరు టౌనుహాలునందు రివరెండు డబ్లియు. మటిల్‌వర్తుగారి అధ్యక్షతను జరుపబడెను. యీ సభయందు పౌరులు శ్రీ నాయుడుగారికి బాక్సింగునందు గల ప్రావీణ్యతను కొనియాడుచూ, నానాదేశములనుండి వచ్చి పోటీ చేసినట్టి ప్రఖ్యాతి గలవారితో శ్రీ నాయుడుగారు పోటీచేసి, పోటీలో ఆశ్చర్యకర మైనకౌశలాని జయించి యిండియాయొక్క ప్రతిష్ఠను నిలిపి, హిందూదేశముకూడ నానాదేశ పోరాటములలో పాల్గొని కీర్తివహించగలదని చాటించుటకు మార్గదర్శకులైరని మిక్కిలిగా శ్రీ నాయుడుగారిని కొనియాడిరి. యీ గౌరవమునకు హిందూదేశమేగాక ఆంధ్రలోకము శ్రీ నాయుడుగారికి కృతజ్ఞత తెలుపవలసియున్నదనిరి.

అధ్యక్షులు శ్రీ నాయుడుగారి ప్రాభవతను కొనియాడుచూ, హిందూదేశమునకు కీర్తి సంపాదించినందులకు కృతజ్ఞతను తెలియబర్చిరి. ఉదయమున నాయుడుగారు బందరుకు రాగా, పౌరులు శ్రీ నాయుడుగారిని, రివరెండు మటిల్‌వర్తు దొరగారిని రైలుస్టేషనునుండి పట్టణములోనికి బహ్మాండమైన ఊరేగింపు చేసిరి. యీగౌరవము హిందూదేశమునకు ప్రథమమున శ్రీ నాయుడుగారివల్లనే కల్గినది. (స్వ. వి.)

కాకినాడ సోషలిస్టులపై కేసులు

కాకినాడ, జనవరి 17:—

కాంగ్రెసు సోషలిస్టులు శ్రీ పర్వతనేని వెంకటేశ్వరరావు, సత్యవాడి వెంకటరత్నం గార్లపై ఇండియను పీనలు కోడు 500 సెక్షనుక్రింద కేసులుపెట్టుచూ కాకినాడ సబుమేజస్ట్రీటుగారు సమనులు జారీచేయించిరి. జనవరి 24, 25 తేదీలలో ముద్దాయిలు కోర్టులో హాజరుకావలెను. ఇదివరకు జరిగిన పీనుపనివారల సమ్మె సందర్భమున గావించిన ప్రబోధమునకే కేసులు పెట్టుచున్నట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

రామఘరు కాంగ్రెసు జెలిగేట్లు

కాకినాడ, జనవరి 17:—

శ్రీ రంబాతాతయ్య, ఆచంట రామకృష్ణయ్య, బిక్కని సేంకటరత్నంగార్లు తూర్పుగోదావరినుండి పోటీలేకుండ రామఘరుకాంగ్రెసు ప్రతినిధులుగ యెన్నుకొనబడిరి. (స్వ. వి.)

తుపాకి మందువలన ప్రాణాపాయము

పోలకొండ, జనవరి 16.—

తైలెన్సుగల తుపాకిచే జంతువులు పక్షులు చంపి వృత్తిచేయుచున్న పోలకొండ తాలూకా కొత్తలంకాము గ్రామములో వాసము చేయుచున్న ఎరుకల కులస్థుడు యింట లేని సమయమున 20 వత్సరములవయస్సుగల ఆతని కుమారుడు తుపాకి మందు నూరుచుండగా అగ్నికణములాని శరీరమంతయు కాలి 3 దినములు బాధపొందుచుండగా మరణించెను. స్థానిక పోలీసువారు నిన్నటి దినము విచారణ గావించిరి. (స్వ. వి.)

జయపూరు ప్రభుత్వ వైపరీత్యము

ఉద్యోగీయుల ఆశ్రితులు రాజకీయములలో పాల్గొనరాదట

జయపూరు, జనవరి 16:—

ప్రభుత్వోద్యోగులచే పోషింపబడుచున్న నాలెవ్వరూ రాజకీయోద్యమమందు పాల్గొనరాదని జయపూరు ప్రభుత్వ గజెట్టులో నేడు ప్రకటింపబడినది. మరియు ప్రభుత్వోద్యోగీయులు రిజిస్టరు కాని సంఘముల కార్యక్రమమునకు తోడ్పడరాదని గజెట్టు తెలుపుచున్నది. (అ. ప్రె.)

చక్కెరధరలు తగ్గించరు

కలకత్తా, జనవరి 17:—

చక్కెరధరలను త్వరలో షుగర్ సిండికేటు వారు తగ్గింతురని పుట్టినవార్త నిరాధారమని అ సిండికేటువారు ప్రకటించుచున్నారు. (అ. ప్రె.)

ఫోర్టుసెంటు జార్జి గెజటు

(16—1—40)

స్పెషలు

రా॥ సా॥ సి. సత్యనారాయణ చౌదరి జిల్లా సెషన్సు జడ్జి అనంతపూరు నుండి కోయంబత్తూరుకు ఆడిషనలు జిల్లా సెషన్సు జడ్జిగా మార్చబడిరి.

శ్రీ. టి. ఏ. సుబ్బయ్య పిళ్లగారు సబార్డినేటు జడ్జి అనంతపూరు జిల్లా సెషన్సు జడ్జిగా తాత్కాలికముగా నియమింపబడిరి.

హోము డిపార్టుమెంటు

శ్రీ పట్లయ్య. వి. వి. సుందరరావుగారు తాత్కాలికముగా భీమవరంజిల్లా మునసబుగా నియమింపబడిరి.

ఈక్రిందివారు ఆయా నామముల కెదురుగా తెలుపబడ్డ స్థలములందు గౌరవ పౌర మేజస్ట్రీటులుగా నియమింపబడిరి.

శ్రీ కే. వాసుదేవరావు, శ్రీ యం. సూరయ్యశెట్టిగార్లు కదిరి అనంతపూరుజిల్లా.

శ్రీ ఆర్ మహీపాల్‌సింగు ఇలయస్ ఖాన్ సుల్తానుసా హెబు శ్రీ యం. కృష్ణారెడ్డిగార్లు కావలి.

శ్రీ టి. శ్రీరాములుగారు, ఏలూరు.

శ్రీ యం. భీమరావు, శ్రీ ఆర్. కే. పాల్ శ్రీ టి. వి. సుబ్బయ్యగార్లు గుంతి.

శ్రీ కే. మల్లప్ప దర్గామహమ్మద్ హుసేను సాహెబుగార్లు గుంతికల్లు.

శ్రీ వి. ఓబన్నగార్లు, అబ్దుల్ నబీసాహెబుగార్లు తాడిపత్రి.

రెవిన్యూ శాఖ

ఈక్రింది డిప్యుటీ కలెక్టర్ల నియామకములు ఉత్తరవు గావింపబడెను.

శ్రీ యస్. సామ్యూలుపిళ్లగారు సెలవునుండి రాగానే నెల్లూరు జనరలు డ్యూటీకి నియమింపబడిరి.

శ్రీ యస్. సి. థామస్‌గారు నెల్లూరు జనరలు డ్యూటీనుండి కోయంబత్తూరు జనరలు డ్యూటీకి మార్చబడిరి.

శ్రీ జి. పి. తరయస్‌గారు తాత్కాలికముగా వాల్తేరు సబ్‌డివిజను అసిస్టెంటు ఎక్సైజు కమిషనరుగా నియమింపబడిరి.

పబ్లికు హెల్తుశాఖ

కేప్టెన్ జి. ఇ. యస్. జ్వీవర్తుగారు బళ్లారి ఆసుపత్రిలో రిజర్వుమాలేరియాలో నుండుటకు నియమింపబడిరి.

శ్రీ ఏ. ఏ. అస్తగిరిగారు కర్నూలు జిల్లారిజర్వు హెల్తు ఆఫీసరుగా నియమింపబడిరి.

విద్యాశాఖ

ఖాన్ సాహెబ్ మౌల్వీమహమ్మద్ సాహెబుగారు ప్రభుత్వపరీక్షల కార్యదర్శి పబ్లికు ఇన్స్ట్రక్షను డిప్యుటీ డైరెక్టరుగా నియమింపబడిరి.

ఎక్సైజు

శ్రీ కే. ఉన్నినాయర్‌గారు ఇన్‌స్పెక్టరు, మాలాప్పురం సర్కిలునుండి కర్నూలు సర్కిలుకు మార్చబడిరి.

పచ్చయ్యప్పకళాశాల సంస్కృతసమాజము

మద్రాసు, జనవరి 18:—

పచ్చయ్యప్ప కళాశాల సంస్కృత సమాజమువారు 20-వ తేదీ శనివారం సాయంత్రం 5 గం. 30 ని. లకు మైలాపూరునందలి సుందరేశ్వరర్ హాలునందు కాళిదాసు మహాకవిరచిత మాలవిక్రమోర్వశీయనాటకమును ప్రదర్శించెదరు.

పారిజాతాపహరణము

(పరిమళోల్లాస వ్యాఖ్యాసహితము)

శ్రీ ఎస్. కుప్పుస్వామయ్యగారిచే వ్రాయబడిన పై వ్యాఖ్యానగ్రంథము కావలసి కొందరు మాకు ఉత్తరాలు వ్రాస్తున్నారు. ఈగ్రంథపు ప్రతులు మావద్ద లేవు. కావలసినవారు ఈక్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చును.—

"ఎస్. దొరస్వామయ్యగారు,
క్లీడరు, తిరుపతి"

ఆంధ్రగ్రంథమాల.

నరేంద్రమండలి

తిరువాన్‌కూరుసంబంధము వదలుకొనుట

ట్రివాండ్రమ్, జనవరి 17:—

నరేంద్రమండలి స్థాయిసంఘపు ఎన్నికలలో తిరువాన్కూరు పాల్గొనదు. సదరు స్థాయిసంఘపు పునర్నిర్మాణమును తిరువాన్‌కూరు సంస్థానము వారు అంగీకరించియుండలేదు. మరియు నరేంద్రమండలి కార్యక్రమములో తాము పాల్గొనమని తిరువాన్కూరువారు ప్రకటించిరి. (అ. ప్రె.)

మౌ॥ రా॥ హిందూమహమ్మదీయ కొట్లాట

స్థితిగతులు చక్కబడుచుండుట

నాగపూరు, జనవరి 17:—

నిన్న ఉదయమునుండియు బరహాన్‌పూరులో కొట్లాటలేమియు జరుగలేదని తెలియుచున్నది. ఆసుపత్రియందలి పోలీసుల ఆరోగ్యము అభివృద్ధి పడుచున్నది. పూర్తిగాకుండ అగిపోయిన గురుగోవిందసింగు జన్మదినోత్సవ ఊరేగింపు రాబోవువారము జరుపబడునని తెలియుచున్నది. ఒకవారమువరకు 144 సెక్షను ప్రకటింపబడెను. చాల అరెస్టులు చేయబడెను. (అ. ప్రె.)

జీతముల హెచ్చింపు

కార్మికయూనియనులు ఆందోళన

అహమ్మదాబాదు, జనవరి 17:—

మిల్లుకందారు కార్మికయూనియను, కార్మిక తగవులచట్టముప్రకారం రిజిస్టరైన యూనియను. కార్మికులజీతం నూటికి 40 వంతులు హెచ్చించవలెనని ఈయూనియను, మిల్లుయజమానులతో సంప్రతింపులు జరుపుచున్నది. యుద్ధమూలంగా ధరలు హెచ్చుటవలన జీతముల హెచ్చింపు అవసరమని యూనియను తెలిపెను.

జీతముల హెచ్చింపు అవసరమని రైల్వే కార్మికులతరఫున రైల్వే కార్మికఫెడరేషనుకు అధ్యక్షులైన జమ్నాదాసు మెహతాగారు రైల్వే బోర్డుకు వ్రాసిరి. (అ. ప్రె.)

గోహత్య

బీహారులీగువారి తీర్మానము

పాట్నా, జనవరి 17:—

బక్రీదుఉత్సవసమయమున గోహత్యను ప్రతిఘటింప ప్రయత్నించువారందరిపైనను అధికారులు కేసులు పెట్టవలెననియు, అట్టివారిపై 144 సెక్షను జారీచేయవలెననియు, గోహత్య చేయదలచువారిపై చర్య గైకొనరాదనియు బీహారులీగు కార్యవర్గమువారు తీర్మానించిరి. బాధ్యతలేని హిందువులు గోహత్యకు ఆటంకములు కలిగింపకుండ బాధ్యులగు హిందువులు చూడవలెనని సభవారు కోరిరి. గయలో జరిగియుండిన మత కలహములకుగాను విధింపబడిన అదనపుపన్ను మసీదులు, దేవాలయములు, ధర్మాదాయములపై విధింపబడరాదని సభవారు కోరిరి. (అ. ప్రె.)

సుభాషచంద్రబోసుగారు రిప్పను గోరకుపూరు వెళ్లరు

గోరకుపూరు, జనవరి 17:—

ఈనెల 21 వ తేదీని సుభాషచంద్రబోసుగారు గోరకుపూరు రావలసివుండెను గాని, అప్పుడు బక్రీదుపండుగరోజులు గనక బోసుగారిని వూరేగింపుతో తీసుకొనిరావడానికి వీలులేదు. ఊరేగింపుచెయ్యడానికి అనుమతిని కోరితే అధికారులు నిరాకరించారు గనక బోసుగారు యీనెల 27 వ తేదీని గోరకుపూరు రావాలని గోరకుపూరు హనుమన్నాయకులు బోసుగారికి వ్రాశారు. (అ. ప్రె.)

కుక్కల వివాహము

200 రూపాయల ఖర్చుపెట్టబడుట

అమృతసరము, జనవరి 17:—

ఇచ్చటికి చేరువనున్న పజ్జాగ్రామములో కుక్కలపెండ్లి చేసి 200 రూపాయలు ఖర్చుపెట్టిరి. మగకుక్క మెడలో పూలహారము వేసి ఆడకుక్కయున్న యింటికి సుఖ్ఖుమిరాద తీసికొని వెళ్లి, వివాహము విధియుక్తముగా చేసిరి. ఆడకుక్క గలవారు మగకుక్క గలవారికి విందు చేసిరి. కుక్కలకు మంచితినుబండారములు పెట్టబడెను. (అ. ప్రె.)

నేటి ప్రత్తిధర

బొంబాయి, జనవరి 18:—

బొంబాయి ప్రత్తి మార్కెటులో నేటి మధ్యాహ్నము 2.40 గంటకు ప్రత్తిధర లీక్రింది విధముగ నున్నవి:—

బ్రోచ్	ఏప్రిల్-మే 1940	299-0 0	
		309 0 0	
ఉప్రూ	డిసెం-జనవరి 1940	268 0 0	
,,	మార్చి	270-0-0	
		2-3 0-0	
కెంగాలు	డిసెం-జనవరి 1940	218-0 0	
,,	మార్చి	221-0-0	
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	224.0-0	

(అ. ప్రె.)

న్యాయస్థానవార్తలు

ఉరిశిక్షలు తప్పుట

హైకోర్టు తీర్పు

(న్యా॥ పాతడురంగరావు, హార్విలు గార్ల సమక్షమున)

చెన్నపురి, జనవరి 17:—

గుంటూరు సెషన్సు జడ్జిగారిచే అన్నప్పచంద్రారెడ్డిన్నీ, మరి నల్వురున్ను కూనీసేరమున కై శిక్షలు విధింపబడిరి. ఈ ఐదుగురిలో నల్వురికి మరణశిక్ష విధింపబడెను. ఐదవ ముద్దాయి నూతక్కి గ్రామకరణం పి. రామచంద్రయ్యకు ద్వీపాంతరవాసశిక్ష విధింపబడెను.

ప్రాసిక్యూషనువారి వాదమేమనగా:—గుంటూరు తాలూకా నూతక్కి గ్రామ కాపురస్తులైన లింగారెడ్డి, వీరారెడ్డి అను వారికిని ముద్దాయిలకును విరోధముండెడిది. తన పొలములోనిపసుపును దొంగిలించిరను కెపమున లింగారెడ్డి ఆవూరి మాల మాదిగలవద్ద జుల్మానా వసూలుచేయుచుండెను. అందుచే, అతనిపై కేసు పెట్టవలసినదని ఐదవ ముద్దాయి కరణం మాలమాదిగలను ప్రోత్సహించినాడను కారణము చొప్పున లింగారెడ్డి ఐదవ ముద్దాయిని చెప్పుతోకొట్టెను. నవంబరు 17వ తేదిని మొదటి నల్వురు ముద్దాయిలున్నూ ఐదవముద్దాయి ప్రోత్సాహముపైని కల్లుదుకాణంవద్ద లింగారెడ్డిని కలియబడి కొట్టినట్టున్నూ, దాని తరువాత సాయాయి అంగడివద్ద వీరారెడ్డినికూడా కూనీచేసినట్టున్నూ ప్రాసిక్యూషన్ వారిచే ఆరోపింపబడినది. సెషన్సు కోర్టులో విచారణ జరిగినపిదప పైనిర్ణయశిక్షలు విధింపబడినవి.

హైకోర్టు ఆపీలులో న్యా॥ హార్విలు, న్యా॥ పాండురంగరావుగార్లుతీర్పు చెప్పుతూ సెషన్సుజడ్జి ఒక అభిప్రాయపడినవిధంగా రెండుహత్యలున్నూ దానితోనొకటి సంబంధంకల వాటివలె పరిగణింపరాదనిన్నీ, ప్రాసిక్యూషన్ వారి కేసు యావత్తున్నూ కొందరు హత్యచూచినవారి సాక్ష్యముపైనను, చావబోతున్నవారి వాజ్మూలములపైనను ఆధారపడియున్నదనియు, ఆ వాజ్మూలములు నాధారముగ స్వీకరించి నేరము ఖాయము చేయుటకు తగినబలము లేదనియు, ప్రాసిక్యూషన్ వారి తరఫు సాక్ష్యములో సందేహము లున్నవనియు, ఇక హత్యలు చేయుటకు ప్రాసిక్యూషన్ వారిచే తెలుపబడిన ఉద్దేశ్యము తగినంత సహేతుకముగ లేదనియు, అందుచేత ముద్దాయిలపై నేరము స్థిరముగను, నిస్సంశయముగను రుజువుపరుప వీలులేదని తలంచిరి. అందుచేత, సెషన్సుజడ్జి విధించిన శిక్షలను రద్దుచేసి ముద్దాయిలను వదలిపెట్టిరి.

న్యూజంటు గ్రాంటు, కె. యస్. జయరామయ్యరు, యస్. వేపా, పి. బసిరెడ్డి, పి. లక్ష్మీనారాయణశర్మ, కొమరాజు కృష్ణమూర్తిగార్లు ముద్దాయిలతరఫునవాదించిరి. పబికుప్రాసిక్యూటరు ప్రభుత్వపక్షమున వాదించెను.

బెంగాలు కౌన్సిలు

ఋణదాతల నియామకపు బిల్లు

అధ్యక్షుని రెండవనిర్ణయం

కలకత్తా, జనవరి 17:—

ఋణదాతల నియామకపు బిల్లుపు బెంగాలు కౌన్సిలులో తెలుపబడిన రెండవ అభ్యంతరమును అధ్యక్షులు త్రోసివేసిరి. ఈ అభ్యంతర మేమనగా, ప్రామిసరీనోట్లు అచ్చగా కేంద్ర ప్రభుత్వాధికారం క్రింద నున్న అంశం గనుక, ఆ నోట్లపు మీద వర్తించు ఈ బిల్లు తెచ్చుటపు రాష్ట్ర ప్రభుత్వమున కధికారము లేదని అచ్చగా ఋణసందర్భములలో మాత్రమే ప్రామిసరీనోట్లుపయోగించుట లేదు గనుకను, ఆ ప్రామిసరీనోట్లు చేతులు మారుటను ఈబిల్లు కొంత హద్దుపరుచుచున్నది గాని పూర్తిగా అడ్డుపెట్టుట లేదు గనుకను అభ్యంతరము చెల్లదని అధ్యక్షులు నిర్ణయించిరి. (అ. ప్రె.)

వావిలాల గోపాలకృష్ణయ్యగారికి శిక్ష

ఒకవత్సరం కఠినఖైదు

గుంటూరు, జనవరి 18:—

గుంటూరుజిల్లా కాంగ్రెసుసంఘపు గౌరవ అర్థసైజరును, జిల్లాకాంగ్రెసు సోషలిస్టుపార్టీకి సంయుక్త కార్యదర్శియునగు వావిలాల గోపాలకృష్ణయ్యగారి పైన ఇండియా డిఫెన్సుఆక్టు 38 (ర) సెక్షను క్రింద ఆరోపింపబడిన కేసులో గుంటూరు సబుడివిజనలు మేజిస్ట్రేటు ఎం. కృష్ణరావు నాయుడుగారి దివానము, ముద్దాయికి ఒకవత్సరము కఠిన శిక్ష విధించిరి. (సి) తరగతిమం దుండుటకు ఉత్తరువు చేసెను.

నవంబరు 26 తేదీన పత్రికపత్రికలో సంగ్రామ ప్రతి కూలోపన్యాసములు గావించెనని పోలీసువారికేసులో ముద్దాయిపై నారోపించిరి.

ముద్దాయి తాను దోషినని వాదించుచు, తాను గావించిన ఉపన్యాసం, కాంగ్రెసు తీర్మానముల ననుసరించియే యున్నదనియు, అది నేరము గాదనియు దెలిపిరి.

మేజిస్ట్రేటు పైవాదన నంగీకరింపక పైవిధముగ శిక్షించెను. (స్వ. వి. తంతి)

లండను మార్కెట్టు

(యూ. ప్రెస్. కేబిల్)

లండను, జనవరి 17:—

స్టాక్ ఎక్స్ఛేంజీలో మందముగా నుండినను ధోరణి నిలకడతో నుండెను గిల్టు ఎడ్జింగుల కొంత పెరిగెను. రైలుపట్టాల వాటాలకు కొంత గిరాకి కలిగెను. వాణిజ్యపరము వ్యాపారం నిలకడతో నుండెను.

లండను ధరలు

(మీటరు ప్రత్యేకపర్విస్)

లండను, జనవరి 17

	[illegible]	తొలివర
లండను మార్కెట్టు	22 9/16	22 5/8
వాయిదా	22-3/16	22.5/8
కొన్సోలు బాండ్లు పా.	3.8-0	3 8 0

లండను స్టాక్ మారకము

లండను జనవరి 17

	కడపటిధర	తొలివర
రూపాయిపత్రములు	8½% పా 61/-	64/-
కాన్సోల్సు	2½% పా 70½	70½
కన్వర్షనులోను	3½% 1961 [illegible]	[illegible]
యుద్ధపత్రములు	3½ 1952 [illegible] 95½	96/-
ఫుండింగులోను	4% 1960/90 [illegible]	109/-
కన్సర్టెడ్ బాండ్లు	4% పా [illegible]	[illegible]
వార్ లోను బ్యాంకు ఐ.ఎ. అండ్ సి.	3-5/8	3-5/8
రిజర్వు బ్యాంకు	పా 4½	4½
డగ్ కాంగ్ షాంఘాయ్ బ్యాంకు	పా 85/-	85/-
పనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	పా 29½	29½

లండను మారకము

లండను, జనవరి 17

అంతర్జాతీయ	కడపటిధర	తొలివర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు -4.03½	టు -4 03½
లండను - ప్యారిసు	176-1/2	176-1/2
	టు -176¾	టు -176¾
[illegible]	—	—
,, మాడ్రిడ్	39.00	39.00½
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, అమ్స్టర్డామ్	7.55/7.55	7.52/7.57
,, బ్రుస్సెల్సు	28.80/28.95	28.80/28.95
,, మిలాన్	78.25	78.25‡
,, బర్లిన్	17.35/17.35	17.35/17.35
,, బొంబాయి (కా)	1.5-31/32	1/5-31/32
,, బొంబాయి (ని)	1/6 1/32	1 6 1/32

‡ Unofficial } Sellers

పేరు సెనగ

(యూటరు) లండను, జనవరి 17

బోరమాండల్ తీరము	కడపటిధర	తొలిధర
పేరు సెనగ టన్ను 1-కి		
పా	14-15-0	14-15-0
	Quoted	Quoted
	14-15-0 ఫిబ్రవరి	14-15-0
	Quoted	Quoted

న్యూయార్కు దూది

[illegible] జనవరి 17

	[illegible]	కడపటిధర
జనవరి	12.90	10 93
మార్చి	,,	11 03
మే	[illegible]	10.78
జులై	,,	—
అక్టోబరు	[illegible]	11.30

(వారాంతము

అవిసెనూనె

లండను, జనవరి 17

	కడపటిధర	తొలిధర
పొట్టుతీసినది లండన్-హంబ్రెడ్ పైటు		
అవిశనూనె	40/6	40/6

లండన్ భూవ్యాపారులు

(యూటరు) లండను, జనవరి 16

టన్ను,	టోరియా	కడపటి తేటిధర
రేపసీడు	17-5-0	జన-ఫిబ్రవరి 17 0.0
	Quoted	Quoted
ఆముదపుగింజలు బొంబాయి టన్ను		
	మార్చి 23 0-0	జన-ఫిబ్రవరి 23-0-0
	Quoted	Quoted
ప్రత్తిగింజలు		
ఈజిప్టు వల్లనివి	7-15-0	జన-ఫిబ్ర 7 15 0
	Quoted	Quoted

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జనవరి 17:—

వారమధ్యన కొలలు మందముగా నుండి తేరము కొద్దిగా జరిగెను. కొన్నిలు మందముగా నుండెను. జేసుడులలోను కొన్ని కేసులు ఖరీదులు [illegible] ధోరణి [illegible] మొత్తము కొంతకు స్థిరముగా నుండెను.

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 17 —

స్టాక్ ఎక్స్ఛేంజీలో తాజా స్టీలు కొలల ప్రారంభమున మందముగానుండి తరువాత గిరాకివల్ల పెరిగెను. ముగింపుసమయమున కొలనిలకడతో నుండెను. లెక్సులైల్సు మందముగా నుండెను. బి. పి. నిలకడతో నుండెను.

మారకము

లండన్ద్వారా (తీరూరు)	1/6 31/32
డిమాండు బ్యాంకర్లు	1/6 31/32
న్యూయార్కు టి. టి.	1/6-7/32
నిలకడ	388

ఎప్పటికప్పుడు హోజరు వడ్డీ 2%

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జనవరి 17:—

వెండి 100 తులములకు తరూరు	60 8 0
మొదటి వాయిదా (డ్యూటితో)	60 11-0
రెండవ వాయిదా ,,	60 9-0
టంకశాల బంగారు తరూరు 10-కి	42 2.0
మొదటి వాయిదా (డ్యూటితో)	42-3-0
రెండవ వాయిదా ,,	42-4-6
పవరను 1-కి	26-14-9

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జనవరి 17 —

బొంబాయి ప్రత్తిమార్కెటులో క్రోచ్ (ఏప్రిల్-మే-1940) ప్రత్తిధర రు లతోను ప్రారంభ మైనది.

ధర నిలకడగా ఉండెను. ముగింపుధర క్రిందివిధముగా ఉన్నవి:— రు. అ. పై

క్రోచ్	ఏప్రిల్-మే	(1940)	296 8-0
,,	జూలై-ఆగస్టు		306 0 0
ఉమ్రా	డిసెం-జనవరి	1940	266-8-0
,,	మార్చి	,,	268 12-0
			272-0-0
బెంగాల్	డిసెం-జనవరి	1940	217-12-0
,,	మార్చి		221-8-0
			224-12-0
క్రోచ్ (జూలై-ఆగస్టు) అత్యధికధర			304-8-0
,,	అత్యల్పధర		293-8-0

బొంబాయిపంటలు

బొంబాయి, జనవరి 17.—

గోధుమలు	(జన)	రూ	4 8 6
అవిసెగింజలు	(మే)		8 14 3
పేరుసెనగలు	(ఫిబ్ర)		38 5 0

(యూ. ప్రె)

కొలంబో రబ్బరు

కొలంబో, జనవరి 17:—

నేటి మధ్యాహ్నం 2-15 గంటలకు రబ్బరువెల యీ విధముగా నుండెను.

చాప క్రేప్ 54 సెంట్లు. (నామకము)

నిన్నటి ముగింపుధర

చాప క్రేప్ 55½ సెంట్లు.

సింహళపు పంటలు

కొత్తెర పాయువ 1-కి రూ 49/70

కొత్తెర పగాన. (యూ. ప్రె.) రు 407 50

(ఫిబ్రవరి) (యూ. ప్రె.)

వేరుసెనగలు

చెన్నపురి, జనవరి 18 —

బోరమాండల్ మెషీన్ పప్పు (ఫెంచి		
,, క్రొత్తది మెషీన్	29-12-0	30-0-0
వేరు సెనగనూనె (ఇంగ్లీషుకొండి 500		
పౌనులు గలది 1-కి) పాండుచ్చేరి		
అందు కడలూరు		
కడప, పొద్దుటూరు	రెడి	65-0-0
ఎక్పుపూరు	రెడి రు.	65-0-0
కొంకాయనూనె కొండి కొచ్చిరకము		
500 పౌనులు గలది చెల		
కొలంబో	85-0-0	86-0-0
నువ్వులనూనె (89½ పౌనులు తూకం		
గల డబ్బా వరంగల్ రకము)		7-8-0
ఆముదము (మిల్ డిలివరి) ఎక్పు పెల్లరు		
ఫర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు		
గలది		100 0-0

చక్కెర ధరలు

చెన్నపురి, జనవరి 18. —

చక్కెర (2 హండ్రెడ్ డైటో బస్తా 1-కి)	
వ్యవసాయ కృష్ణా పంచదార	
[illegible] రెడి	36-0-9
[illegible] షుగర్ బస్తా	35.10 9
[illegible] ఇండియన్ షుగర్	35-12-9
[illegible] చక్కెర	34 0-9

బొంబాయి రేడియో

(19-1-1940)

మదరాసు 1. (వి. యు. యం 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. దినసరి శిరోవ్యాసములు. 7-40 గం. శ్రీ ఆర్. కే. నారాయణస్వామి (గాత్రం) 8-0 గం. తెలుగు వార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. శ్రీ ఏ. నారాయణ అయ్యంగారు (గోటువాద్యం) 8-50 గం. (ఆంగ్ల వార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ ఆర్. కే. నారాయణస్వామి (గాత్రం) 1-30 గం. ఆంగ్ల వార్తలు. 1 35 గం శ్రీమతి ఆర్. బృహదాంబాళ్ (గాత్రం) 2-0 గం. హైస్కూల్ బ్రాడ్కాస్టు, 2-30 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయం: 4-0 గం. బడి పిల్లలకు బ్రాడ్కాస్టు. 4-30 గం యూరోపియను సంగీతం. 5-0 గం. శ్రీమతి బృహదాంబాళ్ (గాత్రం) 5-10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. తిరువాజిమలై సోదరులు (నాగస్వరం) 6-0 గం. ఆంగ్ల వార్తలు. 6-5 గం. శ్రీమతి ఆర్. బృహదాంబాళ్ (గాత్రం) 6-40 గం. తెలుగు ప్రసంగం. 6-45 గం. ప్రేమానంద ఆర్చెస్ట్రా: 7-5 గం. ప్రసంచవార్తలు. (అరవం) 7-20 గం. తెలుగు వార్తలు. 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం. తిరువాశిమలై సోదరులు (నాగస్వరం) 8-25గం. శ్రీమతి సి. యస్. రాజం, జి. యస్. విజయరావు (గాత్రం) 8-30 గం ప్రేమానందఆర్చెస్ట్రా 9-0 గం. ప్రసంగం. (ఇంగ్లీషు) 9-15గం. స్థానిక వార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లవార్తలు. 9-45 గం. శ్రీ ఏ. నారాయణ అయ్యంగారు (గోటువాద్యం) 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. నుండి 6-40 గం. వరకు గ్రామీణుల కార్యక్రమం. 6-40 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 గం. నుండి 10-30 గం. వరకు యూరోపియను సంగీతము. 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

(20-1-1940)

మదరాసు 1. (వి. యు. యం. 211 మీ. మరియు 31.35 మీటర్లు) ఉదయం: 7-30 గం. ప్రసంగం. 7-35 గం. శ్రీ ఏ. జి. సుబ్రహ్మణ్యం (గాత్రం), 8-0 గం. తెలుగు వార్తలు. 8-5 గం. తమిళవార్తలు. 8-10 గం. చిన్నపిల్లల కార్యక్రమం. 8-40 గం. శ్రీ ఏ. జి. సుబ్రహ్మణ్యం (గాత్రం), 8-50 గం. ఆంగ్ల వార్తలు. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. శ్రీ ఏ. జి. సుబ్రహ్మణ్యం గాత్రం 1-30 గం. ఆంగ్లవార్తలు 1-35 గం. శ్రీమతి యస్. అన్నపూర్ణి సుబ్రహ్మణ్యం (గాత్రం) 2-0 గం. పిల్లల కార్యక్రమం. 2-30 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయం: 4-0 గం. స్త్రీలకు ప్రత్యేక కార్యక్రమం. 4-30 గం. యూరోపియను సంగీతం. 5-0 గం. శ్రీ సుందరమూర్తి ఊరువర్ (గాత్రం) 5-10 గం. తెలుగువార్తలు. 5-15 గం. తమిళవార్తలు. 5-20 గం. శ్రీ గంధరమూర్తి ఊరువర్ (గాత్రం) 6-0 గం. ఆంగ్ల వార్తలు. 6-5 గం. శ్రీమతి దేవకంజరి (గాత్రం) 6-40 గం. తెలుగు ప్రసంగం. 6 45 గం. "కూర్జ హాన్" తమిళనాటకం 7-0 గం (అరవ ప్రసంగం) 7-5 గం. తెలుగు ప్రసంగం. 7-15 గం. వాద్యము. 7-20 గం. తెలుగువార్తలు. 7-35 గం. తమిళవార్తలు. 7-50 గం శ్రీ మునిరి సుబ్రహ్మణ్య అయ్యరు - శ్యామశాస్త్రి కృతులు. 8-20 గం. శ్యామశాస్త్రిజీవితచరిత్ర ప్రసంగం. 8-35 గం. శ్రీ మునిరి సుబ్రహ్మణ్య అయ్యర్ (గాత్రం) 9-0 గం. (ఆంగ్ల నాటకం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 10-30 గం. కడపటి వార్తలు, ముగింపు

మదరాసు 2 (60 98 మీటర్లు) సాయం: 4-0 గం. నుండి 6-5 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-5 గం. నుండి 6-40 గం. వరకు గ్రామీణుల కార్యక్రమం 6-40 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-30 నుండి 10-30 గం. వరకు యూరోపియను సంగీతం. 10-30 గం. కడపటివార్తలు, ముగింపు.

లివర్పూలుదూది

లివర్పూలు, జనవరి 17:—

లివర్పూలుదూది ప్రారంభధర

మార్చి 8.48 మే 8.47 (నిలుకడ)

(యూ. ప్రె)

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, జనవరి 18:—

పవరను 1-కి (బోపుధర)	27-0 0
పవరను 1-కి (చిల్లరధర)	27.0-6
పింటుబార్ గోల్డుతులము 1-కి (రెడి)	41.1 3
,, ,, (వా)	42-2-3
గోల్డుమూసా తులము 1-కి	41-10 6
సీమువెండి తులము 100-కి (రెడి)	61-0 0
[illegible] ,, (వాయి)	60-2-0
[illegible] 1-కి	0 11-0

కండ్లలో మిరప్పొడిచల్లి నెత్తించుట

కంపెనీ కాషియరుపై

నలుగురు పఠానుల కుట్ర

(అ. ప్రె.)

బొంబాయి, జనవరి 16:—

ఇవాళ మాజగాను పోలీసు కోర్టులో మేజిస్ట్రేటు యెదుట నలుగురు పఠానులు హాజరు పట్టబడిరి.

వారు ఒకకంపెనీ క్యాషియర్ కండ్లలో మిరప్పొడిచల్లి అతనిదగ్గర నున్న సొమ్మును దొంగిలించాలని కుట్రజేసారన్న ఆరోపణపై అరెస్టు చేయబడిరి.

ఒక మోటారు కారులో తిరుగుచుండిన పఠానులను జట్టు ఒక కుట్రచేసారని పోలీసుకు వచ్చినది. వారిలో నలుగురు ఆ కాషియరు కారుబండి ఎక్కుటకు వచ్చినప్పుడు అతనిచుట్టు గూడి, అతనికళ్లలో మిరప్పొడి చల్లవలసినదనీ, ఐదవపఠాను తక్కినవారు తమ వ్యవహారము సాగించుచుండగా సంపును అపహరించి పారిపోవుటకు ఏర్పాటు చేసుకొన్నారట.

ఏడ్డలంలో ఇది జరుగుతుందో నికరంగా తెలియకపోవుటవల్ల, పోలీసులు మారువేషంతో పఠానులు ఎక్కి తిరుగుచుండిన కారువెనుక సంచరించుచుండిరి. ఆఖరుకు అరెస్టుచేయ గల్గిరి.

ఆ పఠానులలో ఒకరివద్ద ఒక రివాల్వరు దొరికెనట. మిరప్పొడిపొట్లం, ఒక స్క్రింకస్తుత్తి, ఒక బరువుకర్ర కూడ వారివద్దనుండినవట.

క్వెట్టాభూకంపసహాయనిధి

క్వెట్టా, జనవరి 16:—

పైనిధిమీద డిసెంబరు మాసంలో రూ 19861-3-6 పంచబడినది. తెలుపబడినదానికు ప్రత్యేకింపబడిన రు 31, 10, 191-13-6 లో ఇంతవరకు రు 27, 71, 937-10-5 ఇంతవరకు పంచబడినది.

ఇంపీరియలు బాంకు లాభము

కలకత్తా, జనవరి 16:—

ఇంపీరియలు బాంకు డైరెక్టరులు కేంద్ర బోర్డు ఇవాళ సమావేశమై 31-12 39 లో అంతమైన అర్ధసంవత్సరమునకు సాలుకు నూటికి 12 వంతున డివిడెండు పంపక మొనర్చుటకు తీర్మానించిరి. ఇది జనవరి 23, అతర్వాత చెల్లింపబడును.

గత అర్ధసంవత్సరమునుండి చేర్చబడిన రు. 30,71,400 తో కూడ, పంపకమునకు మిగిలిన లాభము సమారు రు 68,85,900 లు. ఇది ఈ క్రింది విధంగా పంచబడినది:—

లాబడిపన్ను లేకుండ సాలుకు నూటికి 12 వంతున డివిడెండు రు 33,75,000; రిజర్వుఫండుకు చేర్చినది. రు 2,50,000; పింఛను నిధులకు చేర్చినది, రు 72,600; ముందు అర్ధసంవత్సరమునకు తీసుకొని పోయినది రు 31,88,300.

డిమాండు అప్పులకు ఈ అర్ధసంవత్సరము పరాసరిరేటు నూటికి మూడుగా నుండినది.

(అ. ప్రె.)

ఆచార్యనరేంద్రదేవుగారు

లఖ్నో, జనవరి 17:—

ఫిజబాదులో ఆచార్య నరేంద్రదేవుగారు రాంఘరు కాంగ్రెసు మహాసభ ప్రతినిధిగా ఎన్నికలకు నిలచారు. ఆయనకు పోటీగా యెవరూ నిలవనందున ఆయన యెన్నుకోబడ్డారు.

(అ. ప్రె)

లంచగొండితనపు నిర్మూలనము

బీహారు ప్రభుత్వంవారి చర్య

పాట్నా, జనవరి 16:—

ప్రభుత్వోద్యోగులలో లంచగొండి తనమును నిర్మూలించుటకు విచారణ కమిటీ ఏర్పరించిన ఉపాయములన్నిటిని బీహారు ప్రభుత్వం ఆమోదించినది. ఇతరులకొద్దు అడ్డగు తీసుకొనరాదని కమిటీ చేసిన సిఫారసును కొంచెముగా సవరించినది. అత్యావసర పరిస్థితులలో అడ్డగు తీసుకొనవచ్చునని యు, అట్టి సందర్భములలో పూర్తిగా అడ్డె ఇచ్చి వేయవలెనని యు బీహారు ప్రభుత్వం వారు చేసినవివరణ. (అ. ప్రె.)

సర్ కేసర్ షంషేరుగారు

సిలోనుకువచ్చుట

కొలంబో, జనవరి 12:—

నేపాలు మహారాజుగారి బంధువులు, సేనానియునగు సర్ కేసర్ షంషేరుగారు సింహళములోని పురాతనబౌద్ధనగరములను చూచుటకుగాను ఇవాళ కొలంబోకువచ్చినారు. ఆయన ఆరోగ్యం కొరకు ప్రపంచపర్యటన చేసివచ్చినాడు. ఆయన సింహళమునకు వచ్చుట కిది మొదటిసారి. "సిలోను టైమ్సు" పత్రికాప్రతినిధితో సంభాషిస్తు సర్ కేసర్ గారిట్లనిరి "సింహళము ఇండియాకు దక్షిణాభరణమున్నది. మేము ఉత్తరాదిగ నున్నాము, కాని, మనమత మొకటి యగుటవల్ల మనకు సన్నిహిత బాంధవ్యము కలుగుచున్నది. నేపాలుకు బ్రిటిషువారికి గల సంబంధము యెప్పటివలనే మైత్రిగా నున్నది. తూర్పులో వివిధప్రజలు సమరసంగా ఏలా నివసించవచ్చునో అది నిరూపిస్తున్నది."

సర్ కేసర్ గారు తమ సైనికవిద్యను నేపాలులో నేర్చుకొని, దానిని పరిపూర్ణ మొనర్చుటకు ఇంగ్లాండుకు వెళ్లిరి.

పత్రికలు - కోర్టుకాపీలు

సం. రా. ప్రభుత్వం నిషేధాజ్ఞ తొలగించుట

లఖ్నో, జనవరి 16:—

కోర్టుకాపీలు సమ్మతులు కొన్ని పత్రికలలో ప్రకటించకుండ నిషేధించు ఉత్తర్వును ప్రస్తుతం సంయుక్తరాష్ట్రప్రభుత్వంవారు ఉపసంహరించుచు ప్రకటనచేసిరి. ఆ కాపీలకు సమ్మతులకు మంచి ప్రకటనలుగ తీయుటే ఈ చర్యయొక్క ఉద్దేశ్యం. (అ. ప్రె.)

లాహోరులో బాంబుప్రేలుట

ఒక గ్రామస్థుని అరెస్టు

లాహోరు, జనవరి 16.—

లాహోరు పరిసరప్రాంతమైన సురా యిలిలో భయంకరమగు బాంబుప్రేలుడు జరిగినదని వార్త వచ్చినది.

ఎవరికి గాయంకాలేదు. మరొకగ్రామము కలిగియుండిన గ్రామస్థుడు అరెస్టువేయబడెను.

తిరువాంకూరు అసెంబ్లీ

జనవరి 22 న ప్రారంభ మగును

ట్రివాండ్రం, జనవరి 16:—

తిరువాంకూరు లెజిస్లేటివు అసెంబ్లీ సమావేశము జనవరి 22 న ప్రారంభ మగును. ఋణనివారణ విచారణసంఘమువారి నివేదిక అసెంబ్లీయెదుట పెట్టబడును. సర్వీసు రిక్రూటుమెంటు నివేదికగూడ సభయెదుట నుంచబడును.

బాల్యవివాహ నిషేధబిల్లు, కట్ననిషేధబిల్లు శ్రీమతి టి. నారాయణ అమ్మగారు ఉపపాదించగా చర్చించబడును.

రైల్వేస్టేషను బందిపోటు

సుజాత్, జనవరి 16:—

అర్ధరాత్రి సమయమున 10, 12 మంది బందిపోటు దొంగలు మారణాయుధములతో వచ్చి యిచ్చటికి 5 మైళ్ల దూరమునున్న కుతాలా రైల్వేస్టేషనును దోచిరని తెలియుచున్నది. పాయింట్సుమెనును బందిపోట్లు నోరు కట్టివేసి స్టేషనుమాస్టరును, అసిస్టెంటు స్టేషనుమాస్టరును చాలగొట్టి బుక్కింగ్ ఆఫీసులో నున్న పైకమును, కొన్ని ఆభరణములను దోచుకొనిపోయిరి. ఒకరైలు సుజాత్ వద్దన, మరియొకటి వజీరాబాదువైపు బ్రేకర్ స్టేషనువద్దను ఒకగంట ఆగవలసివచ్చెను. పోలీసులు విచారణ గావించుచున్నారు. (అ. ప్రె.)

పోలీసు మంత్రి

క్వెట్టా, జనవరి 16:—

అస్థిరస్థానంలో పోలీసుమంత్రియైన జానుకాజా స్లీజిపిస్కీగారు ఇక్కడ 2 దినము లుండి ఇవాళ న్యూఢిల్లీకి వెళ్లారు. (అ. ప్రె.)



వ్రతిచోటమాదొరుకుతుంది

Advertise in
Andhra Patrika
31st Annual Supplement

ఆంధ్రపత్రిక

1940 సం॥ జనవరి 18 వ తేది గురువారము

ఆంధ్రపత్రిక
31 వ ఉగాది సంచికలో
మీప్రకటనలను ప్రచురింపుడు

భారతశాసనసభ బడ్జెటు సమావేశము

ఇండియా సిలోనుసంబంధములు చర్చకుదేబడును

ఇతర కార్యక్రమము

న్యూఢిల్లీ, జనవరి 17:—

భారతశాసనసభయొక్క బడ్జెటు సమావేశము చాలకొద్ది కాలము మాత్రమే నడుచును. ఐనను సభలో అనేక విషయములు చర్చింపబడనున్నవి.

ఇండియా సింహళ సంబంధములు

ఇండియాకును సింహళమునకును గల సంబంధములను నియమించుటకు క్రొత్త సూచనలు సభలో విచారింపబడును. ఇండో బ్రిటిష్ వాణిజ్య ఒడంబడికక్రింద ఆరు మాసములవరకు సింహళమునకు కొన్ని అభిమానములు చూపబడియుండెను. ఈఅభిమానములు ఫిబ్రవరి 15 తారీఖున అంతమొందును. రెండుదేశముల వారికిని క్రొత్త ఒడంబడిక లేక పోవుటచేత సుంకములను విధించుటకు శాసనమవసరము. ఇటీవల సింహళ ప్రభుత్వమువారు భారతీయులను పంపివేయుటవలన భారత ప్రజలు చాలకోప పూరితులైయున్నారు. సుంకములు విధించునప్పుడు భారత ప్రజల అభిప్రాయమును విచారించి తగు చర్య గైకొనబడునని తెలియుచున్నది.

వ్యవసాయ సెన్సుబిల్లు

వ్యవసాయము వలన పండుకొన్ని వస్తువులమీద సెన్సువిధించుబిల్లు ఒకటి విచారింపబడనున్నది. వ్యవసాయపరిశోధకసంఘమును స్వయంపోషకము గావించుట కీబిల్లు ఉద్దేశింపబడుచున్నది. ఇట్టివస్తువులమీద 100 కి ½ వంతు (విలువపై) సెస్సువిధించి అందువలన వచ్చినద్రవ్యమును వ్యవసాయపరిశోధనసంఘమున కిచ్చుటకు సంకల్పింపబడుచున్నది.

మందులదిగుమతి

మందుల దిగుమతిని నియమించుట కొకబిల్లు చర్చింపబడనున్నది. రెండుసంవత్సరముల క్రింద ఈ బిల్లు సెలెక్టుకమిటీకి పంపబడియుండెను. కాని బిల్లునందలి వరతులు సమగ్రముగా లేవని తలంపబడుటచేతను, ఇట్టి బిల్లు చేయుటకు రాష్ట్రీయప్రభుత్వములు కేంద్రశాసనసభకు అధికారము లివ్వవలెనని తలంపబడుటవలనను బిల్లు ఉపసంహరించుకొనబడెను. ఇప్పుడు బిల్లు నూతన రూపమున ప్రవేశపెట్టబడును.

బ్యాంకింగు బిల్లు యిప్పుడు రాదు. కాని రాబడిపన్ను సవరణబిల్లు విచారణకు వచ్చును. బొంబాయిహైకోర్టువారు అక్రమమని తలచిన వరతులను క్రమపరుచుటకీబిల్లుఉద్దేశించునన్నది.

పట్టుపరిశ్రమకు రక్షణ మొసగుబిల్లువిచారణకు వచ్చును.

రయిల్వేవారి ఆస్తిపై రాష్ట్రీయప్రభుత్వములును, స్థానికసంస్థలును పన్ను విధించుటయనై ఒకబిల్లును రయిల్వేసభ్యుడు ప్రతిపాదించును.

టిక్కెటులేని ప్రయాణీకులబిల్లు ఈసభలో విచారణకు రాదు.

ఆర్బిట్రేషను బిల్లు, ట్రేడ్‌మార్కుల రిజిస్ట్రేషనుబిల్లు సెలెక్టుకమిటీ యెదుట నున్నవి.

(అ. ప్రె.)

ప్రశ్నలులేవు - ప్రతిపాదనములు లేవు

సభ ఒకపూట మాత్రమే
సమావేశ మగుచుండును

(యూ స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, జనవరి 18:—

భారత శాసనసభకు కాంగ్రెసు పార్టీవారు వెళ్లకపోవుటవలన చాలవిధముల నష్టము కలుగుచున్నది. సమావేశము ఫిబ్రవరి 6 తారీఖున జరుగునని ప్రకటింపబడినను సెలెక్టు కమిటీలు ఈ నెలాఖరున సమావేశము కానున్నను యింతవరకు ప్రశ్నలకు నోటీసివ్వబడలేదు. ఇంతవరకు ఒక అడ్జోర్నమెంటు ప్రతిపాదనమునకైనను నోటీసివ్వబడలేదు. అనధికార ప్రతిపాదనములను గావించు 5 గురి పేర్లనైనను కార్యక్రమపట్టికలో తెలుపుట యిదివరకు ఆచారమైయుండెను కాని యింతవరకు 8 గురు మాత్రము తీర్మానములు ప్రతిపాదించుటకు నోటీసిచ్చియున్నారు. వానిలో నేదిముందో, ఏది వెనకో రాబోవు వారమున నిర్ణయింపబడును. అనధికారసభ్యులు ప్రతిపాదింపవలసిన బిల్లుఒక్కటిమాత్రమే కలదు. ఇదివరకు అనేక బిల్లులుండెడివి వ్యవధి చాలక పోవుటచేత వాని ప్రతిపాదనమునకు యిబ్బందులు గూడ కలుగుచుండెడివి. బడ్జెటు చర్చలకును, అనధికార కార్యక్రమమునకును వ్యవధి చాలుట లేదనియు, కాంగ్రెసువారికి విపరీతప్రాముఖ్య మొసంగుచుండిరనియు డా॥ జయకర్ గారు చెప్పుచుండిరని తెలియుచున్నది. ఆయన అసమ్మతి ఆలస్యముగా చేరెనని తెలుపబడెను. కాంగ్రెసువారు సభకు వెళ్లకపోవుటవలన అధికార కార్యక్రమమునకును, అనధికార కార్యక్రమమునకును నిర్ణయింపబడిన రోజులుగూడ హెచ్చుగా కనబడుచున్నది. ఉపన్యాసకులు లేకపోవుటచేత ఒక పూట మాత్రమే సభలు జరగవచ్చును గూడును. (తంతి)

భారతదేశంలో సాంఘిక సమస్య

మతసంబంధమైనదీ కాదు, సాంఘికమైనదీ కాదు

సర్ సికందర్ హయతుగారి ప్రకటన

శాసనసభలలో సభ్యత్వాలకొరకు ఉద్యోగాలకొరకు వచ్చినది

లాహోరు, జనవరి 17:—

ఈవారరాత్రి లాహోరులో కోబరీ క్లబ్బులో స్త్రీల బహిరంగసభలో వివిధ మతాలవారిలో అయికమత్యం అనే విషయమునుగురించి పంజాబు ప్రధాన మంత్రి సర్ సికందరు హయతు ఖాను గారు మాట్లాడారు.

ఈదేశమున గల సాంఘిక సమస్యను బాగుగ పరిశీలింపగా నాకు గన్పట్టిన దిది:—ఇది కేవలము అధికారపదవుల పంపకములకు సంబంధించిన సమస్య. కేవలము రాజకీయమైనది. శాసనసభలలోను, స్థానికసంస్థలలోను, పరిపాలక శాఖలలోను స్థానముల పంపకములకొరకు కల్పించుకొనబడినది.

ఈదేశమునందలి సాంఘిక సమస్య మతమునకు ఏమాత్రమును సంబంధములేదు. కేవలము ప్రాపంచికములగు స్వలాభ సాధనలకు సంబంధించినది.

మన దేశంలో సాంఘిక సమస్య లేనేలేదని కొందరంటారుగాని యిది నిజంకాదు. ఇది మన దేశంలో చాలా తీక్రంగానే వుందని గత రెండు యేళ్లలోను అందరికి బాగా తెలిసేవుంది.

దేశీయుల కందరికి సంతృప్తికరంగా వుండే రాజ్యాంగవిధానమును సిద్ధపరచడానికి కొద్దిమంది ప్రముఖులతో కూడిన సంఘం వుండాలిగాని మిక్కిలి హెచ్చుమందితో కూడిన ప్రజాప్రతినిధిసంఘం పనికిరాదని నేను చేసిననూచనను మన దేశీయులలో చాలామంది ప్రముఖులున్ను ఇండియా ఫెడరలు కోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ మారిస్‌గ్వయర్ గారున్ను కూడా ఆమోదించారు. మొదట కొద్దిమందితో కూడిన సంఘమును మాత్రమే యేర్పరచి వారు పని తీరిన తరువాత ప్రజాప్రతినిధి సంఘమును కూడా యేర్పరుచవచ్చును. సభ్యులసంఖ్య కొద్దిగావుంటే పనులు జరిగినంత త్వరగా సభ్యులసంఖ్య మిక్కిలి హెచ్చుగావుంటే పనులు జరగవు మంగుగా సాంఘికసమస్యను పరిష్కరించాలి. తరువాతనే ప్రజాప్రతినిధిసంఘము యేర్పడవలెను. భారతదేశం చాలా గొప్పది. ప్రజలలో మిక్కిలి హెచ్చుమందికి చదువు రాదు. మైనారిటీ వదలిన వారితరంటికి కోటింగుహక్కును యిస్తే వారిలో మిక్కిలి హెచ్చుమంది తమ వోట్లను దుర్వినియోగం చేస్తారు. ప్రత్యేక నియోజకవర్గాలు వుండడం ఎన్నికల ప్రచారం జరగడం వీటివల్ల సాంఘిక కలహాలు మరింత అధికమవుతాయి. ప్రచారకులు ప్రజలలో అధికమైన వుద్రేకమును కలిగిస్తారు. తమకు ప్రజాప్రతినిధి సంఘంలో సరియైనప్రాతినిధ్యంవుండదు." అని అల్పసంఖ్యాక సంఘాలవారిలో చాలా సంఘాలవారు తెలుపుకున్నారు. అధికమైన జనసంఖ్యగల సంఘాలకే ప్రజాప్రతినిధిసంఘంలో మెజారిటీ యేర్పడుతుంది. అందువల్ల అల్పసంఖ్యాక సంఘాలకు న్యాయం జరగదని కొందరంటున్నారుగాని నేను వీరితో యేకీభవించను. అల్పసంఖ్యాక సంఘాలవారి భయమును తొలగించాలి" అని సర్ సికందరుగారు చెప్పారు.

(అ. ప్రె.)

నానాదేశసంఘంవారు పరిష్కరించవలెను

డాక్టరు బి. ఎస్. మూంజీగారి ప్రకటన

పాట్నా, జనవరి 17:—

"బ్రిటనుదేశమున్ను, భారతదేశమున్ను కూడా నానాదేశసంఘం (లీగు ఆఫ్ నేషన్సు) లో చేరివున్నాయి, గనుక భారత సాంఘిక సమస్యను పరిష్కరించవలసిందని యీరెండుదేశాలవారున్ను నానాదేశసంఘంవారిని కోరవలెను.

జిన్నా సవార్కరుగార్ల సంభాషణలు

భారత ముస్లింలీగు అధ్యక్షుడు జిన్నాగారున్ను, భారత హిందూ మహాసభ అధ్యక్షుడు సవార్కరుగారున్ను కలిసి సంభాషించవలెనని కొందరు సూచించారు. ముస్లింలీగు నాయకులతోను, కాంగ్రెసు నాయకులతోను మాట్లాడడానికి హిందూ మహాసభ నాయకులు సిద్ధంగానే వున్నారు గాని జిన్నాగారు ఆంగ్లేయులతో కలసి పనిచేస్తూ వున్నారు. గనుక కాంగ్రెసు, హిందూ మహాసభల నాయకులతో మాట్లాడడానికి ఆంగీకరిస్తారని తోచదు.

దేశంలో

ముస్లింరాజ్యం ఏర్పడాలనేకోరిక

ఇస్లాంమతానికి తక్కిన మతాలన్నీ లోబడి వుండాలని జిన్నాగారు కోరుతున్నారు. ఇండియాలో ప్రజాపరిపాలనం ఏర్పడితే జిన్నాగారి కోరిక కొనసాగదు. గనుక హిందూ ముస్లిం మతాలవారికి అయికమత్యం కలగకుండా చెయ్యడానికే జిన్నాగారు ఎల్లప్పుడు ప్రయత్నించేస్తూ వుంటారు. అప్పుడు బ్రిటనుదొరతనంవారు చేసిన సాంఘికపరిష్కారమును కాంగ్రెసువారంగీకరించడం వల్ల ముస్లిములకు లభించిన హక్కులకంటేను అధికమైన హక్కులు ముస్లిములకు లభించవచ్చును.

దేశంలో ముస్లిములలో పయ్యాలకు, సున్నీలకు వివాదాలు చాలా హెచ్చుగా వున్నాయి మయ్యాలు సమిష్టినియోజకవర్గాలను కోరుతున్నారు. ముస్లింలీగువారు ప్రత్యేక నియోజకవర్గాలను కోరుతున్నారు. దేశంలో మయ్యాలు మొదలైన కొన్నితెగల ముస్లిములు తమకు ముస్లింలీగుతో యేమీ సంబంధంలేదని స్పష్టంగానే చెబుతున్నారు. కాబట్టి భారతముస్లిములకందరికి ముస్లింలీగు వక్కటే ప్రతినిధి అని అంగీకరించకూడదు. ఈవిషయంలో కాంగ్రెసువారితో నేను పూర్తిగా యేకీభవిస్తున్నాను.

కాంగ్రెసు హిందువులప్రతినిధి కాదు. ముస్లింలీగుకు హిందూమహాసభకు సమాధానం కుదిరితే దానిని దొరతనంవా రంగీకరించక తప్పదు. దీనికి కాంగ్రెసు అడ్డు రాలేదు అనే నమ్మకం జిన్నాగారికి వుంటేనె జిన్నాగారు సవార్కరుగారితో రాయబారాలను జరపవలెను" అని యీ వారాళ మూంజీగారు చెప్పారు. (అ. ప్రె.)

బ్రిటనుకు కాంగ్రెసుకు సమరసమునకు కృషి

సాంఘిక సమస్య కల్పితం

రఫీ అహమదు కిద్వాయీగారి విమర్శ

కాశీ, జనవరి 17:—

సంయుక్తరాష్ట్రాల మాజీమంత్రి రఫీ అహమదు కిద్వాయీగారి అధ్యక్షతక్రింద నిన్న కాశీమండల రాజకీయసభ జరిగింది. చాలా దూరాన వున్న గ్రామాలనుంచికూడా చాలా మంది సభకువచ్చారు.

"ఈ యుద్ధము గియుగానే ఇండియాలో ప్రజాపరిపాలనం యేర్పడుతుందని బ్రిటను దొరతనంవారు వెంటనే ప్రకటించకపోతే భారత కాంగ్రెసువారు యుద్ధంలో దొరతనంవారికి సహాయం చెయ్యడానికి వీలుండదు - అని భారతకాంగ్రెసుసంఘంవారిదివరకే బ్రిటనుదొరతనంవారికి తెలియజేశారు. తరువాత 8 రాష్ట్రాలలోను కాంగ్రెసుమంత్రివర్గాలవారు రాజీనామాల నిచ్చారు. ఇది చాలా ముఖ్యమైన విషయం. భారతప్రజలు మిక్కిలి హెచ్చుమంది కాంగ్రెసుకు అనుకూలురుగా వుండడంవల్ల యేం చెయ్యాలో తెలియకుండా ఆఘోరిస్తున్నవారు హిందు ముస్లిం సమస్యను కావాలని కల్పించారు. కాంగ్రెసు మంత్రివర్గాలవారు ప్రజలకందరికీ నిష్పక్షపాతంగా సేవచేశారు. హిందువులలో కంటె ముస్లింలలోనే బీదవారు మిక్కిలి హెచ్చుగా వున్నందున కాంగ్రెసుమంత్రులు ముస్లిములకే యెక్కువ సౌకర్యాలను తగిలించారు. బ్రిటను దొరతనంవారికిన్ని కాంగ్రెసువారికిన్ని సమాధానం కుదర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని కిద్వాయీగారు చెప్పారు.

కరాచీ మేయరగు ఆర్. కె. సిధ్వాగారు (మధ్య పుష్పమాలల ధరించినవారు) నిన్నసాయంత్రం మదరాసున కరుదెంచినపుడు మదరాసు మేయరు సత్యమూర్తిగారు, కార్పొరేషను సభ్యులు ఘనముగుస్వాగత మొసగిరి.

మదరాసు గవర్నరు ఎర్‌స్కిన్ ప్రభువుగారు (ఎడమవైపున నిలిచియున్నవారు) మదరాసు రాష్ట్రీయ పారిశ్రామిక ప్రదర్శనమును దర్శించి, అచ్చట ప్రదర్శింపబడియున్న వస్తువుల చాల ప్రశంసించిరి. కుడివైపున- ప్రదర్శన కార్యదర్శి బాపినీడుగారు.

రాజప్రతినిధికి బరోడా మహారాజు విందు

ఫెడరలు విధానమును గురించి రాజప్రతినిధి

బరోడా, జనవరి 17.—

ఈరోజున రాజప్రతినిధి దంపతుల గౌరవార్థం గయక్వారు మహారాజుగారు గొప్పవిందు చేశారు. ఆవిందుసభలో రాజప్రతినిధి దివంగతులైన మహారాజుగారిని గురించి మాట్లాడినాడు. ఈమహారాజుగారు యుద్ధవిషయంలో చేస్తున్న సహాయమును ప్రశంసించాడు. "దేశంలో ఫెడరేషను యేర్పడాలని మీరు చెప్పినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. దివంగతులైన మహారాజుగారితో యీవిషయంలో మీరుకూడా యేకీభవించడం చాలా ప్రశంసనీయం. ఫెడరలు విధానంవల్ల దేశీయులలో అయికమత్యంకూడా కలుగుతుంది. బ్రిటిషు దొరతనంవారు దీనినిగురించే మిక్కిలి హెచ్చుగా యెల్లప్పుడూ ఆలోచిస్తూవున్నారు. కాని యుద్ధం రావడంవల్ల ఫెడరలు విధానమును ప్రస్తుతం నిలిపివేయడం తప్పనిసరిగా యేర్పడింది. కాని, ఫెడరేషనును గురించి బ్రిటను దొరతనంవారి అభిప్రాయం మారలేదు. దేశీయులలో స్థిరమైన అయికమత్యం కలగాలి, సంస్థానాధిపతులు కూడా ఫెడరేషనులో చేరితేగాని సమగ్రమైన అయికమత్యం కలగదు. నెనుకటి మహారాజుగారు బరోడా సంస్థానంలో కొన్ని యేళ్లకుపూర్వం రాజకీయంగాను, ఆర్థికంగాను చాలా సంస్కరణలను అమలులో పెట్టారు. మీరు వాటిని కొనసాగిస్తున్నందుకు నేను సంతసిస్తూ యీ విషయంలో మీ ప్రయత్నాలు కొనసాగుగాక - అని కోరుతున్నాను." అని ఆ విందుసభలో రాజప్రతినిధి చెప్పారు. (అ. ప్రె)

రాంఘరు కాంగ్రెసు మహాసభ

ఏర్పాటులు చురుకుగా జరుగుచుండుట

రాంచీ, జనవరి 16:—

భారత కాంగ్రెసుమహాసభ నిమిత్తం రాంఘరులో యేర్పాట్లు చాలా చురుకుగా జరుగుతున్నాయి. వలంటీరుల బసలున్ను, వర్కరుల బసలున్ను పూర్తి అయినాయి. ప్రేక్షకులకు, ప్రతినిధులకు కావలసిన కర్రమంచాల నన్నిటినీ వడ్రంగులు తయారుచేశారు. వీటి కిప్పుడు నవారు నేస్తున్నారు. పోలాలలో కోతలపనులు పూర్తిఅయినందున చుట్టుపట్ల గ్రామాలవారు చాలామంది రాంఘరువచ్చి నగరనిర్మాణంలో పనిచేస్తూన్నారు. చాలా పూలచెట్లను నాటారు. మార్చినెలనాటికి స్థీడిలో పువ్వులు పూస్తాయి.

రాంఘరు కాంగ్రెసునిధికి ధనమును సమకూర్చడానికి మాజీకాంగ్రెసుమంత్రి ఏ. ఎన్. సింహాగారు ధనబాదువెళ్లి అక్కడనుంచి యీవారాళ రాంచీ వచ్చారు. ఇక్కడ వున్న కాంగ్రెసు నాయకులతో మాట్లాడి మళ్లీ యీవారాళే రాంఘరు వెళ్లారు. నాలుగుగుర్రాల ఫేటనుబండిలో గాని, ఏనుగుమీదగాని అధ్యక్షుని కూర్చోబెట్టి పూలేగించడం గురించి సన్మానసంఘంవారాలోచిస్తున్నారు ఏనుగుమీద కూర్చోబెడితే పూలేగింపులో చాలా ఏనుగులు కూడా వుంటాయి అని సింహాగారు చెప్పారు.

(అ. ప్రె.)

శ్రీమతి సరోజినీదేవిగారు

అఖిలభారత మహిళాసభ నిమిత్తము వచ్చుట

అలహాబాదు, జనవరి 18:—

ఈనెల 27 మొదలు 31వ తేదీవరకు అలహాబాదులో అఖిల భారత మహిళా సభ వార్షిక సమావేశము జరుగుతుంది. దీనినిమిత్తం శ్రీమతి సరోజినీదేవిగారు యీవారాళ అలహాబాదు వచ్చారు. ఈమె రేపు లక్నోవెళ్లి అక్కడ విద్యార్థినుల (బాలికలు) మొదటసభను తెరుస్తారు. సరోజినీదేవిగారు లక్నోనుంచి కానుపూరు వెళతారు. కాబట్టి యీమె వార్ధాలో జరిగే భారతకాంగ్రెసు కార్యసంఘసభకు వెళ్లజాలరు. అలహాబాదులో జరిగే మహిళాసభలో సర్ తేజ బహదరు సప్రూ, సర్ సర్వేపల్లి రాధాకృష్ణ, పండిత హృదయనాథకుంజ్రూ, పండిత అమరనాథజా, పురుషోత్తముదాసు టాండను, ఆచార్య నరేంద్రదేవు, డాక్టరు భగవాన్‌దాసుగారు మొదలైనవారు మాట్లాడుతారు. వీనాడి బ్రేటరుచి యాంసుకైషేక్ గారి భార్యకుకూడా సన్మానసంఘంవారు ఆహ్వాన పత్రమును పంపారు. అలహాబాదులో యూనివర్సిటీ సెనెటుహాలులో మహిళాసభ జరుగుతుంది. అన్నిరాష్ట్రాలనుంచి 100 మంది ప్రతినిధులు వస్తారు. (అ. ప్రె)

సర్దారు పటేలుగారు

రాయపూరులో స్వాగతం

రాయపూరు, జనవరి 17:—

రాయపూరులో కాంగ్రెసు సభలలో నూతన గృహప్రవేశమహోత్సవమును జరపడానికిన్ని, మండల రాజకీయసభను ప్రారంభించడానికిన్ని సర్దారు వల్లభాయిపటేలుగారు రేపు మధ్యాహ్నం రాయపూరు వస్తారు. అప్పుడు వారికి ఘనమైనస్వాగతి మియ్యడానికి యేర్పాటులు జరుగుతున్నాయి. మహాకోశల రాష్ట్రీయ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు ఛాకూరు ఛెడ్జీలాలుగారున్ను, మధ్యరాష్ట్రాల కాంగ్రెసు మాజీమంత్రి ద్వారకప్రసాదు మిశ్రగారున్ను యిదివరకే రాయపూరు వచ్చారు. వీరిద్దరున్ను మధ్యరాష్ట్రాల కాంగ్రెసు మాజీ ప్రధాన మంత్రి రవిశంకర శుక్లాగారి అతిథులుగావున్నారు. పటేలుగారు కూడా శుక్లాగారి అతిథిగానే వుంటారు. (అ. ప్రె.)

లెఫ్టినెంటు బి. డబ్ల్యు స్మిత్‌గారికి విమాన ప్రమాదం

బొంబాయి, జనవరి 18:—

లెఫ్టినెంటు. బి. డబ్ల్యు స్మిత్ ఆర్ ఐ.ఎన్ బి. ఆర్ గారికి కరాచీలో విమాన ప్రమాదం జరిగింది. పైలట్‌తోపాటు మరొక వ్యక్తి ఒక కొండ కొనపైన. చిక్కుకొని మరణించిరి.

రాజప్రతినిధి

బరోడా మహారాజు విందు

ఫెడరలు విధానమును గురించి రాజప్రతినిధి

బరోడా, జనవరి 17.—

ఈరోజున రాజప్రతినిధి దంపతుల గౌరవార్థం గయక్వారు మహారాజుగారు గొప్పవిందు చేశారు. ఆవిందుసభలో రాజప్రతినిధి దివంగతులైన మహారాజుగారిని గురించి మాట్లాడినాడు. ఈమహారాజుగారు యుద్ధవిషయంలో చేస్తున్న సహాయమును ప్రశంసించాడు. "దేశంలో ఫెడరేషను యేర్పడాలని మీరు చెప్పినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. దివంగతులైన మహారాజుగారితో యీవిషయంలో మీరుకూడా యేకీభవించడం చాలా ప్రశంసనీయం. ఫెడరలు విధానంవల్ల దేశీయులలో అయికమత్యంకూడా కలుగుతుంది. బ్రిటిషు దొరతనంవారు దీనినిగురించే మిక్కిలి హెచ్చుగా యెల్లప్పుడూ ఆలోచిస్తూవున్నారు. కాని యుద్ధం రావడంవల్ల ఫెడరలు విధానమును ప్రస్తుతం నిలిపివేయడం తప్పనిసరిగా యేర్పడింది. కాని, ఫెడరేషనును గురించి బ్రిటను దొరతనంవారి అభిప్రాయం మారలేదు. దేశీయులలో స్థిరమైన అయికమత్యం కలగాలి, సంస్థానాధిపతులు కూడా ఫెడరేషనులో చేరితేగాని సమగ్రమైన అయికమత్యం కలగదు. నెనుకటి మహారాజుగారు బరోడా సంస్థానంలో కొన్ని యేళ్లకుపూర్వం రాజకీయంగాను, ఆర్థికంగాను చాలా సంస్కరణలను అమలులో పెట్టారు. మీరు వాటిని కొనసాగిస్తున్నందుకు నేను సంతసిస్తూ యీ విషయంలో మీ ప్రయత్నాలు కొనసాగుగాక - అని కోరుతున్నాను." అని ఆ విందుసభలో రాజప్రతినిధి చెప్పారు. (అ. ప్రె)

కాంగ్రెసు కార్యసంఘసభ

సభ్యులు వెడలుట

కలకత్తా, జనవరి 17:—

ఎల్లుండి 19 వ తేదీని వార్ధాలో భారతకాంగ్రెసు కార్యసంఘసభ జరుగుతుంది కార్యసంఘ సభ్యులైన మౌలానా అబ్దుల్‌కలాం ఆజాదు, డా॥ బిధానచంద్రరాయి, డా॥ ప్రఫుల్లచంద్రఘోషున్ను బెంగాలు మాజీ ఆర్థికమంత్రి నళినీరంజనసర్కారుగారున్ను యీవారాళ బెంగాలు నాగపూరు రైల్వే బొంబాయి మెయిలులో కలకత్తానుంచి వార్ధాకు బయలుదేరి వెళ్లారు. బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు అధ్యక్షుడు రాజేంద్రచంద్రదేవు, బెంగాలు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీనాయకుడు శరతుచంద్రదేవుగార్లు ఎల్లుండి కలకత్తానుంచి వార్ధా వెళతారు. పండిత జవహర్‌లాలు నెహ్రూగారు యీవారాళ సాయంకాలం అలహాబాదునుంచి వార్ధాకు వెళ్లారు. వీరు 24-వ తేదీకి మళ్లీ అలహాబాదు వస్తారు (అ. ప్రె.)

డా॥ మూంజీగారు

పాట్నా, జనవరి 17:—

నాత్వాలో జరుగనున్న కెర్ జిల్లా హిందూ మహాసభకుగాను డా॥ బి. ఎస్. మూంజీగారు నాత్వా వెళ్లిరి. అచ్చటనుండి నాత్వా వెళ్లెదరు.

(అ. ప్రె.)

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, [illegible]